THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT.

---

*Eighth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 26th November, 1965.

The House met at Half Past Eight of the Clock

[ *Mr. Speaker in the Chair* ]

## ORAL ANSWERS TO QUESTIONS.

### EXEMPTION OF LAND REVENUE

176—

761 (5137) *Q.—Sri K. Mara Reddy (Put by Sri S. Vemayya—Buchi Reddypalem)* — Will the hon. Minister for Revenue be pleased to state.

(*a*) is there any proposal before the Government to write off the land revenue for those agriculturists who pay land revenue less than Rs. 10.00 Rupees ten in the State from next Fasli, and

(*b*) if this benefit is given, what is the expected loss to Government ?

*The Minister for Revenue (Sri N. Ramachandra Reddy)* :—(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య:—5 రూపాయలపైన యేమైనావుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి·—అందులో యిదిలేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—Acreage యేమైనాయిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అదికూడా లేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఏ courage తో చేస్తున్నారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—దానికి courage యేమిఅవుసరం?

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మం) —(a) కి జవాబుగా 'the answer is in the negative' అని చెప్పారు If the benefit is given, what is the expected loss to the Government? ఆ లెక్క చెప్పమన్నారుకాని అది negative గా వున్నంత మాత్రాన దీనికి answer లేదనికాదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—1963 లో 3 కోట్లకు పైగా వుంటుందని అంచనా వేయబడింది. ఇది అమలులోకి వచ్చినట్లయితే యెక్కువకావడానికి అవకాశంవుందని చెప్పడానికి అవకాశంవుంటుంది.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి (బోనగిర్)·—అధ్యక్షా, ఎన్నికల ప్రణాళికలో 10 రూపాయలలోపు పన్ను చెల్లించేవారందరినీ మినహాయిస్తామని ప్రకటించుకొన్నారు కాంగ్రెసువారు ఆ ప్రకటనకు యేగతిపట్టింది?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి·—దానితో ఎన్నికలలో గెలిచారని అంటారా?

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—అధికారంలోకి వచ్చినతరువాత దానివల్ల గెలిచామా అంటే యేమిఅన్నట్లు? Attraction వుండాలనే ఉద్దేశ్యంతో యిచ్చారా, దానిని అమలులోపెట్టాలనే ఉద్దేశ్యంలేదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అది చాలారోజులు క్రిందటి సమాచారం. ప్రకాశంగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అది ఆలోచనచేశారు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం)·—ఈ additional land levy ప్రకటించినతరువాత 3, 4 ఎకరాలున్నవారు 10 రూపాయలు కడుతున్నారు. కాబట్టి వారిని మినహాయించడానికి 3 కోట్లు మాత్రం అవుతుంది ఇతరత్రా మనకు వస్తున్నాయి. కాబట్టి అలాచేస్తే ఉత్పత్తికికూడా తోడ్పడుతుంది. ఆవిధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —దానికి దీనికి సంబంధంలేదు. 3 కోట్ల రూపాయలు వచ్చాయంటే, అదనంగా 3 కోట్లు వేసుకోవాలి. Fragmentation కు కూడా అవకాశం యిచ్చినవారముఅవుతాము. ఒకవైపునుండి consolidation చేయమంటాము. ఇలాంటివి కలిగించేవరకు 11 రూపాయలు చెల్లించేవారు దానిని భాగించుకుంటే యింకా sub-divisions అవుతాయి

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు):—ఇది మూడుకోట్లు అవుతుందని [illegible]న్నారు. ఈ మధ్య 10 రూపాయల concession మేరకు వచ్చేవారు పొలాలు [illegible] వేసుకొన్నారు. డబ్బుతగ్గుతుంది. అదేమైనా ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—పెద్దవారు అమ్ముకొన్నదికూడా వుంది.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు)·—ఈ అత్యవసరపరిస్థితిలో మూడుపంటలు పండించినటువంటి రైతులకు రెమిషన్ యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఆలోచనచేయడానికి అవకాశంలేదండి. బాగా పంటలుపండించినచో land revenue సక్రమంగా కట్టడానికి వీలువుంటుంది. వేరేవిధంగా incentives యిచ్చేవిషయం ఆలోచనచేయవచ్చు

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) —సుమారు 3 కోట్లవరకు ప్రభుత్వానికి నష్టంవస్తుందని అన్నారు ఎన్నిఎకరాలభూమి ఇందులో involve అవుతుందో చెప్పగలరా?

*Sri N Ramachandra Reddy.*—It is not possible to say off-hand, Sir.

### CEILING ON AGRICULTURAL HOLDINGS

177—

*805 (6094) Q—*Sarvasri S. Vemayya, G V Pithamber Rao, (Luxettipet). J Mallareddy, (Sultanabad); K. Lakshminarasimha Reddy (Wardhannapet), Hari Narayan (Nizamabad) and K. Ramachandra Reddy (Ramannapet)* —Will the hon. Minister for Revenue be pleased to state;

(*a*) land secured, if any applying the provision of land ceiling on Agriculture Holdings Act, in the State during the year ending **31-3-1965 ;** and

(*b*) if the answer to clause (a) is nil, the reasons therefor ?

*Sri N. Ramachandra Reddy* —(*a*) No case has reached the stage of surrender of surplus land during the year ending **31-3 1965.**

(*b*) The reasons are .

(1) In several cases, stay orders have been granted by the appellate courts, and

(2) where surrenders involve sub-divisions, sub-division operations are in progress

శ్రీ ఎన్. ప్రసాదరావు —Ceiling Act కు మించి వున్నటువంటి భూములు ఎన్ని వున్నాయి ? ఎంతమందికి ప్రభుత్వం notices యిచ్చారు ? దానిప్రకారం additional acreage యెంత తేలినది ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి:—24, 120 declarations file అయినాయి. అందులో యింతవరకు 22, 175 section (5) ప్రకారం enquiries జరిగినవి. దాదాపు 56 వేల ఎకరాల extent ceiling కంటె మించివున్నదని తేలినది.

శ్రీ పి. సుబ్బయ్య:—50 వేల ఎకరాలకు మించివుంటే, ఎంతమందికి పంచారు ? ఎక్కడెక్కడ పంచారు ? పోయినసారి ఒక ప్రశ్న వేస్తే ఒక్క ఎకరం భూమికూడా పంచలేదని చెప్పారు. సంవత్సరం అయిపోయింది. పంచక పోవడానికి కారణాలేమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —అటువంటి stage రాలేదు. దానికి యింకా preliminaries వున్నాయి కొన్ని stay order లో cover అయివున్నాయి. Sub-divisions కూడా చేయవలసివుంది. Survey operations కూడా జరుగుతున్నాయి.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:—56 వేల ఎకరాల భూమి ceiling కంటె ఎక్కువ వున్నదని ఎప్పుడు తెలిసినది ?

*Sri N. Ramachandra Reddy*:—As and when the enquiries are completed in each case it will be added to the figure.

శ్రీ ఎన్. ప్రసాదరావు:—మనం ఇంత పెద్ద శాసనం, కొన్ని లక్షల ఎకరాలు భూమి అదనంగా వస్తుందనే హామీతో చేశాము తీరా చూస్తే 56 వేల ఎకరాలు మాత్రం తేలింది. అదికూడా ఇప్పుడు రానట్లుగానే మంత్రిగారు చెప్పుతున్నారు. అయితే ఇప్పుడు మనము శాసనం చేసింది వృధా అయిందనే అభిప్రాయానికి ప్రభుత్వము వచ్చిందా? లేకపోతే దీనిని ఏమైనా improve చేసి సీలింగు ఆక్టును సక్రమంగా అమలుజరిపి land reforms ను త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —56 వేల ఎకరాలు ఇప్పుడు కన్పడవచ్చునంటే, కాగితంపైనకాని indirect benefits ఎన్ని వచ్చినాయో గౌరవ సభ్యులు ఆలోచిస్తే బాగుంటుందనే భయంతోటి ఎంతోమంది ఉన్నవాళ్ళు అమ్మకోవడం జరిగింది. దాన్ని అనుసరించే పంపిణీకూడా జరిగిందని గౌరవసభ్యులు ఆలోచించినట్లయితే, దీనినుంచి benefits ఏ విధంగా రావలెనో అంతకంటె హెచ్చుగానే వచ్చినాయని. future acquisitions కూడా చేసుకోడానికి యీ నిబంధన ఉన్నది గనుక ఇదికూడా అంతకంటె benefit అని ఆలోచన చేస్తే యీ Act వల్ల ఎంతైతే లాభము వస్తుందని మనము ఆలోచన చేశామో, అంతకంటె హెచ్చుగానే దీనివల్ల లాభము కలిగిందనే నిర్ణయానికి రావచ్చు.

శ్రీ ఎన్. ప్రసాదరావు.—అసలు ప్రశ్న అదికాదండి. ఎందుకంటే, Ceiling Act ప్రకారం, అంతకు మించిన భూములను భూమిలేని నిరుపేదలకు పంచాలనేది ప్రభుత్వముయొక్క ఉద్దేశము. ఆ ఉద్దేశము నెరవేర్చకుండా భూస్వాములు అమ్ముకొన్నారుకదా అని చెప్పినందువల్ల ప్రయోజనంలేదు. మనము Act ఏ ఉద్దేశంతో అయితే చేసినామో, దానియొక్క purpose పోయింది. దానిదృష్ట్యా మళ్ళీ ఏమైనా legislation ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—Indirect benefits వచ్చినాయని ఇదివరకు మనవిచేశాను. Landless poor కు పంచాలనేది ఉన్నది. That is also one of the main objects. But there are various other objects; extensive holdings are not having intensive cultivation, that is why if the extent is reduced intensive cultivation can be taken up ; that is also one of the main objects and that is achieved to a great extent

శ్రీ జి. పి. వెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, మంత్రిగారు సెలవిచ్చిన దాంట్లో, No. 5 and 6 అయినవి. ఇప్పుడు ఆలస్యం ఎందుకు జరుగుతున్నదంటే,

R. D O గారికి ఏమో సర్వాధికారం ఇచ్చారు. ఆయన Gazette లో notify చేసి, ఆ డబ్బు వాళ్ళకు ఇవ్వాలని ఉన్నది ఆ విధంగా ఆలస్యం జరిగి దాని పంపకం లేకుండా పోతున్నది. నాకు తెలిసినట్లుగా ఒక ఉదాహరణ మనవిచేస్తాను ఉరవకొండ సబ్ తాలూకాలో ఛాయాపురంలో దరూకు సుబ్బరాయుడు అనే ఆయన తన భూమిని ఇచ్చేస్తానని చెప్పి నోటీసు ఇచ్చాడు No. 5 అయింది, 6 అయింది. Gazette notification కావాలట. అది కాకుండా ఆలస్యం అయిపోతున్నది కాబట్టి అటువంటి కేసులు ఉదాహరణకు వచ్చినప్పుడు అయినా, కనీసం వెంటనే వాళ్ళకు డబ్బు ఇచ్చేదానికి ప్రయత్నంచేస్తారా ? డబ్బు ఉన్నట్లుగా, ప్రభుత్వము allot చేసినట్లుగా తెలుస్తున్నది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —అతను ఇస్తానంటే, అది అంత మంచి భూమా? అది ఇచ్చేసి compensation రావాలనేగదా అభిప్రాయము ?

శ్రీ జి. సి. వెంకన్న·—మంచి భూమి అండి.

*Sri N. Ramachandra Reddy*:—Then, I will take note of it, Sir, and issue necessary instructions.

శ్రీ ఎన్ మోహన్‌రావు (ఘనాపూర్)·—56 వేల ఎకరాలు అని చెప్పారు. అందులోనుంచి కనీసం ఒక ఎకరా అయినా ఎవరికైనా ఇచ్చినారా అండి ?

*Sri N. Ramachandra Reddy*:—The declarations have been filed and enquiries have been completed but the stage for distribution has not arrived because it is covered by stay orders and the sub-divisions have also to take place.

శ్రీ జె. మల్లారెడ్డి:—సీలింగు cases సందర్భంలో వచ్చిన appeals గాని, నిగరానాలేగాని గవర్నమెంటు level లో పరిష్కారం కావలసినవి ఉన్నాయా అండి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—గవర్నమెంటులో ఏమీ లేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య·—Ceiling Act రాబోయేముందు, అప్పుడు రివిన్యూ మినిస్టరుగా ఉండిన కళా వెంకటరావుగారు ఒక ordinance తీసుకువచ్చారు. దానిద్వారా ప్రతివారుకూడ తన పొలము ఇంత ఉన్నదని statement ఇవ్వాలి. ఎందుకంటే Ceiling Act తీసుకువచ్చేటప్పుడు, ఈ statements మీద ఆధారపడి surplus ఉన్నదా లేదా చూచుకొంటామని చెప్పారు. ఆ statements గవర్నమెంటు దగ్గర ఉన్నాయి. కాబట్టి వాటి ప్రకారంగా మీరు ఏమైనా సీలింగు apply చేశారా లేకపోతే మళ్ళీ ఇప్పుడు వాళ్లు చెప్పినదాన్నిబట్టి లెక్కవేసుకొన్నారా ? ఈ 56 వేల figure ఎట్లా వచ్చింది ? అప్పుడు వాళ్లు లెక్కవేసుకొని దాదాపు 5 లక్షల ఎకరాలు కనీసం వస్తుందని వెంకటరావుగారి అంచనా. ఆ అంచనా పొరబాటు అనడానికి కారణాలు ఏమిటో చెప్పగలరా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అంచనా 5 లక్షలు వేసినారో ఏమిటో- I have no information; Sir. But when they were asked to file statements and after enquiry also there is a possibility of reduction. After enquiry only the action is being taken.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు statement ఇచ్చిన తరువాత, reduction ఎట్లా వస్తుందంటే ఫలానా తారీఖున చెప్పినట్లు ఉంటుంది. Ordinance ప్రకారంగా మనము Act చేసి ఉంటే, ఆ తరువాత పొలము అమ్ముకొన్నా, అది ఆ మొట్టమొదటి సీలింగు క్రిందికే వస్తుంది. దానిని violate చేసినట్లయితే, జరిమానా ఉందని Act లో ఉన్నది. అది ఎందువల్ల implement చేయడం జరుగలేదు? తరువాత వచ్చింది అంటున్నారు. అసలు ఏమైంది మొట్టమొదటి Act?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —Declarations లో 5 లక్షలు అంచనా వేసినట్లు నాకేమీ తెలియదండి. I have no information, Sir. Declarations ప్రకారంగా 5 లక్షలు వస్తాయని వెంకటరావుగారు announce చేసినారంటే, it must be there on the file. It is not there. It might be a contemplation. అయిదు లక్షలు వస్తుందని అంచనా కావచ్చు కాని declarations యొక్క figures ను బట్టి అయిదు లక్షలు వస్తుందని చెప్పినట్లు మాత్రం information లేదండి.

శ్రీ డి సీతారామయ్య (మదనపల్లి) :— Survey staff, sub-division ఇంత వరకు లేనందువలన మిగులు భూమిని పంపకం చేయలేదని మంత్రిగారు తెలియ జేశారు. ఈ survey staff ను వేసి ఇప్పటికైనా sub-divide చేసే కొరకు ఏమి ప్రయత్నం ప్రభుత్వము చేస్తుంది? ఇంత ఆలస్యం ఎందుకొరకు జరుగుతున్నది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— Survey staff లేక ఆలస్యం జరుగుతున్నదని నేను మనవి చేయలేదండి. Survey staff వారు sub-division చేస్తున్నారని మనవి చేస్తున్నాను ఆలస్యం జరుగుతున్నదంటే, ఎక్కడైతే Court Stay Orders ఉన్నాయో అక్కడ ఆలస్యం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య :— అన్ని కూడా Court Stay Orders క్రిందికే వస్తున్నాయా, ఈ 56 వేల ఎకరాలు మిగులు భూమి అంతా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—కొంతవరకు Collector stay orders ఉన్నాయి కొన్ని Court Stay Orders వున్నాయి కొన్ని sub-divisions జరుగుతున్నాయి. అంతేగాని మొత్తము అంతా stay orders ఉన్నాయని నేను మనవి చేయలేదు.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్) :—భూసంస్కరణలకు సంబంధించి ముఖ్యమైన ఈ చట్టాన్ని అమలు జరపడంలో ప్రభుత్వంయొక్క ఉద్దేశాన్ని, Act యొక్క spirit ను యంత్రాంగం అమలు చేయలేకపోయిందని ఫిర్యాదులు ఏమైనా వచ్చినాయా అంటే. తరువాత ఈ సీలింగు చట్టముయొక్క purpose ఏదైతే ఉన్నదో దానివల్ల ఎంత లాభము కలిగిందో ఇప్పుడు తెలిసిపోయింది కాబట్టి, ఈ చట్టముయొక్క అవసరంలేదని ఈ చట్టాన్ని రద్దుచేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఈ చట్టము రద్దు చేసినట్లయితే, మళ్లీ కొనుక్కోడానికి అవకాశం ఉన్నదండి At least future acquisition కైనా ఇది తోడ్పడుతుంది అనేది గౌరవసభ్యులు ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను. లాభము జరగలేదని అంటే, లాభము ఏవిధంగా జరిగిందో అది కూడా ఇదివరకే మనవి

చేయడం జరిగింది. సీలింగు ఆక్టు తెస్తున్నారన్న భయముతోటి ఆ విధంగా అవి అమ్మివేసుకోవడంగాని, holdings తగ్గించుకోవడంగాని జరిగింది. దాన్ని అనుసరించి indirect benefits are far greater అని మనవిచేశాను.

శ్రీ ఎస్. వేమయ్య :— అధ్యక్షా, 56 వేలు ఎకరాలు అని చెప్పారు మరి ఏ యే జిల్లాలలో ఎంత వచ్చింది ? తరువాత ఈ సీలింగు ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రములో చాలా అధికంగా ఉన్నదని ఈ ప్రభుత్వానికి తెలుసా ? దాని మీద Central Government ఏదైనా అడిగిందా ? దానికి ఏమైనా సంజాయిషీ చెప్పారా ?

*Sri N. Ramachandra Reddy* :— The Planning Commission will suggest certain principles and according to those principles the State Government is competent and the Legislature is competent to enact according to the conditions prevalent in various States.

*Sri S. Vemayya* :—What is the break-up of the figures?

*Sri N Ramachandra Reddy* :— I have the figures; if the hon. Member wants I will read or I will place on the Table of the House.

శ్రీ ఎస్. వేమయ్య — Table మీద పెట్టండి.

శ్రీ వై. పెద్దయ్య (దేవరకొండ) :— ఈ 56 వేలు ఎకరాలు జిల్లాల వారిగా ఏ యే తాలూకాలో ఏ యే రైతు దగ్గర ఎంత వచ్చిందని చెప్పగలుగుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — అది మనవిచేశాను కదా. జిల్లాలు వారిగా అంటేనే చెప్పడానికి time లేదని అన్నాను. మరి తాలూకాల వారిగా, individuals వారిగా అంటే—it is not possible, Sir. If the hon. Member desires, and if the hon Speaker allows, I have no objection to place it on the Table of the House.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు అడిగిన ఒక ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదండి. కళా వెంకటరావుగారు ఉన్నప్పుడు, ముందు ordinance ప్రకటించారు. ఆ ordinance ను అనుసరించి declarations ప్రభుత్వము దగ్గరకు వచ్చినాయి. అయితే ఇప్పుడు చట్టము అయిన తరువాత ఆ declarations ను basis గా చేసుకొని 56 వేలు ఎకరాలు ఉందని అంటున్నారా ? లేక తరువాత వచ్చిన వాటిని basis గా చేసుకుని 56 వేలు ఎకరాలు ఉన్నదని అంటున్నారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:-దీంట్లో కొన్ని exemptions కూడా ఉన్నాయండి. Discretionary powers కూడా ఉన్నాయి R. D Os కు. Efficient cultivation గా if there is in compact blocks, the R. D O is competent to exempt దాన్ని అనుసరించి ఏమైనా figures లో ఏమైనా తేడా వచ్చిందేమోగాని మరి పూర్తిగా ఆ figures అట్లే stand కావడానికి వీలులేదని నేను ఇదివరకే మనవి చేసినట్లు చెప్పుతున్నాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు :—Land reforms ఏ పరిస్థితిలో ఉన్నది మనకు తెలుసు. అది అమలు జరగకుండ జాయింట్ స్టాక్ కంపెనీస్ షేరుతో, షుగర్

ఫ్యాక్టరీస్ పేరుతో వేల ఎకరాల భూములు వ్రాయబడి ఉంటున్నాయి. ఒక మంత్రి గారికి 3 వేల ఎకరాల భూమి ఏదో పేరుతో ఉన్నది. అటువంటివి సీలింగ్ ఆక్ట్ క్రింద రాకుండా ఉన్నవి Indirect benefits అంటే అవేనా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అది గౌరవ సభ్యుని అభిప్రాయం కావచ్చును. ప్రజల అభిప్రాయం అది అని అనుకోను. 3 వేల ఎకరాల భూమి ఎవరికో ఉన్నదంటున్నారు. అది నాకు తెలియదు ఈ ఆక్టు క్రింద exemptions ఉన్నవి. Inefficient Cultivation, compact blocks అంటే—pasture lands societies స్వాధీనంలోఉన్న భూములు, orchards—వాటికి exemptions యిచ్చారు. మిగతావి ఏ విధంగా సంక్రమించిందీ నాకు తెలియదు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:— మొదటి పార్టుకు సమాధానం రాలేదు. ఆర్డినెన్సు ఇస్యూ చేసిననాడు దానిననుసరించి ఒక రేషన్సు తీసుకొన్నారు. మొత్తం ఎన్ని ఎకరాలు, ఆ అంకెలు సప్లయి చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— Declarations చేసిననాడు ఎంత ఉన్నదో చెప్ప గలుగుతాను. తరువాత ఎంక్వయిరీలో exemptions పోయిన తరువాత ఉన్న figure కూడ యివ్వ గలుగుతాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— Exemptions యిచ్చామన్నారు. మన రాష్ట్రంలో ఎంత మందికి exemptions ఇచ్చారు, ఏ కారణంవల్ల యిచ్చారో సెలవిస్తారా ?

*Sri N Ramachandra Reddy* :– It is an elobrate question and no doubt the answer is available But it has to be tabulated in what Taluk, what person and under what provision he got exemption, either for pasture land or for orchards or for sugarcane farms, etc. That has to be tabulated

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— అది Table మీద పెట్టించండి.

*Mr Speaker* :—He has no objection to have it laid on the Table of the House.

శ్రీ పి సుబ్బయ్య:— Exempt చేసినవారి number చెబుతూ ఏకరేజ్ చెప్పాలి చల్లపల్లి రాజాగారి నుంచి ఎంత తీశారు ? ఆయనకు 3 వేల ఎకరాలు పట్టాలేని భూమి ఆయన క్రింద ఉన్నది. అది అమ్మి కొంటున్నాడు. ఇటీవల పెద్ద agitations కోర్టు వ్యవహారాలు జరుగుతున్నవి. కనీసం అదైనా తీసి పంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

*Sri N. Ramachadra Reddy* :—A separate question may be put. I don't have that particular information now.

శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట):— డిక్లరేషన్స్ R.D.O. డిసైడ్ చేసిన తరువాత కలెక్టరుకు చేసిన అప్పీల్సు రెండు సంవత్సరాలయినా డిస్పోజల్ కాలేదు: పెండింగ్‌గా ఉన్నది: సబార్డినేట్ జడ్జెస్‌కో, డిస్ట్రిక్ట్ జడ్జెస్‌కో అప్పీలు వినే అధికారం యివ్వడానికి ఆక్టు మారుస్తారా ?

*Sri N Ramachandra Reddy*—That is under consideration Sir. Not only this but the other tenants, cases, etc are there. There were representations and they should be transferred to the Board of Revenue. That is under consideration

శ్రీ పి రాజగోపాల్ నాయుడు (తవనంపల్లి)·—ఈ ప్రశ్నలను బట్టి ఇది delay అవుతోందని తెలుస్తోంది. మేము ముందే చెప్పినట్లు ఈ సెటల్‌మెంట్సు సులభంగా చేయడానికి—అప్పీల్సు సెటిల్ చేయడానికి Land Commission పెట్టుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి·— రెవెన్యూ నుంచి మారుస్తారు. కోర్టుసకు మార్చాలంటున్నారు గదా ; That is under active consideration.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల).—సీలింగ్సు పెట్టిన తరువాత ఒక రిజిస్టర్ maintain చేయవలసిన అవసరం వస్తుంది—చేసిన డిక్లరేషన్సు గురించి. ఆ వివరాలు అడిగితే కలెక్టరుకు, తాసిల్దారుకు తెలియాలి—సీలింగ్‌కు మించి ఎంత భూమి ఉన్నది, ఎంత తక్కువ ఉన్నది; wrong exemptions ఉన్నవా, Correct exemptions ఉన్నవా ? అవి చూడటానికి స్పెషల్ కమిషన్ వేస్తే తప్ప తాసిల్దార్సు, కలెక్టర్సు—రొటీన్ వర్కులో ఉన్నవారి మీద ఈ పని పెట్టితే కాదు ఒక కమిషన్ వేసి ఒకటి రెండు ఏండ్లలో ఇవన్నీ తేలుస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అది కాదు. రాజగోపాలనాయుడుగారి భావం.

శ్రీ పి. రాజగోపాలనాయుడు·—అదే. నేను విశ్వనాథంగారితో concur అవుతున్నాను.

*Mr. Speaker*·— The surplus land available, as per the declarations and as finally decided, is 56,000 acres throughout the State. I know, for instance, there are villages where the surplus land is only about an acre or 2 acres or even 15 cents, like that In some villages it is about 5 acres and in some other villages it is about 10 acres. Like that, the total number of villages in the State is 20,000 The surplus land available for distribution is about 56,000 acres. If 15 cents and half an acre is available in one village, when there are nearly 500 agricultural labourers, I do not know what the Government proposed to do with half an acre or 5 acres. This cannot be distributed to the landless labourers who are nearly 500 in the village. There is no question of distribution The objective of the Government seems to be that this surplus land should be given to a society of members of about 10 or 15 or even 50 and all facilities made available to them, so that they can jointly cultivate and benefit

*Sri N. Ramachandra Reddy*·—With this half acre, Sir.

*Mr. Speaker* —I do not know. That is why I am saying, practically it is an impossible thing It has been going on for ten years. I do not know whether this would be practicable at all. Please consider about it.

*Sri P Rajgopala Naidu* —Let them withdraw the Bill, if it is not possible ? Why this Bill and why they are creating so much of confusion?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి·—వారి పార్టీకి అదే కావలసినది।

శ్రీ పి రాజగోపాలనాయుడు:—వారికి చేతకానప్పుడు ఏమి చేయాలి?

*Mr Speaker* ·—They are actually doing that They are achieving this objective in some other way—indirect way.

*Sri P Rajgopala Naidu* —We do not want that If they have committed to that, let them implement it

*Mr. Speaker*·—Because they have already committed themselves, they cannot go back now. So, indirectly they are trying to achieve the objective—in some other way.

శ్రీ తెన్నేటి విశ్వనాధం·—50 వేల ఎకరాలు ఉన్నదన్నారు కాబట్టి house-sites క్రిందనయినా యిచ్చేస్తారా?

మిస్టర్ స్పీకర్:—ఇళ్ల స్థలాలు లేనివారికి ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి·—ఎట్లా ఇవ్వాలనే విషయం నేనేమి చెప్పగలను? Act లో ఏమి ప్రొవిజనువుంటే దాని ప్రకారం పోవాలిగదా? ఆక్టులో—కాంపెన్సేషన్ యిచ్చిన తరువాత భూమిలేని పేదలకు పంచిపెట్టాలని ఉన్నది.

*Mr. Speaker:*—Now as I said, there are only 5 acres in a village There are 500 landless agricultural labourers in that village. How are the Government going to do ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి·—అందరికీ ఇవ్వాలని ఏమిఉన్నది? వచ్చినంత వరకే వస్తుందనుకోవాలి.

*Mr. Speaker* :—It is a question of giving free to those people ?

*Sri N Ramachandra Reddy* —Yes, Sir. At least 5 people will get it, at least two people will get it.

*Mr. Speaker* —On what basis?

*Sri N. Ramachandra Reddy*:—According to the normal tenancy rules and according to the preference given to the Harijans under the normal tenancy rules—on that basis it can be given.

*Mr. Speaker*:—That is what I am saying ; it is an impossible thing and impracticable thing.

*Sri N Ramachandra Reddy*.—Out of 500 people, at least 5 people can be given.

*Mr. Speaker*:—Again these people may say that those who are given are those who have voted to the Congress and not for the other people.

శ్రీ ఎన్. ప్రసాదరావు·— అధ్యక్షా, తమరు చెప్పినట్లు ఇప్పుడు వచ్చిన సమస్య మొత్తం రాష్ట్రంలో 50 వేల ఎకరాలు 20 వేల గ్రామాలలో ఉన్నందున ఒక్కొక్క గ్రామంలో 4 సెంట్లు, 10 సెంట్లు, ఎకరం, రెండు ఎకరాలు—అనే సమస్య వచ్చింది. తెలంగాణాలో ఖమ్మం జిల్లాలలో హైద్రాబాదు చట్టం ప్రకారం 515 మంది surplus land-holders ఉండి ఆనాడు దాదాపు లక్ష ఎకరాలకు పైగా surplus land తేలింది కాని దానిని ఇంప్లిమెంట్ చేయకుండా ఇప్పుడు సీలింగ్సు ఆక్టు తెచ్చి మొత్తం స్టేటులో ఏభై, అరవై వేల ఎకరాలు తేలిన పరిస్థితి తెచ్చారు కనుక ఈ ప్రభుత్వం land reforms విషయమై స్వతంత్ర పార్టీ డైరెక్షన్సులో నడుస్తున్నారా లేక ప్లానింగ్ కమిషన్ డైరెక్షన్‌లో నడుస్తున్నారా?—చెప్పగలరా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి.—ఈ చట్టం శాశ్వతంగా ఇట్లాగే ఉంటుందని ఎవరు చెబుతారు? ఏమి మార్పు వస్తుందో? ఈ సమస్య గౌ॥ సభ్యులు అప్పుడే తెస్తే ఏమి చేయవలెనో చేయబడేది. పాత చట్టం తీసి కొత్త చట్టం తెచ్చే అధికారం లెజిస్లేచరుకు ఎప్పుడూ ఉంటుంది. కాని ఇప్పుడు అమలులో ఉన్న లెజిస్లేషన్ ప్రకారం యిప్పుడు చేస్తుంటాము.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి ( పాలకొల్లు ) :— అధ్యక్షా, ఈ Land Ceilings Act—వ్యవసాయం చేయడంలో improvement కోసం చేయబడిందా, లేక ఆస్తి పంచిపెట్టడంకోసమా?

మిస్టర్ స్పీకర్ —పంచిపెట్టడంకోసం అని చెప్పారు

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి.—పంచిపెట్టడంకోసమా అండి?

మిస్టర్ స్పీకర్.—That is what he said భూమి లేనివారికి ఈ surplus land—వారికి తోచినవారికి ఇస్తారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి·—చాల కారణాలు చెప్పాను. That is one of the main reasons. There are various other reasons. Intensive cultivation ఉండాలి.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) .—అధ్యక్షా, ఈ చట్టం యొక్క ఫలితం ఏమగు వెలక్కాయ మింగినట్లు తయారైనది. ఏమాత్రం లాండ్ పేద ప్రజలకు పంచిపెట్టటానికి వీల్లేని పరిస్థితివచ్చింది. యాక్టులోని ఎగ్జంప్షన్సు తీసివేస్తే, కొంత భూమి మిగులుతుందికాబట్టి ఎగ్జంప్షన్సు తీసివేస్తూ, ఆ యాక్టును సవరిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అది గౌ. సభ్యులయొక్క, వారి పార్టీయొక్క అభిప్రాయము అందుకు నేను సమాధానం చెప్పేది ఏమీ లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :—56 వేల ఎకరాలు మిగిలిందని చెబుతున్నారు. కనీసం ఆ భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదా? - చేసుకోక పోతే, ఎప్పటిలోగా చేసుకొంటున్నారు? కనీసం కొన్ని పెద్దపెద్ద మొత్తాలు ఉన్న గ్రామాలలో, అక్కడయినా పంచిపెట్టటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—స్వాధీనం చేసుకోవటానికికూడ అందులో ప్రొసీజర్ ఉంది. This is a declared area. The pattedar has to apply and specify the places and if he does not specify all that, the Revenue Divisional Officer who is competent will take over the land All this procedure is there.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఆ ప్రొసీజర్ మొదలైనదా? ఆ చట్టం చేసి మూడు సంవత్సరాలు అయినా, ఆ ప్రొసీజర్ ఎందుకు ప్రారంభించరు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఆ ప్రొసీజర్ స్టార్ట్ అవుతున్నప్పుడే యీ స్టేఆర్డర్స్ వచ్చాయి. (సబ్‌డివిజన్స్ ఇవుడు చూపించినప్పటికీ దానికి అబ్‌జక్షన్ చేసినట్లు ఎక్కడా లేదు). దానికి సబ్‌డివిజన్స్ కావలసిన అవసరం ఉన్నది. ఒక సర్వే నెంబరులో 10 ఎకరాలు ఉంచే, అందులో 5 ఎకరాలు సరెండర్ చేయవలసి వస్తే దాని సర్వే చేయవలసివస్తుంది. సబ్‌డివైడ్ చేయవలసివస్తుంది. ఇటువంటి ప్రాక్టికల్ డిఫికల్‌టీస్ ఉన్నవి.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవీడు) — అధికాహారోత్పత్తి కలుగజేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యము. కాని హెచ్చు భూమి ఉన్న భూస్వాములు స్వంతంగా వ్యవసాయానికి ఉపయోగించకుండా అనేక సంవత్సరాలుగా ఆ భూములను వేకెంట్‌గా ఫేలోలాండ్‌గా పడేసిఉంచారు. అటువంటి విషయాలలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది? ఆ భూములను వ్యవసాయంలోకి తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—సీలింగ్‌కు మించి ఎవరిస్వాధీనంలో అయినా భూమి ఉంచే అటువంటి కేసులు వ్రాసిపంపిస్తే—Certainly action will be taken to acquire land from those people.

శ్రీ పి. గున్నయ్య:—56 వేల ఎకరాల భూమి మిగిలిందన్నారు. సంతోషము. ఆ భూమికి ప్రభుత్వం ఎంత కాంపెన్‌సేషన్ చెల్లించాలి? సీలింగ్‌యాక్టుఅయి మూడు సంవత్సరాలు అయినది. సీలింగ్‌యాక్టు వచ్చినతర్వాతకూడ భూస్వాములు వందల ఎకరాల భూమి మళ్లీ కొంటున్నారు. దాని విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఫ్యూచర్ ఎక్విజిషన్ వీలు లేదని మనవిచేస్తున్నాను. Future acquisition ఎవరైనా చేసినట్లైతే, అది సీలింగ్‌కు మించి ఉంచే steps will be taken by Government. I requested the Collectors to specify those grades and action will be taken. There is graded compensation If the surplus area is according to the grades, the compensation will be given three times, four times or five times. On that grades the compensation will be given

శ్రీ పి. శ్రీకృష్ణ (మంగళగిరి).—గౌ. సభ్యులు ప్రభుత్వదృష్టికి తెచ్చినపుడు [illegible] అన్నది కాకుండా, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన యాక్టును సవరించి కొత్తగా భూమికొని రిజిస్ట్రేషన్ [illegible] తమకు అదివరకు ఉన్న ప్రాపర్టీ తెలియ చేయటానికి ఎంకంబరెన్స్ సర్టిఫికేట్ ఇపుడు తీసుకువస్తున్నట్లుగానే అట్లా పెడితే,

అదనంగా భూమి కొనుకోకుండా చేస్తారా? ఒకవేళ ఎవరైనా కొంటే, అది రిజిష్టర్ చేయకుండా ఆపే పద్ధతులు ఇంట్రడ్యూస్ చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — అటువంటి నిబంధన తెలంగాణాలో పెడితే అందరూ ఏకగ్రీవంగా అది తీసివేయమని అంటున్నారు. సెక్షన్ 47 ప్రకారం పర్మిషన్ తీసుకొన్న తరువాత ఎలియనేషన్ అనేవరకు దానివల్ల వచ్చే యిబ్బందులు కూడ ఉన్నవి. ఇపుడు ఉన్నది తీసివేయమని ఏకగ్రీవంగా అన్ని పార్టీలవారు చెబుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. — ఇవన్నీ రెవిన్యూ కోర్టులో ఉంటే చాలా ఆలస్యం అవుతున్నదికాబట్టి, దీనిని సివిల్ కోర్టులకు ఇవ్వాలని మేము ఆలోచిస్తున్నామని అన్నారు. దానికి అది మార్గం కాదు ఒక్కొక్క తహశీల్ దార్ కు పని అప్పగించి కాగితాలు ఇచ్చి చెయమంటే చేయటంలేదు ఆ కాగితాలన్నీ మూడు మాసాల లోపల పూర్తి చేస్తారా లేదా అని స్పెషల్ డ్యూటీ వేస్తే, త్వరగా డిస్పోజ్ ఆఫ్ చేయటానికి వీలున్నది. సివిల్ కోర్టుకు దీనికి ఉన్న తేడా—దీనికి అర్డినరీమేన్ రావటానికి ఉన్నంత వీలుగా అక్కడ ఉండదు. రెండు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలు వాయిదాలు జరుగుతున్నాయి. కనుక సీనియర్ మోస్ట్ తహశీల్ దార్లను స్పెషల్ ఆఫీసర్స్ గా పెట్టి లాండ్ కేసులన్నీ ఎంక్వయిరీ చేయిస్తారా? లేకపోతే, కమీషన్ ను ఏర్పాటు చేస్తారా?

*Sri N Ramachandra Reddy* —I have issued special instructions to the effect that not only in these cases but in all the other cases also, it should be expedited and a time limit also should be fixed.

EXTENSION OF PREVENTION OF FRAGMENTATION AND CONSOLIDATION OF HOLDINGS ACT OF HYDERABAD TO ANDHRA

178—

*991 *Q* —*Sri P V Ramana* (*Put by Sri K Govinda Rao*) —Will the hon Minister for Revenue be pleased to state

(*a*) whether any Commission was appointed to examine the possibility of extending the Hyderabad (Prevention of Fragmentation and Consolidation of Holdings) Act to Andhra region, and

(*b*) if so, what are the recommendations by the Commission?

*Sri N Ramachandra Reddy* —(*a*) No, Sir

(*b*) Does not arise

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఇపుడు తెలంగాణాలో కొన్ని జిల్లాలలో వర్తింపజేశారు. అది నిష్ప్రయోజనము అయినదని మంత్రిగారికి తెలుసా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఈ చట్టం యొక్క ఉద్దేశ్యం చాలా బాగుంది కాని ప్రాక్టికల్ గా దీనిలో ఇబ్బందులు వస్తున్నాయని రిప్రజెంటేషన్స్ వస్తున్నవి.

That is under consideration. We have referred the matter to the Board of Revenue. Board of Revenue has sent its report recently ఇక్కడి వారి అభిప్రాయం ఏమిటంటే—కన్‌సాలిడేట్ చేసినతర్వాత మళ్లీ ఒరిజినల్ ప్లేస్‌కే పోతున్నారు దానివల్ల స్పెసిఫిక్‌గా లాభం జరగటంలేదని వ్రాసి పంపించారు This is under active consideration of the Government, whether to extend this scheme to other Telengana areas and even extending it to Andhra area also is seriously under consideration.

శ్రీ ఎన్. ప్రసాదరావు.—ఇది అమలు జరిగినచోట్ల రైతాంగం అసంతృప్తి చెంది తిరిగి పాత భూములకు పోతున్నారు కాబట్టి దానిని అమలు జరపకుండా ఆలోచిస్తారా? రైతాంగంలో దీనికి వ్యతిరేకంగా అభిప్రాయం ఉన్నందువల్ల దీనిని ఎక్కడా అమలుజరపకుండా విరమింపజేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—అదే ఆలోచిస్తున్నాము. కాని 100 పర్సెంట్ తిరిగి స్వస్థలాలకు వెళ్లారని అనటానికి వీలులేదు. కొన్నిచోట్ల కొందరు సంతృప్తిపడి ఉన్నారు కొంతమంది మరల మ్యూచువల్ ఎక్స్చేంజ్ చేసుకొన్నవారు ఉన్నారు.

శ్రీ ఎన్. ప్రసాదరావు:—అది విధిలేని పరిస్థితిలో జరిగింది. అందరు పోలేకపోవచ్చును. కాని, ప్రభుత్వం కంపల్సరీగా అమలుజరిపినందువల్ల యీ చిక్కులు వచ్చాయి ఆ అనుభవందృష్ట్యా, ఇకముందు అయినా యీ చట్టం అమలు చెయకుండా ఉంటారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అదే మనవిచేస్తున్నాను That is under active consideration The Board's report has also been received. So a decision will be taken as early as possible.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—ఈ హైదరాబాదు భూకమతముల ఖండన నివారణ, సంఘటీకరణ చట్టము-దీనిమీద ఒక ప్రోగ్రెస్ రిపోర్టు, ఒక ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు మాకు టేబుల్ మీద పెట్టగలరా?

*Sri N. Ramachandra Reddy* —All right Sir. I have no objection to place it on the Table of the House.

### CREATION OF KARVETINAGAR SUB-TALUK

179—

*752 (5038) Q.—*Sri T Balakrishnaiah.*—Will the hon Minister for Revenue be pleased to state:

whether there was any proposal 5 (five) years ago to establish a sub Taluk with an independent Deputy Tahsildar at Karvetinagar as its headquarters in Chittoor district?

*Sri N. Ramachandra Reddy* —Yes, Sir.

*Sri T. Balakrishnaiah.*—May I know when this office will be [illegible] at Karvetinagar?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ప్రపోజల్ వుందా? అంటే వుందని అన్నాను గాని, దానిని ఒప్పుకున్నామనిగాని, స్టార్ట్‌చేస్తామని కాదు

శ్రీ టి. బాలకృష్ణయ్య:—మొట్టమొదట పల్లెపట్టులలో డెప్యూటీ తహసీల్దార్లు ...

*Mr. Speaker:*—It all depends upon the efforts

HOUSE-SITES IN YELLAMANCHIPAD VILLAGE

180—

*808 (6109) *Q*—*Sri S Vemayya*—Will the hon Minister for Revenue be pleased to state

(*a*) whether it is a fact that granting of house sites out of the Government waste land at Yellamanchipad village, Kovur taluk, Nellore district is pending for the last 4 years, and

(*b*) if so, the reasons therefor?

*Sri N. Ramachandra Reddy.*—(*a*) Yes, Sir

(*b*) The land in S No 209 measuring 64.65 acres is classified in the Accounts as "grazing poromboke" and as such it stands vested in the Gram Panchayat, under section 67 (1) of the Andhra Pradesh Gram Panchayat Act 1964 After the land is withdrawn from the Control of the Gram Panchayat Act and transferred to village site poromboke, it will be assigned to the villagers The above formalities were observed by the Tahsildar Kovur but his proposals were returned back by the Collector for ratification of certain defects in February 1965

శ్రీ ఎస్. వేమయ్య:—దీనిని అప్లయ్‌చేసి, లాండ్ ఎక్విజిషన్, పని పూర్తి చేసి యివ్వాలంటే ఎక్కడయినా సరే, చాలా ఆలస్యం అవుతున్నది. ఈ లాండ్ గవర్నమెంటు లాండ్. గవర్నమెంటువారి స్వాధీనంలోనే వుంది. ప్లాట్సుచేసి యివ్వడానికి ఎంతోకాలం ఎందుకు పడుతున్నది కలెక్టరాఫీసులో. ఇది ఎన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది? ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది ఫైనలైజ్ కావడానికి?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—టెక్నికల్ డిఫికల్టీస్ వుండడం వలన కొంత ఆలస్యం జరిగింది. తహసిల్దారుగారు వ్రాసినదానినిబట్టి, గౌరవసభ్యులుకూడా స్పాట్ ఇన్‌స్పెక్షన్‌లో పాల్గొంటామన్నారట. అసెంబ్లీ మీటింగు అయిన తరువాత, వారుకూడా సహకరించినట్లయితే త్వరలోనే పూర్తి అవుతుంది.

శ్రీ జి. సి. వెంకన్న.—ఇదివరలో మంత్రిగారు ఇటువంటి క్వశ్చన్స్‌కు సమాధానం చెబుతూ యీ లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్సు చాలా లెన్తీగా వున్నాయనీ, సింప్లిఫై చేస్తాం, ఆలోచిస్తాం అన్నారు. అది ఏమైనదో చెబుతారా?

*Sri N. Ramachandra Reddy*—A decision has been taken. I do not have the details. The question may be put to the Minister for Social Welfare. She will be in a position to answer.

శ్రీ టి. బాలకృష్ణయ్య — హౌస్ సైట్స్ ఎంక్వయిర్ చేసిన తరువాత వీటిని పంచడానికి తహసిల్దార్లకు అప్పగిస్తున్నారు వారు చాల డిలే చేస్తున్నారు. ఇలాంటి డిలేస్ లేకుండా శీఘ్రమే పంచడానికిగాను ఏమైనా చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—ఎక్కడ డిలే జరిగిందో వ్రాసి పంపిస్తే తప్పకుండా చూడవచ్చు. But the procedure itself has been changed Hitherto there was some delay. According to the latest procedure adopted, there will be no delay

శ్రీ వి. శ్రీ కృష్ణ:-ఈ మధ్య జిల్లా కలెక్టర్లనందరనూ సమావేశ పరచి, గ్రాంటింగ్ ఆఫ్ హౌస్ సైట్స్ విషయంలో పని త్వరగాజరగాలని ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చినట్లుగా తెలుస్తున్నది ఆ తర్వాత, పొజిషన్ ఏమైనా ఇంప్రూవ్ అయిందని ప్రభుత్వం అనుకుంటున్నదా ?

*Sri N Ramachandra Reddy* —It was done some months back. As I have already stated, I do not have that particular information with me at present

EXPORT OF TURMERIC

181—

*990 *Q*—*Sri K Mala Reddy* (*Put by Sri P Rajagopala Naidu*)—Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state:

(*a*) whether Turmeric is being exported to other countries from our State, and

(*b*) if so, the countries to which it is being exported ?

[*The Minister for Law deputised the Minister for Irrigation and Agriculture and answered the questions*]

*Sri P V. Narasimha Rao.*—(*a*) No, Sir;

(*b*) Does not arise

శ్రీ వంకా సత్యనారాయణ —ఎగుమతి విషయంలో మంత్రిగారు 'లేదు' అంటున్నారు. ఎందుచేత లేదు ? ధర బాగా పడిపోవడంవలన రైతులు దివాలా తీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఈ పరిస్థితుల దృష్ట్యా, పాసిబిలిటీస్‌ను మరింత ఎక్స్‌ప్లోర్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

*Sri P.V Narasimha Rao*—Sir, our total production is of the order of 36800 tons. The surplus available is of the order of 10,000 tons which is at present exported to West Bengal, Bombay and Amritsar markets. The question of exporting our surplus to foreign countries is under the consideration of the Spices Exporting Committee.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—స్పైసెస్ ఎక్స్‌పోర్టింగ్ కమిటీ ముందు ఉన్నదని చెబుతున్నారు. పూర్వం ఈస్టుపాకిస్తాన్‌కు వెళ్లేది, యిప్పుడు ఆగిపోయింది.

అని చెబుతున్నారు అందువలన మన మార్కెట్ పడిపోయింది. ఇతర దేశాలకు దీనిని ఎగుమతి చేసే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందా ? లేక పోయినట్లయితే, దీనివలన బాగా దెబ్బ తినేది ఆంధ్ర ప్రాంతంలోని రైతులు. భారతదేశంలో పసుపు ఎక్కువ ఉత్పత్తి చేసేది మన రాష్ట్రమే.

శ్రీ పి. వి నరసింహారావు:-ఈ కౌన్సిల్‌వారు చూస్తున్నారు. వారికి వ్రాసి. ఒకవేళ వారు త్వరగా చేసే పరిస్థితి గనుక లేకపోతే, డైరక్టుగా పంపించడానికి ఏమైనా అవకాశం వుంటుందేమో పరిశీలిస్తాం.

శ్రీ వంకా సత్యనారాయణ -ఈ పసుపు వ్యాపారం అనేది యిప్పుడు చాలా క్రైసిస్‌లో వున్నది. త్రవ్వి తీయడానికయ్యే ఖర్చులుకూడా రావడంలేదు. పెట్టుబడికి చాలా అవుతున్నది. ప్రభుత్వం యీ విషయాన్ని అత్యవసర విషయంగా తీసుకుని ఆలోచించవలసి వుంది. లేకపోతే, పాకిస్తాన్‌కు స్మగుల్ చేయడం, యిప్పటికంటె యింకా ఎక్కువ అయిపోయింది డైరెక్టుగా యితర దేశాలకు ఎక్స్‌పోర్టు చేయడం లాభసాటిగావుంటుందేమో, యీ విషయాన్ని దృష్టిలోకి తీసుకుని ఎక్స్‌పిడేట్ చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఎక్స్‌పిడేట్ చేస్తున్నాం. ఈ సందర్భంలో పాకిస్తాన్‌కు పోవడం ఎంతవరకు ఆచరణయోగ్యం అవుతుందో ఆలోచించాలి. They are at it and we will remind them and if they are not able to take effective steps in the near feature, we will consider what we have to do.

శ్రీ పి. గున్నయ్య·—మన ఆంధ్రదేశంలో పసుపు చాలా ఎక్కువ ఉత్పత్తి అవుతుంది. పసుపువలన స్త్రీ పురుషాదులందరూ ఆరోగ్యంగా వుండడానికి వీలవు తుంది. ఇప్పుడు మనం చూస్తున్నాం, సబ్బుల వాడకం విషయంలో సినిమాలలో ఎడ్వర్‌టైజ్‌మెంటులు చాలా ఎక్కువగా వస్తున్నాయి. పసుపు వాడినట్లయితే, ఆదర్శంగా వుండడమేగాక, ఆరోగ్యవంతంగాకూడా వుంటుందని ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని సినిమాలలో ఎడ్వర్‌టైజ్ చేస్తే బాగుంటుంది తగినంత ప్రచారం చేయడానికిగాను ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ పి. వి నరసింహారావు.-పసుపు వాడమని ఎవరూ ప్రత్యేకంగా చెప్పన వసరంలేదు. ఇప్పుడు సబ్బులు వాడేవారి తల్లులు, నాయనమ్మలు వాడిందే. ఇప్పటి వారు వాడడంలేదు. మర్చిపోయారు. ఏమిచేస్తాం.

### Cases of Adulteration of Fertilisers in the State

182—

*798 (6003) *Q*—*Sarvasri S Vemayya and K Satyanarayana (Repalle)* .—Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state .

(*a*) No. of cases of adulteration of fertilisers in the State reported during the year 1964-65 ; and

(*b*) nature of punishments awarded if any to the cases referred to in clause (*a*) above ?

*Sri P. V Narasimha Rao* —(*a*) and (*b*) —Three cases have been, reported—

(i) Adulteration of the fertiliser mixture of M/s E.I.D. Parry Ltd., at Tadepalli, Guntur district with sand and salt

(ii) Detection of salt in the bags of ammonium sulphate sold from the Agricultural Depot at Ponnur, Guntur district

(iii) Deficiency under in-organic nitrogen and also in total nitrogen and the presence of acid insoluations in high percentage in the Standard Mixture No. I of M/s Hyderabad Chemicals & Fertilisers Ltd., from a dealer at Bodhan, Nizamabad District

The first case was not proved. As regards the second case, it was found on enquiry that there was truth in the allegation. Hence the Depot Clerk, Ponnur and the Extension Officer (Agriculture) at Ponnur, who were in charge of stocks were placed under suspension on 10-4-1965 and 20-4-1965 respectively, pending enquiry into the allegations. A police complaint was made by District Agricultural Officer, Guntur and the Police after due investigation of the case have filed a charge sheet in the Court of the Additional Munsiff Magistrate, Bapatla on 19-7-1965 against—

(1) Sri Avutu Bhadra Reddi the Departmental Contractor; and

(2) Sri Avutu Jayarami Reddy, the brother of Sri A. Bhadra Reddy of Tenali

The case is now pending in the Court. As regards the third case, it was detected on 14-7-65. The analysis has been completed. The Director of Agriculture is taking action against the Manufacturers under Fertiliser Control Order, 1957

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— మంత్రిగారు చెప్పినవి యీ మూడు కేసులే. కాని నిత్యం యిది జరుగుతూనేవున్నది. ప్రతి మిక్చర్ ఫార్మ్ కూడా చాలా బాహాటంగా చేస్తున్నది. అటువంటి రిపోర్టులేమైనా ప్రభుత్వానికి వచ్చాయా? విజయవాడలోని కొండలన్నీకూడా దీనివలననే కరిగిపోతున్నాయనే విషయమైకూడా ప్రభుత్వానికి రిపోర్టు వచ్చిందా? వస్తే, వాటిపై ప్రభుత్వం యాక్షన్ ఏమైనా తీసుకున్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు:— చెప్పాను. ఇంతవరకు ప్రభుత్వం దృష్టికివచ్చిన కేసులు యివి. విజయవాడ కొండలన్నీకూడా దీనివలననే అరిగిపోతున్నాయనేంత భయంకరమైన రిపోర్టు ఏమీ రాలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— మూడవకేసు, హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ గవర్నమెంటు కన్సర్న్ కాదా?

శ్రీ పి. వి. నరసింహారావు:— అది వచ్చేప్పుడు, ఎక్కడ, ఏ స్టేజ్‌లో కలపడం జరుగుతున్నదనే విషయం యిన్వెస్టిగేషన్‌లో వున్నది.

*Sri Tenneti Vishwanatham:*—The Minister has said that they are taking action against the manufacturers

*Sri P. V. Narasimha Rao:*—There are some other details. The manufacturers have disputed. Therefore the competent authority got the samples analysed. A report has been called for and, after receipt of the reply, the same was sent to the firm for offering explanation.

ఇప్పుడే వారిని అడుగుతున్నారు. ఎక్స్‌ప్లనేషన్ అడుగుతున్నారు. ఇక్కడ అంత వరకేవుంది .. .... We cannot say decisively at this stage that they alone are responsible for this.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అంతేగాదు దీనికి ఫెర్టిలైజర్ మిక్సింగ్‌కు సప్లయ్ చేసేవారు ఎవరు? సప్లయ్‌చేసేవారు అగ్రికల్చర్ డిపార్టుమెంటుయేగదా. అటువంటప్పుడు వారికి, అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు తగాయిదాఏమైనావుందా? ఎందువలన యిలా జరుగుతున్నది? ఎంక్వయిరీ చేస్తారా?

*Sri P. V Narasimha Rao* :—The responsibility has to be fixed. For that we will have to know at what stage this has taken place, whether it was done when the fertiliser was in charge of the department or even before the department took charge of the fertiliser. So they have started at the origin. Their explanation has been called for.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి (మెదారం):— కేసులు జరిగి చాలాకాలం అయింది. ఇంకా విఘ్నేశ్వరునిపూజ దగ్గరేవున్నట్లు ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేశాము అంటున్నారు. ఇంకా ఎంతకాలం పట్టుతుంది?

శ్రీ పి. వి. నరసింహారావు:— చాలాకాలం కాలేదు. జూలై 1965 నుంచి వారు మనం చేసిన యీ అనాలసిస్‌ను dispute చేశారు. దానిని గురించి యీ అనాలసిస్ చేసినప్పుడు వారి రిప్రజెంటేటివ్ ముందు చేశారా లేదా అనే భోగట్టా తెలుసుకొని వారికి తెలుపడం జరుగుతోంది. వారి ఎక్స్‌ప్లనేషను వచ్చాక యిది ఎక్స్‌పిడైట్ అవుతుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఎడల్టరేషన్ అనేది కామన్ ప్రాక్టీస్‌గా ఎక్కువగా జరుగుతోంది. టుబాకోమీద వున్నట్లుగా అగ్‌మార్క్ సర్టిఫికేషన్ మిక్సింగ్ ఫరమ్స్ దగ్గర ఇంట్రడ్యూస్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— అది ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ టి. బాలకృష్ణయ్య:— బియ్యంలో కలపడానికి ఇసుక తయారు చేస్తున్నారు. అట్లాగే యీ ఫర్టిలైజర్స్‌లో కూడా కలపడానికి ఫ్యాక్టరీలు వున్నాయా? మన స్టేటులో ఎన్ని ఫ్యాక్టరీలు వున్నాయి? వాటిపైన తగుచర్య తీసుకుంటారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— ఈ ఫ్యాక్టరీస్ వున్నాయనిగాని, వాటి సంఖ్య ఇంత అనిగాని ఏమి భోగట్టావుండదు. అవి తెలిస్తే అసలు ఆ ఫ్యాక్టరీలే వుండవు.

శ్రీ వంకా సత్యనారాయణ:— మంత్రిగారికి తెలియకపోవచ్చు టౌన్సులో పబ్లిక్‌గానే ఇటువంటివి నడుపుతున్నారు. చిన్న తిరుపతి కొండనుంచి సుద్దతెచ్చి ఓపెన్‌గా చిన్నచిన్న ఫ్యాక్టరీలు పెట్టి పౌడరుచేసి కలుపుతున్నారు. అటువంటి సమాచారం యిస్తాము. కాని దురదృష్టమేమంటే మేము యిక్కడ చెప్పేటప్పటికి అక్కడ లోకల్ ఆఫీసర్సు కాంటాక్ట్‌చేసి ఆపడం జరుగుతోంది. పెద్దెత్తున్న యిది చేస్తున్నారు. గవర్నమెంటు ఫర్మ్‌ది నా దగ్గర శాంపిల్ కూడా వుంది. పగలు ఇసుక మట్టి కలిపేవారు. నేను వచ్చేటప్పుడు మరచిపోయివచ్చాను. ఇప్పుడు తణుకునుండి తెప్పించుతున్నాను. రేపు తమముందు ఉంచుతాను. ప్రతి వేటు ఫరమ్సులోను,

పబ్లిక్ ఫరమ్సులోనుకూడ యీ అన్యాయం జరుగుతోంది. ఎడల్ట్రేషన్ లేకుండా ఏమి ప్రయత్నం చేస్తారు?

మిస్టర్ స్పీకర్:—పెద్దమనుషులు ప్రయివేటు ఫరమ్సులోను, ప్రభుత్వ ఫరమ్సులోను ఉన్నారు. అన్నిచోట్ల ఉన్నారు. It all depends upon the people whom we employ. Do not think that employment in Government service is perfect than in private service. There are good and bad people everywhere

శ్రీ వంకా సత్యనారాయణ:—ఒక చిన్న డిఫెక్టు వుంది. షుగర్ ఫ్యాక్టరీ ఏరియాలో వారి చుట్టాలకే యీ మిక్సింగ్ లైసెన్సు యిచ్చారు వారిదగ్గరనుంచే రైతులంతా మెన్యూర్స్ అప్పుతీసుకుంటారు. అక్కడ పుచ్చుకోకపోతే కట్టింగ్ సర్టిఫికేట్స్ యివ్వరు. అందువల్ల షుగర్‌ఫ్యాక్టరీ ఓనర్సుకు సంబంధించిన వారికి యీ లైసెన్సులు యివ్వకుండా వుండే పద్ధతి ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—లైసెన్సులు ఎవరికిచ్చినప్పటికీ యీ పని చేస్తున్నట్లు ఎన్ని కేసులు ప్రభుత్వదృష్టికి వచ్చినా విచారణ జరిపించి ప్రభుత్వ చేతిలోవున్న సంపూర్ణమైన అధికారాన్ని సంపూర్ణంగా ప్రయోగించి తప్పకుండా శిక్షిస్తామని చెబుతున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య.—మంత్రిగారు యీ కేసెస్ చాలా స్వల్పంగా, సాల్ట్, శాండ్ మాత్రమే కలుపుతున్నట్లు చెప్పారు. బూడిదకూడ ఎక్కువగా కలుపుతున్నారు. నెల్లూరులో థర్మల్‌స్టేషనువుంది బూడిద గుట్టలుపోసి పెట్టితే తెల్లారేటప్పటికి మాయం అవుతూవుంటుంది అక్కడ దర్యాప్తు చేయించి రిపోర్టు తెప్పించి ఎట్లా జరుగుతోందో తెలుసుకొని వారిని శిక్షిస్తారా? మాన్యు ఫాక్చరింగ్ స్పాట్‌లోనేకాకుండా మధ్యలో డీలర్స్ దగ్గరకూడ కలుస్తుంది. వారిని పట్టుకోడానికి, ప్రభుత్వం దగ్గరవున్న మెషినరీ ఏమిటి?

శ్రీ పి. వి. నరసింహారావు:—బూడిదకూడ కలుపుతున్నారనేది—యీ సమాచారం నేను గౌరవ సభ్యులనుంచి తీసుకుంటున్నాను సాల్ట్‌కంటె బూడిద కలపడం కొంత మేలేనేమో, అది అంత హారంపుల్‌కాదు. ఇదికూడ నోట్‌చేసుకొని లేకుండా చేయడానికి చూస్తాము

శ్రీ ఎస్. వేమయ్య:—కేసులు పట్టుకోడానికి, పనిష్ చేయడానికి వున్న మెషినరీ ఏమిటి? మాన్యుఫాక్చరింగ్ స్పాట్‌లోనేగాక, సెల్లర్స్ రైతులకు అమ్మి—పొలంలో వేసేలోపల కలపవచ్చు, అసలు దీనిని పట్టుకోడానికి మెషినరీ ఏమిటి?

శ్రీ పి. వి. నరసింహారావు.—అగ్రికల్చరల్ డిపార్టుమెంటు వుంది, పోలీసు వుంది. ఎక్కడెక్కడ అనేది ప్రతి కేసుయొక్క ఫాక్ట్సుమీద ఆధారపడివుంటుంది. ఎక్కడెక్కడ కలపడం జరిగిందో ఇన్వెస్టిగేషను చేయవలసివుంటుంది.

డాక్టర్ బి వి.ఎల్ నారాయణ (ఒంగోలు):—అడల్ట్రేషనతోపాటు డిమాన్ స్ట్రేటర్స్ ఆఫీసులో కొంత అన్యాయం జరుగుతోంది. ఆ ఆఫీసువారు వారికి వచ్చిన ఫర్టిలైజరు బస్తాలనుంచి కొంత తీసేసుకొని తూకం వేయకుండా కంపెనీనుంచి ఇట్లాగే వచ్చిందని రైతులకు యిస్తున్నారు. కంపెనీనుంచి వచ్చే బస్తాలకు సర్టైన్‌వెయిట్ వుంటుంది.

నేను ఒక కేసు ఇటువంటిది పట్టుకొని పోలీసులకు వొప్పగించాను. 7 ఎకరాలున్న వారికి పది బస్తాలు యివ్వవలసినవారికి – ఆఫీసు క్లార్క్ వారు ఏకమై 7 ప్రక్కన సున్నపెట్టి 70 చేసి 70 ఎకరాలక్రింద 80 బస్తాలు ట్రాన్స్‌పోర్ట్ చేస్తుంటే నేను పోలీసు ఆఫీసరుకు రిపోర్టుచేశాను. వారు ఇది నాకు సంబంధించినదికాదు, నాకు అధికారం లేదు అన్నారు. అప్పుడు రిటెన్‌గా ఆర్ డి. ఒ కు కంప్లయింట్ యిస్తే వారు పట్టుకున్నారు. లెక్క ప్రకారం 60 బస్తాలు తూగవలసినది 80 బస్తాలలో లారీలలో లోడ్ చేసివుంది. దీనినిబట్టి ఎంత క్వాంటిటీ తగ్గిందో తెలుస్తుంది. డిమాన్‌స్ట్రేటర్స్ ఆఫీసులలోనే ఇట్లా జరుగుతోంది. ఇటువంటివి జరగకుండా చక్ చేయిస్తే బాగుంటుంది కదా?

*Sri P. V Narasimha Rao* —Methods of fraud and adulteration are as varied as human ingenuity can do them The department should have some method of doing some surprise checks. That we will do.

శ్రీ వంకా సత్యనారాయణ·—బూడిద కలిపితే ఫరవాలేదన్నారు. ఇదివరకు బలరామిరెడ్డిగారు బియ్యంలో రాళ్లపొడుం 2 పర్సంటువరకు కలిపితే .. ...

శ్రీ పి వి నరసింహారావు —బూడిద కలిపితే ఫరవాలేదు, కలపడం allow చేస్తున్నామనికాదు. బూడిదకలపడం, ఉప్పు కలపడంకూడ తప్పు. ఫర్టిలైజర్సులో ఫర్టిలైజర్ మిక్చర్‌కు బదులు ఏమి కలిపినాతప్పే, అందులో సందేహలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :— కలపడమేకాదు, కెమికల్ ఫర్టిలైజర్స క్రింద ఉప్పు బస్తాలేఉన్నట్లు డిపార్టుమెంటల్ ఎంక్వయిరీస్‌లో బయట పడినవి వున్నాయి. బి డి.ఒ. ఆఫీసునుంచి అగ్రికల్చరు ఆఫీసుకు పంపిస్తే ఎరువుకు బదులు ఉప్పుబస్తాలు వున్నాయి. ఇటువంటి విషయాలలో సీరియస్ యాక్షను తీసుకోకపోతే ఎట్లా?

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి :— సర్‌ప్రయిజ్ చక్ అంటే డిపార్టుమెంటల్ ఆఫీసర్సువున్నారు వారంతా టూర్ చేస్తున్నారు. ఫ్యాక్టరీలలో, గోదాములలో రైతులనుంచి సాంపుల్స్ తీసుకువచ్చి లేబోరేటరీస్‌కు పంపితే చక్ అవుతుంది. ఎవరో రిపోర్టుచేయాలి, చేశాక ఇన్వెస్టిగేషను చేయాలంటే బాధాకరంగా వుంటుంది. ఆవిధంగా చేయడానికి డిపార్టుమెంటల్ ఇన్‌స్ట్రక్షన్సు యిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు — రిపోర్టు కోసం ఎదురుచూడకుండా మనమే పాజిటీవ్‌గా ఏమైనా చేయడానికి వీలుందేమో – ఇదివరకు అట్లా చేయడం లేకపోతే చేయించడానికి ప్రయత్నం చేస్తాము. I am making it very plain.

శ్రీ జి. సి. వెంకన్న·—ఈ కేసు ఇన్‌క్వయిరీ చేయడానికి పోలీసులకు చెప్పామని మంత్రిగారు సెలవిచ్చారు. ఇటువంటి adulteration cases పట్టుకోడానికి పోలీసువారికేమైనా ఉత్తరువులు ఇచ్చారా? ఇస్తే ఎప్పుడుఇచ్చారు? ఇవ్వకపోతే ఇప్పుడైనా ఇస్తారా?

శ్రీ పి. వి నరసింహారావు·—వేరే ఉత్తర్వులు ఇవ్వవలసిన అవసరంలేదు. There is a law for it and there is an order for it. The Police are in charge of investigation and they are conducting the cases. దానికికూడా ordinary procedure ఉన్నదే.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు):—Fertilizers విషయమై manufacture stage లోనే పర్మనెంటు సీలు వేసినట్లయితే రైతుకు ఇచ్చేటప్పుడు సీలు చూసుకోడానికి వీలుంటుంది. ఆ విషయం ఆలోచిస్తారా?

శ్రీ పి వి నరసింహారావు —Agmark వేస్తే బాగుంటుందని చెప్పారు. దానిని పరిశీలిస్తాము. అంతటితో తీరిపోదు. అప్పుడు బాగానే ఉండవచ్చును. తరువాత కలువవచ్చును. అదికూడా check చేయాలి. It is a continuous process from the factory up to the farm.

శ్రీ తెన్నేటి విశ్వనాధం.—మార్కింగ్ కాదు; సీలు అయనచెప్పేది. సీలు అయితే నమ్మకం హెచ్చుగా ఉంటుందని

శ్రీ పి. వి నరసింహారావు —అదికూడా పరిశీలిస్తాం, ఫ్యాక్టరీమంచి బైట పడేటప్పుడే so as to ensure it. What can be done, we will see.

RICE WAGONS DRENCHED IN RAIN AT MASULIPATAM

183—

*706 (2454) Q.—*Sri V. Visweswara Rao*:—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state :

(*a*) whether the Government is aware of the news item that appeared in the press on 31-8-1964 that 12 wagons of rice being exported to Hyderabad on Government account was drenched in rain at Masulipatnam ;

(*b*) if so, who are responsible for such acts :

(*c*) what is the action taken thereon, and

(*d*) what is the loss incurred on this account ?

*Sri P. V. Narasimha Rao*:—(*a*) Government are aware of the news item that appeared in the press on 31-8-1964, but the news regarding the drenching of Government stocks of rice is not correct.

(*b*) (*c*) and (*d*) Do not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —Open wagons లో export చేయడంవల్ల వర్షం వస్తే తడవడం జరుగుతుంది. ఈ విధంగా ఎందువల్ల జరుగుతోంది? గవర్నమెంటు స్టాక్స్ కాకపోయినా మిగతావారివి ఏమైనా తడిసిపోయాయా?

*Sri P. V. Narasimha Rao*:—The news-item only referred to the apprehended likelihood of damage and loss to the private dealers who loaded rice in open wagons for which the State Officials are not concerned. Moreover, there was no complaint from the destination end, i. e. Hyderabad, in respect of rice moved from Masulipatam Railway Station on Government account, during August 1964; it has been pointed out by the Collector, Krishna, that the Press Report did not indicate the actual damage to the rice which was loaded in the 20 closed wagons at Masulipatam and since no complaint has been received from the Hyderabad end, there is nothing more to be done in the matter.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ).—మినిస్టర్‌గారు చదివినదానిలో actual damage కాలేదు అన్నారు. Actual damage కాకపోయినా తడిసిపోయా యని రిపోర్టువచ్చిందా?

*Sri P. V. Narasimha Rao.*—The news item I have referred to apprehended the likelhood of damage and loss to private dealers who loaded rice in open wagons.

శ్రీ వి. శ్రీకృష్ణ:— వాగెన్సువల్ల నష్టం జరిగితే రైల్వే డిపార్టుమెంటుకు complaint చేస్తారు. ప్రవేటు డీలర్లకు జిల్లాకలెక్టరుకు complaint చేయవలసిన అవసరంఉండదు. Open wagons లో వేయడంవల్ల నష్టమయ్యే అవకాశంఉంటుంది. Covered wagons ఇవ్వాలని చెబుతారా?

*Sri P. V. Narasimha Rao*:—Sir, the question relates to a particular matter. In that matter, I have given a reply. But if it is a general question, open wagons లో రావడంవల్ల నష్టంఅయ్యే విషయం పరిశీలిస్తాము. I will take the suggestion and get it examined.

*Mr. Speaker:*—Answers to the other questions, except questions Nos. 197, 198 and 480-A, will be placed on the Table. They will be printed in the proceedings as written answers to Questions

CODIFICATION OF PRIVILEGES OF THE MEMBERS OF THE LEGISLATURE.

197—

*81 (5682) Q.—*Sri A. Sarveswara Rao* :—Will the hon. Minister for Law and Prisons be pleased to state :

(*a*) whether there is any proposal to codify the privileges of the Members of the State Legislature : and

(*b*) if not, the reasons therefor ?

*Sri P. V. Narasimha Rao* :—(*a*) and (*b*) The answer is in the negative.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—కొంత ఆలోచనలోఉంది, చేస్తున్నామనికాకుండా అవును, కాదు, ప్రయోజనంలేదు అని మూడుముక్కలు చెబితే ఎట్లాఉంటుంది. దాని అవసరాన్నిగురించి మనకుతెలుసు. అనేకచోట్ల వివాదాలు వస్తున్నాయి. వాటిని దృష్టిలోపెట్టుకునిఅయినా ప్రభుత్వపాలసీ ఏమిటో చెబితే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు:—ప్రస్తుతం ఆలోచనలోలేదు. మనమే last sessions లో ఒక రిజల్యూషన్ pass చేసుకున్నాము. ఇకమీదట పరిశీలించడానికి ప్రయత్నంచేస్తాము. ప్రస్తుతం పరిశీలనలోలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మనం ఏకగ్రీవంగా తీర్మానంచేశాము అనుకోండి. ఆలోచనలోఉండి ఉండవచ్చును. ఎమర్జెన్సీవల్ల ఆగిఉండవచ్చును.

శ్రీ పి. వి నరసింహారావు:—లోకసభకు వ్రాశాము. అందరితో సంప్రదించి చేయవలసి ఉంటుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇదివరకు ఉన్న general privileges అయినా ఒక code రూపంలో ఇస్తే ఉపయోగపడుతుందేమో Law Department వారు ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—Piecemeal గా ఇవ్వడానికిలేదు, South Africa లో ఇట్లాగేచేసి తరువాత ఇబ్బందులువస్తే repeal చేసుకోవలసి వచ్చింది Unless it is a comprehensive legislation and the feeling is that the very notification of the privileges of ths House tend to restrict the sum-total of privileges of the House because once you codify anything beyond that is not a privilege. That is the irresistible conclusion and that the trend is still continuing As I just submitted since this House in its wisdom has already resolved that some steps should be taken, we have to send the resolution to the Lok Sabha and perhaps to other State Legisla'ures also and some steps will have to be taken.

### TRAVEL PASSES TO THE LEGISLATORS

198—

*36 (4772) Q — *Sri Ramachandra Rao Deshpande (Narayankhed)*:— Will the hon. Minister for Law and Prisons be pleased to state:

*Sri Pillalamarri Venkateswarlu*:—Sir, Sri V. Visweswara Rao wants to raise a point on the previous issue He is already on his legs.

*Mr. Speaker* —Let this be over.

శ్రీ వి విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, ఈ ప్రశ్న సందర్భములో మంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికిగాని, A I. R కి గాని తెలియపరిచారా ? 14 వ తేదీన ఈ news వచ్చింది దానిని కరెక్టు చేయాలని A. I. R వారికి తెలియపరిచారా ? మన subject కాదని మాట్లాడక ఊరుకొన్నారా ?

*Mr Speaker* :—The Minister has already said that he was going to bring it to the notice of the Central Government and if they do not correct their mistake then he will consider as to what action should be taken. He said that he was going to take necessary action in the matter.

### *re:* PROPOSED LEGISLATION TO ENHANCE THE RATES OF SALES TAX.

శ్రీ ఎన్. ప్రసాదరావు :— అధ్యక్షా, నేను ఈ రోజు ఉదయము తమకు privilege motion ఇచ్చాను. ఇండియన్ ఎక్స్ప్రెస్‌లో, అదే విధముగా దక్కన్ క్రానికల్‌లో ఒక వార్త వచ్చింది. ఆ వార్త ఇలా వుంది.

*Mr Speaker* :— When did it appear ?

*Sri V. Sree Krishna*.—Yesterday's paper, Sir. The heading is:

"*Chief Minister hints at rise in sales tax* "

"Hyderabad November 24—Chief Minister Brahmananda Reddi this evening was understood to have hinted at the Congress Legislature party meeting at sales-tax rates being raised to yield an additional income of Rs. 5 crores a year. He made it clear that there would be no increase either in land revenue or electricity rates. Chief Minister indicated that an announcement on the new taxation proposals would be made in the Assembly on November 27." This is from Indian Express, Sir.

The news item in the Deccan Cronicle is: "Rs. 5 crores more to be raised through sales tax revision." That is Hyderabad, dated November 24.

*Mr. Speaker* :— Mr. Prasad Rao, a copy of the Sales-Tax Bill has already been distributed to the Members even on the 24th.

శ్రీ ఎన్. ప్రసాదరావు :—మాకు ఇప్పుడు ఇచ్చారు అధ్యక్షా.

*Mr. Speaker*:— On the 24th, they have been circulated to all the members.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇచ్చారు, నోటీసు బోర్డు దగ్గర కూడ వుంది.

*Mr Speaker*:— It is not as though for the first time he said that. After the Bill copies have been circulated to the members, if the Chief Minister said it in the party meeting or even in a public meeting how does it affect ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, కొంతరు దగ్గర సంతకము పెట్టిన వారికి ఇచ్చారు. నాకు ఇచ్చారు. కాంగ్రెసుపార్టీ మీటింగు అయిన తరువాత మాకు వచ్చింది.

*Mr Speaker* — What is all this ?

*Sri Pillalamarri Venkateswarulu* :— That a part, Sir .

*Mr Speaker* — On the 23rd night, they were published. On the 24th morning, they were received by us. Since it is going to be taken up for consideration the next day, I gave instructions on the very same day to the office to have them distributed on the 24th itself.

*Sri Pillalamarri Venkateswarulu* —It is dated 24th

*An hon Member* :—We got it only yesterday.

*Mr Speaker* — On the 24th morning, it came into my hands I gave instructions to the office to have them distributed on the very same day because this is coming up for consideration the next day.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, ఈ బిల్సు counter దగ్గర ఇవ్వడం కంటె మా టేబుల్ పైన పెట్టడము మంచిదని మనవిచేస్తున్నాను.

*Mr. Speaker*:—So far as distribution is concerded, if hon Members suggest some good methcd, we will adopt it. The office has been following a particular method and if they think it is defective they might suggest some other method and will adopt it When the House is in session, usually they go to every seat and circulate to the members; sometimes, they circulate even outside

శ్రీ ఎన్. ప్రసాదరావు — అధ్యక్షా, ఈ బిల్లుకు House యొక్క leave తీసుకోబడిందా ? లేదని నా ఉద్దేశ్యము. తమరు దీనిని publish చేయడానికి పెర్మిషన్ ఇచ్చివుండవచ్చు. లెజిస్లేచరు కాంగ్రెసు పార్టీలో చెప్పిన విషయాలు ఈ బిల్లు స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జక్ట్సు అండ్ రీజన్సులో లేవు. ముఖ్యముగా 5 కోట్లు రూపాయలు.

*Sri B. Sri Rama Murthy*.—On a point of order, Sir. వారు motion ని ఇవాళే ఇచ్చాము అంటున్నారు. తమరు admit చేశారో, లేదో మీరు మీ decision ని తెలియపరచాలి తరువాత వారికి మాట్లాడడానికి అవకాశము స్తే తరువాత తక్కినవారు participate చేసి వారి opinion ఇవ్వాలి. ఇవన్నీ ఆలోచించవలసిన విషయాలు. తమరు కొంతవరకు చెప్పనే చెప్పారు. ఇది అనవసరము.

దీనిలో privilege లేదు ఈ పాటికివారు అర్థము చేసుకోవచ్చు. అయినప్పటికి వారు మాట్లాడదలచుకొంటే ఆ మాట్లాడేది తమరు admit చేసిన తరువాతనే. ఇప్పుడు మాత్రము కాదని మనవి చేస్తున్నాను. This is out of order

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, తమరు మాట్లాడమంటే మాట్లాడ డానికి వీలులేదా ?

శ్రీ బి శ్రీరామమూర్తి (విజయనగరం) —మాట్లాడ మనడము అది ఎంత వరకు సరియైనది అవుతుంది. అది వారిని ఆలోచించమని కోరుతున్నాను

*Mr. Speaker* —The correct procedure is to bring into my notice that he has given notice of a breach of privilege motion if I am not taking it up today, well and good, otherwise, I will say, I have gone through it and I will take it up today or the day after The question is he has given notice, but the contents of it are that the Chief Minister has made some statment in a party meeting or something like that which amounts to a breach of privilege But even before that, copies of the Bill were already circulated on 24th Perhaps, he is not aware of that fact. I am bringing this to his notice. Let him consider it

శ్రీ బి శ్రీరామమూర్తి:— తమరు చెప్పిన తరువాత అసలు ఉపన్యాసము అవసరములేదు. అవసరము వుందని వారనుకొంటే మీరు allow చేశారోలేదో చూసు కొని చేయవచ్చు. ఉపన్యాసము continue చేయవద్దని మనవిచేస్తున్నాను

Mr. Speaker.- I am bringing one fact to his notice about which he may not be aware and while bringing it to his notice if he till insists then I will consider whether I should admit it or not.

శ్రీ ఎన్. ప్రసాదరావు.- ఈ బిల్లు ఏదైతే circulate చేశామని అంటున్నారో ఇవాళ పత్రికలలో వచ్చినది. ఇక్కడ అయితే మాకు తెలియదు. తీసుకొన్నాము అనుకోండి. లెజిస్లేచరు కాంగ్రెసుపార్టీ మీటింగులో చెప్పిన విషయాలు ఈబిల్లులో వున్న విషయాలు ఒకటే అవునో కాదో తెలియకుండా వుంది. ఈ బిల్లు ప్రకారము కొన్ని....

*Mr. Speaker* :—If I have understood the press reports correctly, they say the Chief Minister is understood to have stated something like that. It is not as though it is a statement made by the Chief Minister to the press people.

శ్రీ ఎన్. ప్రసాదరావు :— డక్కన్ క్రానికల్ లో ఇలా వుంది. "The Government proposes to revise the sales tax structure in order to raise Rs. 5 crores additionally to meet the plan outlay for 1966-67.

*Mr. Speaker*:—That information is based on the strength of the bill which has been circulated to the members.

*Sri N Prasada Rao*:—The press report continues "This was revealed at the Congress Legislature party meeting here this evening (i. e., the 24th evening.) Briefing newsmen, Mr. M. Anandam, Party Secretary said that details of the proposed revision would be announced

in the Assembly shortly అందువల్ల గవర్నమెంటే లెజిస్లేచరు కాంగ్రెసు పార్టీ మీటింగులో 24వ తేది సాయంకాలము announce చేసినట్లుగా.......

*Mr. Speaker*:—According to Deccan Chronicle, the hon. Member wants action to be taken against Mr Anandam. According to Express, he wants action to be taken against the Chief Minister.

శ్రీ ఎన్. ప్రసాదరావు :—మాకు వచ్చిన information ఇది. ఇది మాకు అయితే తెలియదు. ఒక వేళ తమరు చెప్పినట్లుగా అసెంబ్లీ సభ్యులందరికీ ముందుగానే అందించారనే presumption తో బయలుదేరినపుడు ఆ బిల్లులో 5 కోట్ల రూపాయలు అదనముగా పన్నులు వేస్తున్నారనే విషయము మాకు అయితే తెలియదు. కాంగ్రెసుపార్టీ సభ్యులకు మాత్రము తెలుసు. ఒకే శాసనసభలో ఒక శాసన సభ్యునికి ఒక విషయము తెలియడము, ఇంకొక సభ్యునికి తెలియకపోవడము అనేది నాకు అర్థము కావడము లేదు. అందువల్ల House లో వున్న ఒక సెక్షను privileged position లో వున్నది మరొక section ఆ position లో లేకుండా, information కూడ లేని పరిస్థితిలో వుంది. పత్రికలలో వచ్చిన వార్తల ప్రకారము ఇది అనుకోండి. అది కాదని అంటే మాకు అభ్యంతరము లేదు. "మేము ఈ రకముగా ప్రకటించ లేదు కాంగ్రెసుపార్టీ మీటింగులో అంటే ....."

*Mr Speaker*:—Breach of privilege is a very serious thing and if he is to make any allegation against a responsible man, whether it be Chief Minister or any other Minister or even any other member, he must have a definite statement of the person against whom he is making the allegation. There is no statement made by the Chief Minister to the press people, in the first instance. He has not issued any statement to the press whereas the press people say "it is understood" or something like that. If he has issued any statement to the press, even in that case, particularly because the bill copies were already circulated to the members, it does not amount to any breach of privilege. That is my opinion, as it is, unless he convinces me to the contrary. Let him consider about it. Tomorrow I will think about i.

## MESSAGE FROM THE COUNCIL

### re: THE ANDHRA PRADESH CIVIL SERVICES DISCIPLINARY PROCEEDINGS TRIBUNAL AMENDMENT BILL, 1965.

*Mr. Speaker*: I am to announce to the House that I have received the following message from the Chairman, Legislative Council, Andhra Pradesh:

"In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Civil Services Disciplinary Proceedings Tribunal Amendment Bill, 1965 (No. 25 of 1965) as passed and agreed to by the Legislative Council on 25th November, 1965, without any amendment and signed by me."

## ADJOURNMENT MOTION

### re. COMPULSORY LEVY OF PADDY AND PROCUREMENT

(Ruling from the Chair)

*Mr Speaker* : There are two adjournment motions given notice of by members regarding compulsory levy and procurement of paddy One signed by Sarvasri N. Prasad Rao, P Veekateswarlu, A. Rama chandra Reddy, V K Adinarayana Reddy and K Govinda Rao and the other one signed by Sarvasri G. Latchanna and P Rajagopala Naidu, seeking to adjourn the business of the House to discuss a matter of urgent public importance which has arisen as a result of the decision of the Government for procuring paddy from the cultivators in the State. Before considering the question of the admissibility of the said motions, the matter was called on 24th and two of the members who had given notice, namely, Sarvasri P Venkateswarlu and G. Latchanna, spoke of the necessity for admitting the motion on the ground that it was an important matter affecting several ryots in the State and as such should be given priority for discussion in the House. On behalf of the Government, the Chief Minister and the Minister for Irrigation and Agriculture, stated that in view ofthe scarcity condi-tions prevailing in the State due to drought conditions in most of the Districts in the State on account of failure of timely rains, the Govern ment in order to carry out its responsiblity of making available food-stuffs in deficit areas to avert serious consequences, have been put to the necessity of resorting to procurement of paddy and store it for the purpose of rushing supplies to areas wherever necessary

The two members who spoke in support of the motion did not choose to say anything regarding the admissibility of the motion as per the rules As the matter is not one coming under the purview of any of the conditions laid down under Rule 63 regarding admissibility of the motion and in view of the statements made by the Chief Minister and the Minister for Irrigation and Agriculture, I do not consider it as one which merits admission Moreover, members will have an opportunity of referring to this matter during discussion on drought conditions in the State which begins on 30th and lasts for three days. It is, therefore, disallowed

## PRIVILEGE MOTIONS

### re: ARREST AND RELEASE OF SRI A. RAMACHANDRA REDDY ON ALLEGED PERSONAL BOND

*Mr Speaker* : There are two notices of a privilege motion given by Sri Vavilala Gopalakrishnayya and Arutla Ramachandra Reddy. They are as follows :

Privilege Motion given notice of by Sri Vavilala Gopalakrishnayya : "In the police report read by the hon. Speaker, it was stated that Sri Arutla Ramachandra Reddy has been arrested and released on perso nal bond. But Sri Arutla Ramachandra Reddy has told that he has not

given a bond like that. This will amount to insulting the member and tenatmounts to breach of privilege Therefore, this may kindly be examined and the privileges of the members safeguarded "

Privilge Motion given notice of by Sri Arutla Ramachandra Reddy:
" A report has been communicated to the hon Speaker of the Legislative Assembly to the effect that I have been arrested and released on 25-8-1965 on personal bond, which the hon Speaker announced in the House on 18-11-1965 In fact, I along with few others have been arrested on 25-8-1965 by the D S P of Bhongir and the Circle Inspector of Police, Bhongir, and I was let off on the same day unconditionally and without any bond security from me. This being the case, the report of the police officials communicated to the hon Speaker is completely false, misleading and derogatory to my prestige and it constitutes a breach of privilege of the House Hence this notice "

Let me now first hear the Government version

*The Minister for Home (Sri Mir Ahmed Ali Khan):*—Sri A Ramachandra Reddy, M. L A is involved in a case of Criminal land tresspass etc. on the land in the possession of Sri Narsiah of Kolanpak village, Bhongir Taluk, Nalgonda district. This case relates to Cr No. 85/65 of Alair Police station, Nalgonda District. As such, Sri Arutla Ramachandra Reddy, M L A was arrested by the police on 25-8-1965. The same day i e 25-8-1965, Srimathi Arutla Kamala Devi, M L.A. informed the Inspector-General of Police over telephone that Sri Arutla Ramachandra Reddy, M.L A was unjusty arrested by the Police and requested the Inspector General of Police to release him and get an enquiry instituted into the matter The Inspector-General of Police immediately sent intimation to the Nalgonda Police to release Sri A. Ramachandra Reddy, M L.A. on his personal bond, in case his arrest was for alleged tresspass into a disputed land. Sri Arutla Ramachandra Reddy, M.L A. however, refused to sign the bail bond at the Alair Police Station. Deputy Superintendent of Police, Bhongir mistook the instructions of the Inspector-General of Police and thought that Sri Ramachandra Reddy, M.L.A should be released even without his executing the bond and, therefore, released him. The Superintendent of Police, Nalgonda sent a wireless message to the hon. Speaker stating that Sri A. Ramachandra Reddy, M L A. was arrested in Cr. No. 85/65 of Alair Police Station and released on his personal bond. The words " on his personal bond " were inadvertently included by the Superintendent of Police, Nalgonda. The Inspector-General of Police states that the mistake was unintentional and has sincerely regretted for it.

The Criminal case referred to above is charge-sheeted and is now sub judice.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-రిగ్రెట్ అన్నారు కాబట్టి నేను ప్రెస్‌చేయటం లేదు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి -బాడ్ ఇన్‌టెన్‌షన్‌లో చేయలేదు అన్నారు కనుక నేను దీనిని విత్‌డ్రా చేసుకొంటున్నాను.

*Mr. Speaker :* That is all right.

*Sri Tennenty Viswanatham* In such cases, I think, Sir, it will be better if the officer concerned could communicate with the Member.

*Mr. Speaker :* Oh yes ; that can be done.

## POINT OF INFORMATION

### *re :* CHEEKING OF ASSEMBLY HALL BY C I.D PEOPLE

*Mr. Speaker* · Yesterday, Sri Vanka Satyanarayana brought it to my notice that the C.I.D. people were searching the hall when some of them entered the hall. On enquiry, I learn that this thing has been going on from 1956 They are called Watch and Ward people. Two people are employed by the Lagislature Secretariat They are entirely under the control of the Secretary, Legislature They not only search the entire hall, but also the gallery This has been going on in Hyderabad and Madras also. They are entirely under the control of the Lagislature Secretariat. It is done more in the interests of ensuring that nothing untoward happens in the House Unsually before any member enters the House, this used to be done. Unfortunately, yesterday Mr. Satyanarayana seems to have come very early

*Sri Vanka Satyanarayana* · No, Sir, I came by the first bus

*Sri Vavilala Gopalakrishnayya* The C I.D. people might have come late.

*Mr. Speaker :* That is possible. (Laughter) That is also possible. This is what had happened.

*Sri Vanka Satyanarayana* . Are you aware of this practice previously ?

*Mr. Speaker* · No. It seems it is a common thing. They thought perhaps, it was not such an important thing to be brought to my notice.

*Sri Vavilala Gopalakrishnayya* . That means there are some police people working under the Legislature Secretariat.

*Mr. Speaker :* Two people are working in the Secretriat. It is not a police force. They might have taken the services of the two people from the Police Department. But here they don't do the police work. The salary is also paid by the Legislature Seceretaiat They are called Watch and Ward. There is lot of correspondence about it. There is a big file about it, I think, I need not read the whole thing.

*Sri Vavilala Gopalakrishnayya* It is better if you know the whole structure, Sir.

*Mr Speaker* · I am not aware of this They thought it is not such an important thing to be brought to my notice, but this has been going on It goes on every day. Every day, search is made entirely of the hall

*Sri Vanka Satyanarayana* Was the Chief Minister aware of it ?

*Mr Speaker* · If he had known about it, certainly he would have told the House yesterday itself That is what happened

*Sri Vavilala Gopalakrishnayya* · Does the Secretary know it ?

*Mr. Speaker* The Secretary knows about it We are paying their salary also and they are acting under our instructions

*Sri Vavilala Gopalakrishnayya* So, it is not the police , it is Watch and Ward.

*Mr Speaker* They are police personnel but in the employment of the Legislature Secretariat Their services have been lent to the Legislature Secretariat. This is going on from 1956

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అది ఎట్లాగ అవుతుంది ?

*Mr Speaker* ·—It is going on since 1956 I do not know The then Speaker, late Mr. Kaleswara Rao, might have agreed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, ఇది చాలా serious issue. ఇక్కడ వారు యీ Department క్రింద ఎలాగ వుంటారు ? యిది చాలా serious గా ఆలోచించండి.

*Mr. Speaker* :— That was agreed to. I do not know. It is not a new thing. It is not for the first time that they are doing it. It was there even previously. 56 లోనే యీ arrangement చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—1956 లో మనకు ఎందుకు.

మిస్టర్ స్పీకర్ :—1956 లో కాళేశ్వరరావుగారుచేశారు. I do not know. He might have agreed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—1956 లో రొక్కం లక్ష్మీనరసింహంగారు అయి వుండాలా ? 56 నవంబరులో యిక్కడకు వచ్చేశాము.

*Mr. Speaker* :—It is not a new thing క్రొత్తగా చేసింది ఏమీ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అయితే మాకు యిది క్రొత్త సంగతి అన్నమాట,

మిస్టర్ స్పీకర్ :— మీకు క్రొత్తదే. నాకు క్రొత్తే.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి (కమలాపూర్) :— అధ్యక్షా, ఇది safety measure అయినప్పుడు search చేయడంలో తప్పేమిటి?

*Mr Speaker*:—It is a precautionary measure.

*(Sri B. Sreeramamurthy in the Chair)*

## CALLING ATTENTION TO MATTERS OF PUBLIC IMPORTANCE

### *re* LIFT IRRIGATION SCHEMES IN TELANGANA AREA

శ్రీ ఎ రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి 184 స్కీములను పంపించినట్లు Last Budget session లో సమాధానం యిస్తూ చెప్పారు. తర్వాత revised schemes మొత్తం 109 తయారుచేసి పంపారు. ఈ స్కీములలో తెలంగాణాకు సంబంధించినవి 55, ఆంధ్రకు సంబంధించినవి 54 స్కీములు. ఈ 109 స్కీములలోనుంచి కేంద్ర ప్రభుత్వం 79 స్కీములు sanction చేసినట్లు తిరిగి పంపారు. Food Consultative Advisory Committee లో నేను member ను గనుక నాకు అనేకమైన కాగితాలు యిచ్చారు. ఇందులో Page 15 లో Central Government యీ 79 స్కీములు యే యే జిల్లాలలో ఎంత అమలు పరచాలో పేర్ల యుక్తముగా డబ్బు వివరాలతోసహా యిచ్చారు. ఇందులో 15 స్కీములు మాత్రమే తెలంగాణా స్కీములుగా చేర్చారు. Out of 55 schemes 15 schemes చేర్చారు ఆంధ్రకు సంబంధించినవి 32 చేర్చారు. ఈ ఆంధ్ర స్కీములకు 48 లక్షల 58 వేల 456 రూపాయలు కేటాయించబడగా తెలంగాణాయొక్క 11 schemes కు 11 లక్షల 69 వేలు మాత్రమే కేటాయించబడింది. అయితే యీ 15 స్కీములయినా చేపట్టుతారా అనేది అనుమానంగానే వున్నది. మొన్ననే మినిస్టర్‌గారితో మాట్లాడినప్పుడు జవాబు యిచ్చినారు. తెలంగాణాకు సంబంధించినంతవరకు feasible కావనో లేక అక్కడ electricity లేదనో కాక పోతే water లేదనో యింకా సారవంతమైన భూములు లేవనో లేకపోతే సాధ్యం కాదనో యీ ధోరణిలో మాట్లాడినారు మరి ఒక సంవత్సరంనుంచి సర్వేపార్టీవారు P W.D. Executive Engineer, Superintending Engineer, తరువాత Chief Engineer schemes తయారు చేసి పంపితే 79 స్కీములు Central Government sanction చేసి డబ్బు కేటాయించినప్పుడు యీ దశలో feasible కాదని చెప్పడం దీనికి [illegible] పెట్టే ప్రమాదం వున్నది. ఇదివరకు అనేకమార్లు రీజియనల్ కమిటీ [illegible] చేయడం జరిగింది. అప్పుడు వ్యవసాయ మంత్రిగావున్న బలరామిరెడ్డిగారు కేంద్రప్రభుత్వం sanction చేసిన దానిలోనుంచి తప్పని సరిగా నేను 1/8 వంతు తెలంగాణాకు కేటాయింపు జరుపుతామని హామీ యిచ్చారు. ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపాము. అందుకే యీ పరిస్థితులలో (ముఖ్యమంత్రిగారు బయటకు వెళ్లి పోయారు. తరువాత వ్యవసాయ మంత్రిగారుకూడా లేరు. లా మినిస్టరుగారు

represent చేస్తున్నారనుకుంటాను). నేను మాత్రం చాలా serious గా చెప్పుతున్నాను. దీనివి serious గా తీసుకొని అంతగా యీ తెలంగాణా స్కీముల మార్పుచేయవలసి వస్తే కొద్దోగొప్పో మార్పులుచేసి కేటాయించిన డబ్బును పూర్తిగా వినియోగించి యీ స్కీములు తొందరలోనే పూర్తిచేస్తారని ఆశిస్తున్నాను దీనిలో నల్లగొండ జిల్లాకు సంబంధించినది 14 ఉన్నాయి ఇందులో sanction 5. వాటిపేర్లుకూడా యిచ్చారు. Superintending Engineer, Chief Engineer మాజిల్లాకు వచ్చినప్పుడువారి సమక్షంలో నేను, M.L A. s అంతా ఏది ఆచరణయోగ్యమో ఏది కాదో అంతా నిర్ణయించుకుని చేసినస్కీములు. యివి అధికాహారోత్పత్తికి తోడ్పడేటటువంటి స్కీములు ఈ స్కీము పూర్తిచేస్తే ఒక crop కాదు. 3 crops ను పండించి మేము చూపిస్తాము. కేవలము 60/70 వేలు రూపాయలు ఖర్చుపెట్టినంత మాత్రం చేతనే double crops పండించడానికి అవకాశం వుంది అంతేగాని ప్రభుత్వం ఏదో గ్రుడ్డిగా వీటిని తోసివేయరాదని నేను మనవిచేస్తున్నాను. Executive Engineer, Chief Engineer ఆఫీసర్లను అదరగొట్టుతున్నారు. వారు తయారుచేసి పంపిన 300 స్కీములు అమలుకు సాధ్యమయి రిజల్టు లేకపోతే They will be suspended Explanations will be taken from them అని యీ విధంగా బెదరగొట్టుతున్నారు. ఈ విధంగా ఆఫీసర్లను బెదరగొట్టే ధోరణిని వదలుకొని Central Government sanction చేసిన మొత్తం స్కీములను ఆంధ్ర తెలంగాణాలలో సద్వినియోగపరచి అధికాహారోత్పత్తికి తోడ్పడేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ ముగిస్తున్నాను.

*Sri P V Narasimha Rao*—Originally a list of 184 lift irrigation schemes on rivers and streams and drains was sent to the Government of India The Government of India stated that the schemes should satisfy the criteria that the cost per acre should not exceed Rs 300 per acre and that the running expenses should not exceed Rs 406 per acre With reference to these guide lines a list of 109 schemes were sent to the Government of India

Out of the 109 schemes, the Government of India have approved only 79 schemes to be taken up under this programme. Of these 79 schemes, 42 schemes relate to Andhra region costing Rs 57 00 lakhs and 37 schemes to the Telangana region costing Rs 29 221 lakhs. In view of the fact that the production of foodgrains is an urgent necessity and with a view to commission as many of these 79 schemes as possible by June 1966, the Government reviewed these 79 schemes with reference to the proximity of power lines and the assured availability of water during the crop season, and decided to put on ground immediately 39 schemes at a total estimated cost of Rs 50 79 lakhs. Out of these 39 schemes, 24 schemes relate to the Andhra area and the rest of 15 schemes relate to the Telangana region. The total estimated cost of the schemes in Andhra and Telangana regions is Rs 39 09 lakhs and Rs. 11.69 lakhs respectively. For the rest of the 40 schemes, the Chief Engineer has been directed by Government to instruct the Superintending Engineers to inspect the sites personally and send ...

report within a fortnight, regarding the availability of water, the nearness of the power lines etc As soon the data are received, the schemes will be reviewed for being put on ground. In view of the above, it is not correct to say that only 2 schemes out of 55 schemes relating to the Telangana area have been taken up by the Government

### *re* :—ARREARS PAYABLE TO THE CANE-GROWERS BY THE CHALLAPALLI SUGARS LTD.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఇప్పుడు యీ Challapalli Sugar Factories అనేది మన మంత్రిగారికి సంబంధించిన ఫ్యాక్టరీ. అక్కడ చెఱకు supply చేసినటువంటి రైతులకు 14 రోజులు లోపల డబ్బు చెల్లించాలనేటటువంటి చట్టము ఉన్నది. 1964-65 లో రైతులు యిచ్చినటువంటి చెఱకుకు, సంవత్సరం గడిచిపోయినా కూడా చెల్లించకుండా బకాయీపడిన డబ్బు 25 లక్షల రూపాయలు ఈ డబ్బును వారు యివ్వకపోతే Revenue Recovery Act క్రింద దానిని వసూలుచేసి వడ్డీతో సహా రైతులకు చెల్లించడానికి ప్రభుత్వానికి అధికారం ఉన్నది. ఒకసారి Revenue Board యీ రకంగా చెల్లించాలని చెప్పినప్పటికీ stay తెచ్చుకోడానికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది.తరువాత కలెక్టరుకు Cane Commission హెచ్చరిక చేసి, revenue recoveries చేయమని instructions యిచ్చినప్పటికీ యింతవరకూ ఏమీచర్య తీసుకోలేదు. మళ్ళీ కొత్త సీజను వచ్చింది ఆ ఫాక్టరీ యజమానులు 25 లక్షల రూపాయాలు దగ్గర పెట్టుకున్నందున, ప్రతి నెలకు 25 వేల రూపాయలు వడ్డీ వాళ్ళకు ఆదా వస్తోంది. రైతులకు 25 వేలు నష్టం. మళ్లీ ఈ సీజనులో పాత బకాయిలు యిచ్చి, ఈ సంవత్సరం డబ్బు ఆపి, నెలకు 25 వేల రూపాయలు ఆదా సంపాందించుకునేటటువంటి ప్రయత్నం చేస్తూవుండి ఈ cane growers చట్టాన్ని అమలుజరపడానికి ప్రభుత్వం ప్రత్యేకమైనశ్రద్ధ ఎందుకు వహించడం లేదు అనేది మొదటిది. రెండవది 1963-64 సంవత్సరపు Purchase Tax ఏడులక్షల రూపాయలు బాకీ ఉన్నారు. Revenue Board demand చేయవలసి వుంది, ఒకసారి చేశారు. Stay తీసుకువెళ్లి అది కట్టకుండా ఆపి, యిక్కడ ప్రభుత్వంలో వున్న అధికార వర్గాలలో Revenue Board మీద pressure తీసుకువచ్చి ఆ ఏడులక్షల రూపాయల purchase tax యివ్వడానికి నిరాకరించారు. 1964-65లో Sugar Cane Development Council కు 47వేల రూపాయలు ఫ్యాక్టరీవంతు contribution క్రింద బాకీవున్నారు. అదీ యివ్వలేదు. ఇవ్వకపోగా ఈ సంవత్సరం ఈ Development Council ను అధికారవర్గం వారితోను మంత్రిగారికి సంబంధించినటువంటివారితోనూ నింపేశారు.

తరువాత registered cane growers నుంచి చెరకు తీసుకోవాలని చెప్పి regulations వున్నప్పటికీ కూడా వాళ్ళ దగ్గర నుంచి తీసుకోకుండా తమకు యిష్టమైన వారి దగ్గర నుంచి తీసుకుంటూంటే prosecution ఎందుకు తీసుకోకూడదని చెప్పి Cane Commission దగ్గర నుంచి show cause నోటీసులు పంపించినవి కూడా వున్నాయి.

అది correct కాలేదు, మళ్ళీ ఆ లిష్టు ప్రకారమే ఎవరో తమకు యిష్టం అయిన వారి దగ్గర నుంచి తీసుకునే పద్ధతిలో తప్పితే ఆ Sugar Cane growers లో Registered Cane growers దగ్గర నుంచి తీసుకునే పద్ధతి ఇంత వరకూ అమలు జరగలేదు 1964-65 సీజనులో యిదివరకటికంటె సీజనుకంటె కూడా 10 రోజులు అదనంగా ఫ్యాక్టరీ ఆడింది Recovery basis మీద సొమ్ము చెల్లిస్తాము కాని మిగతాది చెల్లించమని అంటున్నారు దీనివల్ల టన్నుకు 11 రూపాయలు నుంచి 23 రూపాయలు యిస్తున్నారు. కాని రసీదు మాత్రం రు 56 60 న పై లకు తీసుకుంటున్నారు ఈ రకంగా అలాంటి ఫ్రాడ్ కూడా అక్కడ జరుగుతున్నప్పుడు, యిదంతా ప్రయివేటు ఎకౌంటు క్రింద జమ కట్టుకుంటున్నప్పుడు, ఎకౌంట్సు లేకుండా జరిగే పద్ధతిలో ఫ్యాక్టరీలో జరుగుతున్నాయి. ఈ facts అన్నీ కూడా ప్రభుత్వానికి తెలుసు. ఇదంతా ప్రభుత్వ దృష్టికి అనేక పద్ధతుల్లో వస్తున్నాయి Departmental actions కొన్ని వున్నాయి, మళ్ళీ స్టేలు తెస్తున్నారు కనీసం ప్రభుత్వం యొక్క డబ్బుగాని, Cane growers యొక్క డబ్బు కాని Development Council యొక్క డబ్బు కాని ఎకౌంట్లు తప్పు వ్రాసి, రసీదులు ఎక్కువ తీసుకునే డబ్బు తక్కువ యిచ్చే పద్ధతిలో ఫ్రాడ్ జరుగుతున్నా, ప్రభుత్వం దానిమీద ఎందుకు చర్యతీసుకోవడం లేదు? ఇది ఒక క్యాబినెట్ మంత్రిగారికి సంబంధించిన ఫ్యాక్టరీ, అది కూడా దృష్టిలో పెట్టుకొని ఇదియిలా ఎందుకు జరుగుతోంది అనేది ప్రభుత్వం explain చేసి, దానిమీద తక్షణం చర్య తీసుకోవాలి 12% వడ్డీతో సహా వాళ్ళ పాత బకాయిలు చెల్లించి, మళ్ళీ సీజను ప్రారంభం అయింది కనుక గత బకాయిలు చెల్లించి, ఈ సంవత్సరం డబ్బుకూడా చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అని అడుగుతున్నారు.

*Sri P V Narasimha Rao* Messrs Challapalli Sugars Limited, Challapalli, started crushing for 1964-65 season on the 23rd of November 1964 and closed on the 11th of June 1965 During this period, a total quantity of 1,63,357 4 tons of cane was crushed , and out of this, the quantity purchased from cane-growers is 1,41,734.73 tons and the balance of 21,633 tons represents the quantity of cane grown from the factory's own farm The total value of 1,41,734 tons of cane purchased from the cane growers is Rs 75,96,981 at the rate of Rs. 53.6 per ton. Out of this an amount of Rs 22,17,753 or 28.7 per cent of the total amount of the cane price is yet to be paid to the cane suppliers till 15-11-1965. The factory management was addressed from time to time ever since March 1965 stressing the need for payment of cane price due to cane growers and finally on 25th June 1965 after 15 days of the closure of the crushing season a registered notice was given to arrange expeditious payment of arrears of cane price, failing which necessary action will be taken in accordance with the provisions of the Andhra Pradesh Sugar Cane Regulation of Supply and Purchase Act 1961. As there was no response, another notice was issued on the 12th August 1965 and for this also there is no reply As per sub-section (2) of Section 16 of the Andhra Pradesh Sugar Cane (Regulation of Supply and Purchase) Act of 1961, the occupier of a sugar factory has to pay the price

of sugar cane purchased by them within 14 days from the date of supply of cane and if the management fails to pay the price he shall, in addition to the said price being recovered from him as arrears of land revenue, be liable to the penalty provided for under clause (*b*) of sub-section (4) of Section 3 of the Essential Commodities Act as if he had contravened the direction issued under that clause As the management had violated sub-section (2) of Section 19 of the Andhra Pradesh Sugar Cane (Regulation of Supply and Purchase) Act, 1961 as contemplated under sub-section (3) of Section 19 of the said Act, the matter was reported to the District Collector, Krishna District, by the Director of Agriculture to recover the amount due to cane suppliers by Messrs Challapalli Sugars Limited and intimate the fact to this office The Collector was reminded on 6-9-1965 and 10-9-1965 to report the action taken and he has informed in his letter that instructions have been issued to the Tahsildar, Divi Taluk, to recover the amount under Section 19 (3) of the Andhra Pradesh Sugar Cane (Regulation of Supply and Purchase) Act 1961

In the meanwhile Government have issued instructions in their telegram dated 20th October 1965 to the District Collector, Krishna, to allow the Challapalli Sugars to clear off the arrears of cane price due to the cane-growers before the ensuing crushing season starts. The factory management commenced crushing on 19-11-1965 for 1965-66 crushing season and therefore the management was already requested in his office letter to clear off the arrears to be paid to the cane growers as ordered by Government

శ్రీ వి విశ్వేశ్వరరావు:— అధ్యక్షా ! 14 రోజులలో యివ్వకపోతే action తీసుకోమని చట్టం స్పష్టంగా చెబుతోంది 19(3) క్రింద ఆయన చట్టాన్ని violate చేసినట్టుకూడా కలెక్టరు తెలియచేశారు మళ్ళీ గవర్నమెంటు అక్టోబరు నెలలో wire ద్వారా 'before crushing season' యివ్వమని ఎందుకు interfere అయింది? Government interfere అవడానికి చట్టంలో వున్న provision ఏమిటి ? కలెక్టరు గారికి 19(3) క్రిందవున్న అధికారాన్ని over-ride చేసే అధికారం ప్రభుత్వానికి చట్టంలో ఎక్కడ వుంది ? ఏ point క్రింద యిచ్చారో తెలియచేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:— అధ్యక్షా ! Act క్రింద గనుక recovery చేయాలంటే చాలాకాలం పట్టవచ్చు ఈ లోపుగా ఏమైనా representation జరిగి. [illegible] వెంటనే pay చేస్తాం. మీరు తీసుకొని మాకు crushing కు permission [illegible]' అని చెప్తున్నారేమో—ఆ వివరాలు నా దగ్గర లేవు. కాని [illegible] తీసుకోమని అప్పుడు చెప్పడం జరిగింది. ఆ తరువాత ఆ డబ్బును కట్టు తనే ఉద్దేశ్యంతో, telegram యిచ్చివుంటారని నేను అనుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఈ recoveries క్రింద కావలసినన్ని properties ఉన్నాయి. అందులో మీకేమీ సందేహం అక్కరలేదు. ఈ Recovery Act క్రింద Collector proceed అవుతూంటే, ఆ 25 లక్షల డబ్బు తీసుకుపోయి

మద్రాసులో వ్యాపారంలోనూ, పెద్దపెద్ద industries లోనూ పెట్టుకుంటూ రైతులను యిక్కడ యిబ్బందిపెడుతూవుంటే, మార్చినుండి మీరు proceedings ప్రారంభించి, రెండుసార్లు రిప్లయి యివ్వకుండా దాటేసి, చివరకు మళ్ళీ September లో proceedings అన్నీ యివ్వమనిచెప్పి, పోయి action తీసుకున్నప్పుడుకూడా ప్రభుత్వం మళ్ళీ పోయి intervene అయ్యేటటువంటి పని, రైతులకు యిబ్బందులు కలిగించి, యజమానులకు మేలు కలిగించేటటువంటి పద్ధతిలో ఎందుకు చేస్తున్నారు? మళ్ళీ crushing season వచ్చింది. రైతులు ఏమి పెట్టుబడిపెట్టి వ్యవసాయం చెయ్యగల రని ప్రభుత్వం అనుకుంటోంది?

శ్రీ వి. విశ్వేశ్వరరావు.—19 వ తేదీన crushing season ప్రారంభం అయింది Before the crushing season యివ్వమని instructions ఎందుచేత యివ్వలేదు?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—దీనియొక్క importance ను గురించి నేను మీకు చెప్పనక్కరలేదు. గవర్నమెంటులో వాళ్ళకు influence అవీ వున్నాయి. దీనికి reply చెప్పేటప్పుడు ఈ points clear చేయకపోతే ఎట్లా? మీరు అసలు ఎందుకు stay యిచ్చారు? అక్కడ involve అయివుండగా does it not reflect upon the Government and the Cabinet?

మిస్టర్ చైర్మన్ —వారు statement యిచ్చారు. ఇంకా ఏమైనా సందేహాలు వుండవచ్చు. ఆ portfolio చార్జిలో ఉన్నటువంటి మంత్రిగారుకాదు గనుక ఇవన్నీ complete గా answer చెయ్యడం వారికి సాధ్యంకాకపోవచ్చు. If you have any points, you can take it up to the Minister later separately.

శ్రీ వి. విశ్వేశ్వరరావు.—వారు యిచ్చిన statement లోంచే రెండు పాయింట్లు true అవుతున్నాయి ఆ statement అలా కాకుండా యింకోవిధంగా ఉండివుంటే మేమా పాయింటు raise చేసి వుండేవాళ్ళంకాదు. మంత్రిగారు చెప్పిన statement లో—ఆయన section ను violate చేశారు. Section ప్రకారం ఇవ్వ లేదు. వసూలుచేయమని Collector ను పంపించారు. Collector remainders యిచ్చారు. రెండు reminders యిచ్చిన తరువాత Tahsildar గారు proceed అవుతున్నారని చెప్పారు Season commence అయిన తరువాత డబ్బు యిస్తా మన్నారు. The season had commenced already. Has he paid the money to the ryots according to his version?

*Sri P. V. Narasimha Rao*:—I am not dealing with the subject. From the record that is sent to me, it appears that the telegram was sent on the express understanding that the money should be paid before the present crushing season begins. That is a good arrangement. I do not know whether money has been actually paid by 19th

November That is one point on which material before me is silent. If the hon Member wants, I can get this particular point clarified and let him know

re UNEMPLOYMENT IN THE AZAMJAHI MILLS, WARANGAL

శ్రీ బి.హెచ్. నాగభూషణరావు (వరంగల్) —అధ్యక్షా: దాదాపు 3 నెలల నుంచి వరంగల్ అజంజాహి మిల్లులో దాదాపు 500 మంది కార్మికులకు lay off ఇస్తున్నారు. దాదాపు 150 looms ను పనిచేయకుండా చేయడం 8,000 spindles ను కూడా పని చేయకుండా చేయడం, దానివల్ల un-employment position పెరిగిపోతున్నది. Production ఎక్కువ కావాలని చెప్పి, లేదా ఒక సంవత్సరంనుంచి labour ను force చేసి Sundays కూడా పనిచేయించుకున్నారు ఇప్పుడు యీ emergency రోజుల్లో production తక్కువచేసి un-employment ను ఎక్కువ చేయడానికి ఇది ఒక మార్గం కనిపెట్టారు. Management policy అర్థంకావడంలేదు దాదాపు 500 మంది కార్మికులు పని లేక యిబ్బందిపడుతున్నారు ఇటువంటి పరిస్థితులలో ఎట్లా అయితే అహమ్మదాబాదు, బొంబాయి యితర ప్రాంతాలలో గవర్నమెంటు చర్య తీసుకుని కార్మికులకు పని కలుగజేసి మిల్లు సంపూర్ణంగా నడిచేటట్లు చేస్తున్నట్టు అదే ధోరణిలో మన గవర్నమెంటు ఇప్పటివరకు ఏమి చర్య తీసుకుంటున్నట్టు కనబడడం లేదు. అదీ గాకుండా 25 లక్షల రూపాయలు మన ప్రభుత్వం ఆ మిల్లుకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంత సహాయం చేసినప్పటికి management వారు కార్మికులకు ఇటువంటి ఇబ్బంది కలుగజేస్తూ యీ emergency రోజుల్లో production ను దెబ్బ తీస్తున్నారు. ఈ production keep up చేసి unemployment దూరం చేయడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకుంటున్నదో అర్థం కావడం లేదు. కార్మికులలో వున్న ఈ ఆందోళన రోజు రోజుకు పెరిగిపోతున్నది ఈ పరిస్థితులలో మరల వాళ్ళందరకూ పని కల్పించి వాళ్ళకు సరియైన జీతాలు యిచ్చేట్లుగా ప్రభుత్వం ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను అందులోను వీరిలో చాలా మంది 7, 8 సంవత్సరాలు పనిచేస్తున్నవాళ్ళు, అటువంటి వాళ్ళను ఈ రోజున పని నుంచి తొలగించి, ఏదో మార్కెట్టులో బట్ట అమ్ముడుపోవడం లేదు అందువల్ల కొద్ది రోజులకోసం యిది జరుగుతుంది అని చెప్పడం అనేది సమంజసంగా కనిపించడం లేదు. ఒక వేళ మార్కెట్టులో బట్ట అమ్ముడుకాకపోయినట్లయితే ప్రభుత్వం ఆ బట్టను యింకో రూపంగా stock చేసి, ఆ యజమానులకు ఏదైనా డబ్బు అవసరం వుంటే యిప్పించి, ఆ factory full గా పని చేసేటట్లు చేసి తిరిగి ఈ 500 మంది కార్మికులకు పని కల్పించే పద్ధతిలో యేర్పాటు చేయాలని చెప్పి మనవిచేస్తున్నాను. మంత్రిగారు దానికి సరియైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. మోహనరావు :—వారు చెప్పిన దాంట్లో 500 మంది permanent workers గురించే చెప్పారు Permanent workers కాకుండా substitute, temporary substitute మొత్తం కలిసి దాదాపు 1500 మంది వుంటారు. వాళ్ళ మీద ఆధారపడే వాళ్ళ families సంఖ్య సుమారు 4500 మంది నిరుద్యోగానికి బలి

అయ్యే ప్రమాదంలో వున్నారు Lay off అనేటటువంటిది తాత్కాలికంగా కొద్ది రోజులే అంటే అర్థం చేసుకోవచ్చు కాని ఆ lay off అనేటువంటిది ఎంతవరకు వెడుతోంది అంటే అక్కడ machines విప్పివేసి ఆ మిల్లు ఏమి అవుతోంది అన్న ఆందోళనకరంగా వున్న స్థితిలో వున్నది. మరి ప్రభుత్వంయొక్క యాజమాన్యం అందులోవున్న ఈ స్థితిలో ఉత్పత్తి బాగా పెంచాలనేటటువంటి దానికి ప్రధాన మంత్రిగారు "Jai Jawan", "Jai Kisan" అనేటటువంటి slogan కాకుండా హైదరాబాదులో మన Labour Minister గారు "Jai Mazdoor" అనేటటువంటి మూడవ slogan కూడా యిచ్చారు. మరి 'Jai Mazdoor' అనే పరిస్థితి దుస్థితికి దారి తీస్తున్నటువంటి ఈ స్థితిలో మన మంత్రిగారు చాలా సానుభూతితో ఆలోచన చేసి అది జరుగకుండా వెంటనే మిల్లు run అయ్యేట్లుగా వాళ్ళకు ఉద్యోగాలు కల్పించే స్థితి చూడవలసిన అవసరం వున్నదని నేను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

*Sri B V Gurumurthy* The members allege in their notice that the management of Azamjahi Mills Ltd, Warangal stopped working about 150 looms and 10,000 spindles per each shift every day thereby creating unemployment to 500 labourers

The members are already aware that the Textile Industry in the country is facing a crisis and quite a number of mills even in big textile centres have been constrained to either fully or partially cut down production and keep their mills partly or fully stopped The management of the Azam Jahi Mills has been finding it extremely difficult to keep the mills working as it should under normal conditions, owing to very difficult trading conditions, huge accumulation of stocks and acute shortage of orders for cloth and yarn for the past few months

The position from the beginning of November, 1965 is that where a permanent workman is absent no substitute workman is appointed in his place and consequently the machine remains idle The management does not contemplate laying off the permanent workmen. There is no question of stopping any machines where the permanent workmen are present

The mill has an installed capacity of 36,136 spindles and 745 looms. There are 3,818 permanent workers and 1,148 substitute workers In October, in the absence of permanent workers, 660 substitute workers in three shifts have been engaged, whereas in the last three weeks of November 499 substitute workers have been engaged The average short employment of the substitute workers in the month of November has been 161

In October, 1965 the average number of spindles that worked per day was 33,800 and the average number of looms worked was 708. The average number of spindles worked in the month of November is 27,000 and the looms 600 This is consequential to the absenteeism of permanent workers and short employment of substitute workers in their place wherever possible.

Any workman eligible for compensation under law is duly paid. I understand that some of the permanent workers are refusing to takeup alternative employments alleging that the work given to them is not on the regular machine on which they are accustomed to work. However, the situation is being closely watched.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు :— ఈ అజంజాహీ మిల్లు వాళ్ళు ఆంధ్రప్రదేశ్‌లో stocks release చేయకుండా ఎక్కడికో పంపిస్తున్నారు. ఆ agent కూడా శ్రద్ధ తీసుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆ stocks అమ్ముడుపోయే పరిస్థితి వున్నప్పుడు management కు ఏదైనా advise యిచ్చి ఆ stocks ను అమ్ముడుపోయేటట్లు సలహా యిచ్చినట్లయితే unemployment కొంతవరకు పోతుంది. దానిమీద మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి :— మన రాష్ట్రంలో వుండేటటువంటి మిల్లు బట్టలు రాష్ట్రంలో ఉపయోగకరంగా వుండేటట్లుగా పరిస్థితులు వుంటే వాటిని యివ్వకుండా ఎక్కడికో పంపాలని ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఎప్పుడు కూడా వుండదు. అందరికి తెలుసు అధ్యక్షా! రాజస్థాన్, పంజాబులో ఎవరు అయితే ఈ medium count cloth తీసుకుంటున్నారో అక్కడ పరిస్థితులు చక్కగా లేనందువల్ల వారు తీసుకోలేదు. రాష్ట్రంవరకు ఈ category ఎక్కడ అయితే ఉపయోగించడానికి వీలు వున్నదో N. C. C గాని, A. C. C గాని వాటి అన్నింటికి యిది పెట్టమన్నారు. Police ది మాత్రం వేరే చెప్పారు. వేరే organisations మన institute బట్ట తీసుకునేటువంటి departments ఏమి అయితే వున్నాయో వీలైనంతవరకూ అజంజాహీ మిల్లుల production ఉపయోగించాలనేటువంటి ఒక policy ప్రభుత్వానికి వున్నది అధ్యక్షా! దానిని నిర్లక్ష్యంగా చూడటంలేదు. వీలైనంతవరకూ దాన్ని State లో consume చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నది అధ్యక్షా!

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENTS TO THE ANDHRA PRADESH SUGARCANE (REGULATION OF SUPPLY AND PURCHASE), RULES, 1961.

*Sri P V Narasimha Rao*:—Sir, On behalf of the Minister for Irrigation and Agriculture, I beg to lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Rules, 1961 made in exercise of the powers conferred by sub-sections (1) and (2) of section 28 of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Act, 1961 and published at pages [illegible]-232 of the Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette, dated the 2nd September, 1965

### RULES MADE UNDER SECTION 69 (1) OF THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS ACT, 1959.

*The Minister for Co-operation (Sri T. Ramaswamy)*:—Sir, On behalf of the Minister for Panchayati Raj, I beg to lay on the Table under sub-

section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of each of the following notifications with which certain Rules made under sub-Section (1) of Section 69 of the Act have been published in the Gazette –

| Reference to the G O, and date with which notifications have been published in the Gazette. | Reference to the Gazette and date. |
|---|---|
| 1. G. O. Ms. No. 812 Panchayati Raj (Samithi III) Department dated the 14th July, 1965 | Page III of the Andhra Pradesh Gazette Part VII No 30, dated 19-8-1965 |
| 2. G O Ms. No 974 Panchayati Raj (Samithi-III) Department, dated 7-8-1965, | Page 7 of the Rules Supplement to part VII of the Andhra Pradesh Gazette No. 23 dated 26-8-1965 |
| 3. G O. Ms No 1032 Panchayati Raj (Samithi-III) Department dated 29-9-1965 | Page 1 to 5 of the Rules Supplement to part VII of the Andhra Pradesh Gazette No. 26 dt. 28-10-65 |
| 4. G. O Ms No. 1033 Panchayati Raj (Samithi-III) Department dated 29-9-1965 | Page 11 to 13 of the Rules Supplement to part VII of the Andhra Pradesh Gazette No. 29 dated 4-11-1965 |
| 5. G O. Ms No 1049 Panchyati Raj (Samithi-III) Department dated 9-10-1965 | Page 5 of the Rules Supplement to part VII of the Andhra Pradesh Gazette No. 26 dated 28-10-1965 |
| 6. G. O. Ms. No. 1074 Panchayati Raj (Samithi-III) Department dated 18-10-1965 | Page 14 of the Rules Supplement to part VII of the Andhra Pradesh Gazette No. 26 dated 4-11-1965. |

*Mr. Chairman*. Papers laid on the Table.

## NON-OFFICIAL BUSINESS-BILLS

### THE ANDHRA PRADESH STUDENTS AND UNEMPLOYED (REMOVAL OF DISABILITIES), BILL, 1965.

*Sri A Sarveswar Rao* :—I beg to move:

"That the Andhra Pradesh Students and Unemployed (Removal of Disabilities) Bill, 1965, be read a first time"

*Mr. Chairman* :—Motion moved.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు — ప్రథమ పఠనాన్ని move చేస్తూ కొన్ని విషయాలు మీద్వారా తెలియజేయదలచుకొన్నాను ఈ బిల్లుయొక్క లక్ష్యాలు, ఉద్దేశాలు క్లుప్తంగా చెప్పబడినవి. జాగ్రత్తగా ఆలోచిస్తే, యెవరికీ యెట్టి ఆక్షేపణ లుండవు. విద్యార్థులుగాని, ఉద్యోగాలకొరకు దరకాస్తు చేసుకొనువారుగాని యిప్పుడు వున్నటువంటి అలవాట్లవల్ల, నియమాలవల్ల చాలా యిబ్బంది పడవలసి వస్తున్నది. పట్టణముల సంగతి ఎలా వున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలవారు యీ నియమాలు పాటించుటలో చాలా శ్రమపడుతున్నారు. డబ్బు వృధా అవుతున్నది. ఈ పద్ధతి యింగ్లీషువారి పాలననుండి వచ్చినది వారు కావలసినవారి కొరకు యీ పద్ధతి ప్రవేశ పెట్టారు. వారికి నచ్చినవారికి conduct certificates యివ్వడం జరుగుతుండేది ఆనాటి పద్ధతులు నేటివరకు పరిశీలన చేయకపోవడంవల్ల యిబ్బందులు మిగిలిపోయినవి. విద్యార్థులు college లో గాని స్కూలులోగాని చేరదలచుకొన్నప్పుడు, అతను పూర్వం చదివిన స్కూలునుండి తీసుకువచ్చిన conduct certificates, marks లేక యితర యోగ్యతా పత్రాలను అన్నింటిని ముందుగా copy చేయించి తరువాత అసలుకు సరియైన నకలు అని ఒక Gazetted Officer చే సంతకంపెట్టి పంపించవలసి వస్తున్నది. ప్రవేశానికి వెళ్ళినప్పుడు original certificates తీసుకు వెళ్ళాలి. వాటిపై ఆధారపడి ప్రవేశం యివ్వడం జరుగుతున్నది. కాని యీ attestation copies వల్ల ప్రవేశం లభ్యమగుటలేదు. ఇలా చేయడంవల్ల officers చుట్టూ వీరు ప్రదక్షిణాలు చేయడమే కాకుండా, officers కు కూడా కొంత శ్రమ కలుగుతుంది. ఈ పద్ధతి అవుసరమయినచో చేయవచ్చు కాని యిది అలా కనిపించటంలేదు. గ్రామీణ ప్రాంతాలవారు యీ officers యొక్క సంతకములకొరకు పడునటువంటి యిబ్బందులు తెలియనివికావు. నిరుద్యోగం యెలా ప్రబలంగా వున్నదో అందరికీ తెలుసు. ప్రభుత్వం లేక private undertaking లో కానివ్వండి ఉద్యోగాల కొరకు పత్రికలలో advertisement వస్తున్నా ప్రతి రోజూ. ఈ రోజులలో జీవితం చాలా కష్టంగా వుంది. కనుక 10 రాళ్లు విసిరితే, ఒకటయినా తగులదా అన్నట్లు ఆశ, ఆదుర్దాలతో అన్ని చోట్లకు దరఖాస్తు చేస్తున్నారు. వారిదగ్గర కనీసం 6, 7 certificates వుంటున్నాయి. ఉద్యోగం వస్తుందా రాదా అనేది వేరే విషయం. కాని ముందుగానే యీ నియమాలన్నీ పాటించవలసి వస్తున్నది. Interview కు వెళ్లినపుడు originals తప్పక తీసుకువెళ్ళవలసి వస్తున్నది. Upto the mark వుంటే ఉద్యోగం యిస్తున్నారు. మనం యిచ్చిన certificates వల్లగాని, Gazetted officer యిచ్చిన certificates వల్లగాని ఉద్యోగం యివ్వడం జరుగుటలేదు. ఈ యిబ్బందులన్నీ దృష్టిలో పెట్టుకుని విద్యార్థి లోకానికిగాని, నిరుద్యోగ లోకానికిగాని సానుభూతితో తొలగిస్తుంటవి చెప్పక తప్పదు అలా చూడాలని, యీ పాత అలవాట్లవల్ల ప్రయోజనం లేదని సానుభూతిని ప్రకటిస్తూ ప్రథమ పఠనానికి అభ్యర్థిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — ఈ బిల్లు తీసుకొని రావడంలో ఉద్దేశమేమంటే యిందులోని యిబ్బందులను తగ్గించాలని. Attestation కొరకు విద్యార్థులు చుట్టూ తిరగడంతో వారి జీవితం పగిలిపోతున్నది. వారు మనదగ్గరకు వస్తే,

మాకు తెలియదుకదా, ఎలా సంతకం చేయమంటారు అనడం జరుగుతున్నది. Attestation కొరకు రూపాయి stamp కావాలని అంటున్నారు. మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాము రద్దుచేయడం జరిగింది. ఇప్పటికీ కొన్నిచోట్ల జరుగుతున్నది. నేను ఆ పద్ధతి ఇదివరకే రద్దుచేశాను. Assembly ప్రకటన చేస్తే ఉపయోగపడు తుందని అనుకొన్నాను. Officers యిప్పటికీ insist చేస్తున్నారు. Press communique యిస్తే విద్యార్థులందరికీ తెలుస్తుంది ఉద్యోగాలిచ్చేది attested copies పై ఆధారపడి కాదు. Final stage లో originals తీసుకొంటున్నారు. ఈ యిబ్బంది పోగొట్టినట్లయితే, వారిపై దయదలచిన వారమవుతాము. నా దగరకు 20, 30 మైళ్ళ దూరంనుండి వస్తున్నారు. తీరా వారు వచ్చేప్పటికీ లేకపోతే officers దగ్గరకు పోవలసి వస్తున్నది. వారు యిబ్బందులకు గురికావలసి వస్తున్నది. ఇందులో యెవరికీ interest లేదు. డబ్బు వచ్చేదిలేదు. ఎందుకు చేయాలనే అభ్యంతరం చెబుతున్నారు. కొన్ని Offices లో జవానుకు 4 అణాలు, Officer కు 8 అణాలు యివ్వాలి. ఇది ఖండించడానికి కాదునేను చెప్పేది. Information కొరకు మాత్రమే చెబుతున్నాను. ఈ పద్ధతి కనుక అమలు చేస్తే బాగుంటుంది కనుక దీనిని బలపరచుచున్నాను. ప్రభుత్వం ఆ విధంగా చేసినచో విద్యార్థుల ఇబ్బందులు తొలగచేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— కొన్నిచోట్ల I Class Magistrate సంతకం కావలసి వస్తున్నారు. Judicial Magistrate సంతకం చేయరు వారువచ్చి కొద్దికాలం అవుతుంది. వారికి తెలియదు కాబట్టి చేయనంటారు. ఇక Deputy Collector దగ్గరకు పోవాలి. వెళ్ళితేవారు Camp లో వుంటారు. ఇలాంటి పరిస్థితులు కొన్ని చూశాను. Judicial Magistrate నాకు తెలియదు కనుక మీరైనా సంతకం చేస్తే నేనుచేస్తానంటారు. ఈ లాంటి యిబ్బందులనుండి వారిని రక్షించాలని కోరుతున్నాను. తప్పకుండా attestation ఉండాలి లేకపోతే త్రిప్పిగొడతాడు ఆ కాగితాలు, అందువల్ల అటువంటి ఇబ్బందులు తొలగించడానికి తప్పని సరిగా attestation forms, gazetted officer సంతకాలు ఆ వ్యవహారం తీసివేయడం, ఆ పద్ధతి తీసివేసి అక్కడ selection అయినప్పుడు తప్పకుండా originals ఉంటేనే select అయ్యేది లేకపోతే లేదని చెప్పవచ్చు. కాబట్టి ఈ బిల్లుకు, తప్పని సరిగా మరే controvecy కూడా లేదు కాబట్టి, ఆమోదించి ఆవిధంగాచేస్తే studants కు, unemployeed people కు చాలా సహాయంచేసిన వాళ్ళము అవుతాము. కనుక ప్రభుత్వము దీనిని దీర్ఘంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, ఈ బిల్లు చదువుతే నాకేమీ అర్థం కావడంలేదు ఇప్పుడు సర్వేశ్వరరావుగారు చెప్పితే దాని ఉద్దేశం ఏమిటో నాకు కొద్దిగా అర్థం అవుతూ ఉంది, అది "Andhra Pradesh Students and unemployed (Removal of Disabilitis) Act" అని అన్నారు. ఇది removal of disabilities ఎట్లా అవుతుందో, నాకు అర్థం కావడంలేదు. అవన్నీ attest చేయించి తీసుకు

రావడంలో వారికేమైనా ఇబ్బంది అవుతుంది, ఎక్కడికక్కడ మీరు attestation మీద insist చేస్తున్నారు; ఆ Rules ఏమైనా మార్పుచేయండి అంటె దానికి కొంత వరకు అవకాశం ఉన్నచోట తప్పకుండా చేయవచ్చు. ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు, ఇదివరకు exemption చేసినాము. కాని పాత అలవాటు ప్రకారం ఇంకా చేస్తున్నారు అనే మాట వచ్చినప్పుడు చేయకూడదు అని నిషేధించడానికి ఏలాటి అభ్యంతరం ఉండకూడదు కావలసివస్తే దానికి executive instructions ఇవ్వవచ్చు కాని ఇంత omnibus గా 'Not with standing any thing contained in any Act, Rule, Regulation, or Notification or Bye-laws of a Corporation or Statutory Body'' అనే విధంగా ఇది ఈ విధంగా అండపిండ బ్రహ్మాండాలన్నిటిని నిండినవంటి ఈ బిల్లు ఇట్లాఉండడం చాలా కష్టమండి, ఇది legislation యొక్క స్వరూపానికే అనుగుణంగా లేదు కాబట్టి ఎక్కడెక్కడ students కు ఇబ్బందులు ఉన్నాయో, అది మనము చూడవచ్చు. కావలిసివస్తే Rules ను మనము సవరించవచ్చు. వాళ్ళకు ఇబ్బందిలేకుండాచేయవచ్చు కాబట్టి ఏయే సెక్షన్సుకు ఏయే పరిస్థితులలో ఇబ్బందులు కలుగుతున్నాయో, అవన్నీ executive orders ద్వారానే వాటిని మనము సవరించుకోడానికి వీలుఅవుతుంది ఈ legislation అనవసరము. ఇది సరిఅయిన స్వరూపములోకూడా లేదు కాబట్టిదానిని ఆమోదించడానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా, Law మంత్రిగారికి Law జ్ఞానము అపారమైన విషయం. సమయం వచ్చినప్పుడు అటునుంచి వస్తారు, మరొక సమయం వచ్చినప్పుడు ఇటునుంచి వస్తారు అన్నమాట. ఇక్కడ నేను ఇచ్చింది, ఏమిటంటె undertaking గాని, లేకపోతె Rule గాని, Act గాని, సర్వము అన్నట్లయితే unrestricted అన్నమాట. Restricted అన్నట్లయితే choice తగ్గిపోతుంది. Unrestricted అంటె ఈ విశాలమైన ప్రపంచములో మన చట్టాలకు సంబంధించినటువంటి గట్లమీద ఏ ఇబ్బంది ఉన్నా, పోతుంది. Unrestricted choice నేను ఇస్తున్నాను Most widest విషయం అన్న మాట ఇది, సహజంగానే natural గానే నేను దృష్టికి తెచ్చినప్పుడు వారు అంగీకరిపారు. అందుకోసం omnibus గా అలా పెట్టినాన్నమాట. నాకు ఉన్న knowledge అంతేకదా, అందుకోసం అట్లాపెట్టవలసి వచ్చింది. అందుచేత, difficulties అర్థంచేసుకొని ఏదో చేస్తేచేస్తామని అంటున్నారు, వారు, అయితే స్పష్టంగా రెండు difficulties ఇక్కడ ఈ House ముందు తీసుకొనివచ్చినాను. విద్యార్థుల విషయంలో ఇది ఉన్నది ఈ attestation అవసరంగా కన్పించడం [illegible] Final గా certificates ఎట్లాగు చూపించవలసి యున్నది. అది satisfy [illegible] ఉద్యోగాలు, ఇస్తున్నారు. Colleges లో గాని, విద్యాసంస్థలలో గాని, రెండు direct disabilities ఉన్నాయి. ఒక Law భాషలో చెప్పకపోయినట్లయితే పోనీ, అవి ఇబ్బందులవండి, ఆ ఇబ్బందులు అంత స్పష్టంగా మనకు కనిపిస్తున్నవి. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొని పోవ మేమే legislation చేసాము అంటె అందుకు అభ్యంతరంలేదు. లేకపోతె, ఆ రెండిటిని తప్పకుండా పోగొట్టడానికి మేము

వెనువెంటనే చర్యలు తీసుకొంటాముఅన్నా మనకేమీ objection కనుపించదు. కాని అటువంటిదేమీ లేకుండా నేను చెప్పతున్నది omnibus గా ఉన్నదంటె, వారిది అంతకంటె double గా omnibus గా ఉన్నట్లయితే, పర్యవసానం ఏమీలేదు. అందుచేత కొంత categorical గా మీరు చూపించగలిగినట్లయితే బాగుంటుంది.

శ్రీ పి. వి నరసింహారావు ·— ఇప్పుడు ఈ స్వరూపములో ఈ బిల్లు అనవసరమని మనవిచేశాను అసలు అటువంటి చట్టము అనవసరము. ఎక్కడెక్కడ ఏ ఇబ్బందులు ఉన్నాయో అవి తొలగించడానికి executive level లో మనము చేసుకోవచ్చు. అంతే కాదు, attestation అసలు తీసివేయడమా లేకపోతే attestation వారికి అందుబాటులో ఉన్నటువంటి వారితో చేయించుకోవడమా అని alternative గా ఉన్నది ఇప్పుడు గ్రామాలలో పంచాయితీ అధ్యక్షుడు చేయవచ్చునా, అది కూడా ఆలోచించవచ్చు, లేకపోతే B. D O పెట్టవచ్చు, లేక ఇంకొకరు పెట్టవచ్చు, అసలు attestation తీసివేస్తే, దానివల్ల fraud ఎంత వరకు పెరుగుతుంది అనేది ఒకటి ఆలోచించాలి. ఒకవేళ attestation ను ఉంచడమె నిర్ణయించినట్లయితే, ఎవరిచేత attestation చేయించడం sufficient అనేది గూడా ఆలోచించవలసియున్నది. కాబట్టి ఈ aspects అన్నీ కూడా ఆలోచించవచ్చు, ఇది executive level లో కావలసినటువంటిది కాని, దీనికొరకు ఇటువంటి legislation అనవసరమని మనవి చేస్తున్నాను.

*Mr Chairman*—In view of the assurance of the hon. Minister that whenever there are specific grievances brought to the notice of the executive, they are prepared to consider them and redress them and if the hon Member is satisfied with that, one alternative would be for him to withdraw the Motion Otherwise, the next procedure would be to put it for vote What does he want me to do ?

*Sri Ramachandra Rao Deshpande* —Sir, just now you were pleased to say that there is an assurance of the hon Minister. But, I am afraid, it is not an assurance but it is only suggesting that it may be done so If he gives a categorical assurance, I think the hon. Member would not have any hesitation even to withdraw that

*Mr Chairman* —If there is any specific matter the hon. Minister would be able to consider that and give a categorical reply. And this as he puts it, is an omnibus thing. Therefore, no categorical answer could ever emerge from out of this So, the assurance is a very broad one and a general one, *viz*, any grievance caused to the students, Government are prepared to consider them and remove them. And this is the assurance and it is broad and general. It is for you to take the next step, you think necessary or incumbent on your part.

*Sri Tenneti Viswanatham:*—Sir, there is another grievance. That is the grievance of the legislators. These boys come We do not know who they are and if we say : "We do not know," their faces become

long (laughter) We cannot send them away. And we unnecessarily put some times signatures over things which we do not know Please save us at any rate (laughter)

*Sri P V Narasimha Rao*.—That is one aspect I have already submitted to save the pepole who are very hard pressed from this and put some other people in charge, who are available and accessable or to do away with the method of insisiting on attestation altogether. These aspects will have to be considered and as you have just observed, Sir, it is not possible to give a categorical assurance. I have just said that wherever matters such as these are brought to the notice of the Government, we can certainly sit and discuss them and find ways and means to remove the difficulties.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—అధ్యక్షా, ఇప్పుడు దీని ఉద్దేశం ఆ ఇబ్బందులు పోవడమే తప్ప ఇది మరొక సార్థకత కోసం చేసింది కాదు. Specific case, ప్రతిదీ మీ దృష్టికి తెమ్మంటున్నారు. ఇప్పుడు Medical colleges లో ప్రవేశము కావాలంటె ఆ certificates పంపించాలి. ఉద్యోగాలకు apply చేసినట్లయితే వాళ్లు కూడా అటువంటి copies కావాలంటున్నారు ప్రభుత్వం వారు ఉద్యోగాలను ప్రచురించినప్పుడు, వాళ్ల certificates, marks గురించి attested copies పంపించమని అంటున్నారు. పోనీ అవన్నీ రద్దు చేస్తామని చెప్పవచ్చు. కనీసం ఆమేరకైనా మేము చేస్తాము మా దృష్టిలో కొన్ని ఉన్నాయని చెపుతే, మిగతావి తీసుకొని రమ్మని చెపుతే అర్థం అవుతుంది, అన్నీ కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రమ్మంటె కష్టం అవుతుందన్న మాట. General difficulty ఉన్నది. దానిని వారు తీయడానికి సిద్ధంగా ఉంటె అభ్యంతరం లేదన్నమాట.

శ్రీ పి. వి. నరసింహారావు:— అదేమీ లేదండి. వారే తీసుకురావాలని కూడా నేను చెప్పలేదు ఇప్పుడు దీనిని subject matter of legislation చేయవద్దు, అటువంటి ఇబ్బందులు ఉన్నప్పుడు తప్పకుండా ఆలోచించవచ్చు, దానిమీద చర్యలు తీసుకోడానికి అభ్యంతరం లేదు అని చెప్పాను గాని categorical గా మీరు చెప్పిన ప్రతిదీ కూడా అవుతుందని నేను చెప్పదలచుకోలేదు ఇప్పుడు students కూడా అనేక చోట్ల applications పంపిస్తున్నారు. మరి ఏ application వెంట attested copy ఉండడం అవసరమో, అది కూడా details లోకి పోయి చూడవలసి [illegible]ంటుంది. కాబట్టి categorical గా ఒక assurance కొరకు గాని, ఇటువంటి [illegible] general గా ఉన్నాయి We can dispense with it అని అనుకొన్న [illegible]నికి అభ్యంతరం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఎన్ని రకాలైన applications మీద ఇప్పుడు [illegible] అది ఒక మాట మంత్రిగారు గాని, సెక్రటేరి[illegible] అందులో అవసరము ఉన్నదా లేదా అనే సంగతి [illegible]ంటుంది. Students కు దానివలన harassment తగ్గుతుంది.

నిన్న ఒకతను 5 గంటలకు వచ్చి నాకొరకు, నేను ఇక్కడ నుంచి రాత్రి 8 గంటలకు వెళ్లేవరకు కాచుకొని ఉన్నాడు, ఎందుకు వచ్చిన బాధ ఇది, అందరికంటె సులభంగా accessible గా ఉండే వారు ఈ M. L As. అందుకని వారినే approch అవుతారు. ఆఫీసర్స్ పెద్దవాళ్ల దగ్గరికి వెళ్లాలంటె అనేకమైన ఇబ్బందులు ఉంటాయి కనుక accessibility అంటె M L As దగ్గరే అది ఒప్పుకొన్నాను, కాని, మీకు తెలియని వాళ్ల దగ్గర అయినా సరే, సంతకాలు పెట్టించుకొని రండి, ఎవరి సంతకం ఉండినా, మేము satisfy అవుతాము ఒక authority ఉంటె చాలు అని authorities చెప్పడము కంటె ఏమీ అక్కర లేదు. అని చెప్పవచ్చు. విద్యా సంస్థలలో అంత అబద్ధం ఆడేటటువంటి పరిస్థితి లేదు. ఇంతకూ చదువుకొంటారు కాబట్టి మరేమీ ప్రమాదం లేదు.

మిస్టర్ ఛైర్మన్ —శ్రీ విశ్వనాథంగారు చెప్పి నట్లు జనరల్‌గా ఉన్న ప్రొసీజరు re-exami e చేస్తామని అంటే అప్పుడు ఇంకొక situation arise అవుతుంది అని అంటారా?

శ్రీ పి. వి. నరసింహారావు —స్టూడెంట్సుకు కొన్ని కన్సెషన్సు యిదివరకే ఇవ్వడం జరిగింది stamp మొదలైనవి, తరువాత attestation గురించి ఏమి చేయడానికి వీలవుతుందో ఆలోచించడానికి అభ్యంతరం లేదు ఎడ్యుకేషన్ డిపార్టు-మెంటును అడుగుతాము అందులో ఏవేవి చేయుటకు వీలవుతుందని అనుకుంటే అవి చేయడానికి ప్రయత్నిస్తాము.

*Mr. Chairman* —The Goverameı t is prepared to re-examine the procedure.

శ్రీ పి వి. నరసింహారావు. —ఎక్కడెక్కడ insist చేయడం జరుగుతోందో, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ద్వారా సర్వీసుకొరకు అప్లైచేసినచోట వాటిని చూచి ఎక్కడ వీలవుతుందో అక్కడ చేయడానికి అభ్యంతరం లేదని చెబుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం·—దీనిలో Misunderstanding రావచ్చును— M. L As ను తప్పించి మిగిలిన వారివద్దకు పంపమని ఎవరివద్దకు రావద్దనే లేక పోతే వారందరి దగ్గరకు వెళ్లవలసివస్తుంది. Inaccessible officers వద్దకు వెళ్లడం చాలకష్టం. అసలు తప్పించివేయాల్సినదే.

శ్రీ ఎం రాంగోపాల్‌రెడ్డి :— అధ్యక్షా, స్టేటులోని హరిజన స్టూడెంట్సుకు సెంట్రల్ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తులు పెట్టుకుంటే హరిజన యం. యల్. ఏస్ attestation చేయాలని ఉన్నది, అది ఇబ్బందిగా ఉన్నది. ప్రభుత్వం పరిశీలిస్తుందా?

మిస్టర్ ఛైర్మన్.—ఉన్న ఇబ్బందికి ఇంకొకటి కలిపారు. అటువంటి వాటన్నింటికి లెజిస్లేషన్ అవసరంలేదు. Executive మార్చవచ్చును. అవన్నీ ఆలోచిస్తామని, ఇబ్బంది తొలగించడానికి ప్రయత్నంచేస్తామని వారు చెప్పారు కాబట్టి [illegible] దీనిని ప్రెస్ చేయాల్సిన అవసరంలేదేమో ఆలోచిస్తారా?

శ్రీ ఎ సర్వేశ్వరరావు — ఈ విషయం సానుభూతితో చూస్తామని చెబుతున్నారు కాబట్టి ప్రెస్‌చేయుటలేదు I beg leave of the House to withdraw the Andhra Pradesh Students and Unemployed (Removal of Disabilities) Bill, 1965

The Bill was by leave of the House, withdrawn.

THE ANDHRA PRADESH GRAM PANCHAYATS (AMENDMENT) BILL, 1965.

श्री रामचन्दर राव देशपाडे :—अध्यक्ष महोदय। मै आन्ध्र प्रदेश ग्राम पचायत संशोधन विधेयक १९६५ का प्रथम वाचन करने के लिये प्रस्ताव पेश करता हू। इस सबन्ध मे मुझे सक्षिप्त मे तीन बाते कहनीहै। आध्र प्रदेश ग्राम पचायत कानून के धारा १४४ मे......

*The Minister for Co-operation (Sri T Ramaswamy)* Mr Speaker Sir. I request the hon member to either speak in English or Telugu I do not understand .

*Sri P.V Narasimha Rao* Why is he inflicting Urdu on him ?

( Laughter )

*Sri Ramachandra Rao Deshpande* · I thought the hon Minister for Law is himself replying for the whole thing All right, Sir.

Sir, I move :

" That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1965 be read a firse time.

*Mr Chairman* Motion moved ·

*Sri Ramachandra Rao Deshpande* So, Sir, this Bill seeks to suggest an amendment to section 144 by way of deletion and I will read a short thing, viz , that section 144 of the Act be deleted Here , Sir, a perusal and reading of section 144 of the Andhra Pradesh Gram Panchayat Act itself will make it clear that there are three provisions in various sub-clauses Sub-clause (1) deals with the prescription of time, for which a prior notice has to be given to the institution of a particular suit against a gram panchayat or a sarpanch or an executive authority or the servants of the particular gram panchayat, Nyaya Adyaksha and the like. There is another provision in the same sub- clause as to the prescribed mode in which the particular notice has to be served, as to how the notice will be served and what is the procedure that thas to be followed. If you go to sub-clause (2) of same section, Sir, it also prescribes further a period of six months for the bringing of the action after the cause of action has arisen, after the giving of notice . Then, there is the third sub-clause which deals with consequences of the notice, which means that if a notice is served to the gram panchayat or the Nyaya Adyaksha or whatever it is whom the particular man or the aggrieved pary wants to sue, then a time within which it can make or tender amends and secondly in case no amends are tendered, within a

particular time of that notice, then naturally what consequences will flow. So, these are the provisions that are there in section 144 of the Gram Panchayat Act. Now, Sir, what I wish to rather state is that in this particular section the whole difficulty is that a number of threatered actions are being taken indiscriminately by the gram panchayat authorities and the sarpanchas and the executive officers and the like and naturally when a particular man is aggrieved, a particular party is aggrieved, he cannot go to the court or get an immediate relief by way of interim relief or whatever it is unless he serves a notice of two months and then the panchayat gets a sufficient time to reply or take any suitable action which it may deem fit nothing can be done and there is no relief for the party aggrieved, with the result that the gram panchayat can go ahead with the harassment to be caused to a particular man or agrrgieved party in whatever manner it pleases. Naturally one may just say, Sir, if there is some thing wrong he may go to the court of law after two months and do it. But by the time the period of notice would have been over and gone, the mischief will also would have been played and hardly there will be any useful purpose that will be served after two months' time is over and harassment is also over and gone. Now, I may quote certain type of instances wherein such harassment might be caused. For example, grant of permission or non-grant of permission for the construction or repairs of buildings and all that is there. Then, there may be another type of cases where threatened illegal demolition of buildings is there because they are not in conformity with the permission or non-grant of permission and all that. There may be these types of cases also. Then, there may be illegal recoveries or even irrergular receoveries of arrears or taxes or whatever they are. And supposing a man feels that they are illegal or they are irregular or that the gram panchayat is not entitled to do it, naturally until that period is over he cannot do. There is every possiblity and likelihood because the gram panchayat people may just take the law into their own hands irregularly or regularly and there have been a number of cases. I do not know whether I have got time to enumerate all those things, but there are a number of cases of that type that are going on there.

Mr Chairman, in view of what the Law Minister has stated, I am unable to understand it. He has said that it is a matter of procedure. It is a matter of just giving two months time and then in case one feels aggrieved he may just go to a Court of Law and whatever redress he wants to get he may get, so there is no stopping of the process of law or whatever it is. But I do not understand Sir, for this reason--that by the time two months notice would have been over and unless that particular period of two months is over, no man can go to a Court of Law or bring a suit or whatever it is—either by way of injunction or whatever it is—even supposing a temporary injunction or temporary relief has to be obtained from a court of law it cannot be done unless a suit is instituted and that suit cannot be instituted unless two months period is over. By the time the two months time is over, there is no guarantee in the law itself in the Panchyat Law as it is, that there would be no harasment whatsoever in case a man feels aggrieved and he just puts in a petition because inspite of the fact that a man, if he feels

aggrieved, just puts in a petition, there is every likelihood and possibility to harass the man because he wants to put a petition and if necessarey he wants to go to a court of law; he may be harassed and all the mischief that is likely to be played by the Sarpanch or whatever the authorities they may be—the whole thing will be done and gone and then there is no good of going to a court of law; then the whole harassment would be over. Therefore what I suggest is—no doubt it may be a matter of procedure even that matter of procedure when it is calculated for the harassment of the public to avoid which a law is meant—I think that has to go. The provision in respect of suits against Government that two months time and notice should be given is also being modified by amending the Civil Procedure Code itself and it is only on that analogy of Civil Procedure Code that this section is there and therefore I suggest that it also should go. Otherwise there will be every possibility and likelihood of the harassment being continued and there will be no check for that in the Act as it is now.

శ్రీ తెన్నేటి విశ్వనాధం - అధ్యక్షా, గౌ॥ సభ్యులు చెప్పిన దానిలో చాలా బలము ఉన్నది. అసలు స్టేటుకు ప్రత్యేకంగా ప్రొటక్షన్ లేదు. ఏదైనా తప్పుజరిగితే, వైలేషన్ జరిగితే, స్టేటుపైననే మనం దావా తెచ్చుకొనే హక్కు ఉన్నది. కొన్నాళ్లు ఇంగ్లండ్‌లో యీ హక్కు లేదని అనుకోనేవారు. పాత ప్రొవిజన్స్ కొన్ని అక్కడ ఉండేవి. ఇంగ్లండ్‌లో 1947లో క్రౌన్ మీదకూడా దావాలు తీసుకొని రావచ్చునని ప్రత్యేకంగా ఆ విధంగా చేసుకొన్నారు. ఈ ప్రొటక్షన్, యీ డిస్క్రిమినేషన్ ఉండకూడదు అని యీ విధంగా నిర్ణయం తీసుకొన్నారు. ఈ క్వాలిటీ బిఫోర్ లా—అనేటటువంటిది - ఇండివిడ్యువల్ అయినా, ఏదైనా అఫీషియల్‌గా పనిచేస్తున్నప్పుడు అయినాసరే — వారందరు కోర్టుముందు, న్యాయం ముందు, న్యాయదేవత ముఖంముందు ఒకటిలాగానే వారు కనుపించాలి. ఆ ఉద్దేశ్యంతో యీ అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. అసలు గ్రామపంచాయితీ యాక్టుపై ఇక్కడ చర్చ జరిపిన సందర్భంలోనే ఇటువంటిది ఉంటే మంచిదికాదని గట్టిగా చెప్పాము. కాని అపుడు అలా అయిపోయింది. ఇపుడు సావకాశంగా ఆలోచించి ఒక ప్రత్యేకమైన వర్గంక్రింద ఎవరినీ తయారు చేయటానికి వీలులేదు. వారు బోనఫైడ్‌గా చేసినా, తప్పు కాకపోయినా తగాదాలేదు. తప్పకుండా వారిమీద ఎమీ పరిహారం ఉండదు. కాబట్టి ఇది తప్పకుండా అంగీకరించవలసిన విషయమని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నారాయణరెడ్డి:-అధ్యక్షా, రామచంద్రరావు దేశపాండెగారు ప్రతిపాదించిన సవరణ బిల్లును నేను బలపరుస్తున్నాను. పంచాయితీలపైన సూట్ వేయాలంటే, రెండు నెలలు నోటీసు ఇవ్వాలని చెప్పినారు. ఈ రెండు మాసాలలో — చేసిన మిస్ [illegible], తప్పొప్పులు దిద్దుకోటానికి అవకాశం ఉంటుంది. ప్రజలకు [illegible] కాబట్టి, దీనిని స్క్రాప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. రామస్వామి :—ఈ బిల్లులో డిస్క్రిమినేషన్ మాత్రం ఏమీ లేదని మనవిచేస్తున్నాను. ఎంతవరకు రెండు మాసాలు నోటీసు ఇవ్వాలని చెప్పారు. [illegible], దావా వేయటానికి వీలులేదనిగాని, చెప్పలేదు. రెండు మాసాల్లో

నోటీసు ఇచ్చిన తర్వాత, వారు దావా వేసుకోవచ్చును ఏమైనా తప్పులు ఉంటే, తప్పకుండా కోర్టువారు డిక్రీ ఇవ్వవచ్చును అందులో డిస్క్రిమినేషన్ ఏమీ లేదు. It is only a rule of procedure, it does not affect the right of an individual as laid down in the Constitution. ఇందులో పెద్ద ప్రమాదకరమైనది ఏదీ లేదు. ఈ రెండు మాసాలు నోటీసు ఇవ్వటంవల్ల, ప్రెసిడెంటుగాని, పంచాయితీబోర్డుగాని తన పొజిషన్ ఎగ్జామిన్ చేసుకొని, అవసరమైతే రాజీపడటానికి అవకాశం ఉంటుంది లేకపోతే, తన డిఫెన్సు తయారుచేసుకోటానికి కొంచెం అవకాశం ఇవ్వాలి అనే ఉద్దేశ్యంతో సెక్షన్ 144 ఇందులో ఉంచటం అయినది. తప్పకుండా ఇది అవసరమని మేము భావిస్తున్నాము. కనుక మేము గౌ॥ సభ్యులు తెచ్చిన బిల్లును అపోజ్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ టి రామస్వామి:—ఇపుడు ఏమైనా డేమేజీ జరిగినట్లయితే తప్పకుండా దావాలో డేమేజ్‌కు క్లెయిమ్ చేయవచ్చును. డేమేజెస్ పుచ్చుకోవచ్చును. ప్రత్యేకంగా నష్టంపొందిన పార్టీ తప్పకుండా డేమేజెస్ క్లెయిమ్ చేయటానికి అవకాశం ఉంది. అందువల్ల ప్రత్యేకంగా యీ సెక్షన్ తీసివేయవలసిన అగత్యం లేదని మనవిచేస్తున్నాను.

*Mr Chairman* :—I do not think there is any need for further discussion in the matter The point has been made adequatly clear So we proceed to the next step, *viz*, the question is

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill 1965 be read a first time"

The motion was declared negatived

A poll was demanded and the House divided thus:

Ayes. 20; Noes .77, Neutrals. Nil

The motion was negatived

## THE COWS AND SHE - BUFFALOES SLAUGHTER PROHIBITON BILL, 1965

*Sri Tenneti Viswanatham* :—I have great pleasure in moving this very important Bill I beg to move :

"That the Cows and She-Buffaloes Slaughter Prohibition Bill, 1965 be read a first time"

*Mr. Chairman.*—Motion moved.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇది మన దేశానికి చాలా అవసరమైనటువంటి బిల్లు అని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ కౌస్లాటర్ అన్నది కాశ్మీర్ దేశంలో అసలు ఎప్పుడూకూడలేదు మన హిందూదేశంలో 300 సంవత్సరాల క్రితంవరకు, పోర్చుగీస్, డచ్చి, ఫ్రెంచి, బ్రిటిష్‌వారు వచ్చేంతవరకు కౌస్లాటర్ అంటూలేదు.

తర్వాత ఆకస్మికంగా, మెల్లిగా వచ్చింది. హిమాచల ప్రదేశ్‌లో, రాజస్థాన్‌లో, వింధ్యప్రదేశ్‌లో, మణిపూర్ త్రిపురా మైసూర్‌లలో ఇపుడు కౌస్లాటర్ లేదు. మైసూర్‌లో 1948లో ప్రాహిబిట్ చేశారు. ఢిల్లీలో 1948 లో మునిసిపల్ లిమిట్స్‌లో ఎక్కడా కౌస్ చంపకూడదని - దానికి శాసనం చేశారు. బెంగాల్ లోను. అక్కడా యిక్కడాకొన్నిచోట్ల వున్నాయనుకోండి. పబ్లిక్ ప్లేసెస్‌లో యీమోస్తరుగా చేయగూడదని కాని టౌన్ క్రింద ఎక్కడా లేదు అసలు యిక్కడ ఒక నానఫిషియల్ బిల్లు క్రింద రావడం అయితే జరిగినా, అది యింత వరకు పాస్ కాలేదు. సెలెక్టు కమిటీ స్టేజ్‌లో అది ఆగిపోయింది. ఆ కారణంచేతనే, ఇప్పుడు తిరిగి శాసనసభ ముందుకు తీసుకురావడం అవసరమని భావించి నేను తీసుకువచ్చాను. ఈ అవు అనేది మనం భారతం చదివినా, పురాణాలు చదివినా, ఏది చదివినా— మన దేశానికంతటికీ, ఆశేతుహిమాచలపర్యంతం ఐక్యతకు ఒక చిహ్నంగా వుందనే విషయం తెలుస్తుంది. ఆవును పూజించని హిందువులు లేరు. పూజకు సంబంధం వుండా, లేదా అనే విషయం వేరు అవు అనేది మన ఆర్థిక వ్యకస్థకంతటికీ మూలం, ప్రపంచమంతటికీ ఆత్మతత్వం ఏవిధంగా అయితే మూలం అని మనం అనుకుంటామో, అదే మోస్తరుగా మన ఆర్థిక వ్యవస్థకంతటికీ కూడా ఆవు మూలం. ఆవుగాని, పాలు యిచ్చే బర్రెలుగాని యివన్నీ మూలకారణాలు, మిల్క్ ప్రొడక్ట్సు పిల్లలకు, మనకందరికి పుష్టికరమైన ఆహారం వీటన్నిటికీ మూలం ఆవు. ఏదయితే జీవనానికి మూలం అవుతుందో, రాను రాను అది రాగద్వేషాలకు అతీతమై, చివరకు దైవస్వభావం కలిగినది అవుతుంది. ఇప్పుడు మనకు పాలు గనుక చాలకపోతే యితర దేశాలనుండి తెప్పించుకునే అవస్థ వస్తుంది. ఇన్ని నదులు, సముద్రాలు, పర్వతాలు, అరణ్యాలు యివన్నీ వుండి పశుగ్రాసం పెంచడానికి ఆవకాశం వున్న యీ దేశంలో పాలు యితర దేశాలనుండి తెప్పించుకోవలసి వస్తున్నది. మొదటి నుండి కూడా యీ స్లాటర్—వధ—అనేది మన దేశంలో నిషేధం అయి వున్నది. తరువాత, యీ ప్రశ్న వచ్చింది, ఎప్పుడు వచ్చింది? బ్రిటీష్ గవర్నమెంటు యిక్కడ పరిపాలన చేస్తున్న టైములోనే, దీనిని మానివేయాలా, లేదా అనే ప్రశ్న వచ్చింది. అయితే అప్పుడు వున్న పద్ధతులు, అప్పుడు వున్న వాతావరణంవేరు. రానురాను మనదేశానికి స్వతంత్రం రాంగానే ప్రతిచోట కూడా. అన్ని రాష్ట్రాలలోను యీ ఉద్యమం చాలా గట్టిగా బయలుదేరినది. ఇందులో మహాత్మాగాంధీగారి వాక్కు, ఆచార్య వినోబాభావేగారి వాక్కు. రాజేంద్రప్రసాద్‌గారి అభిప్రాయాలు యివన్నీ వుండడం వలన కాకా ఖలేల్‌ఖార్ సాహెబ్‌గారి యొక్క ప్రచారం యివన్నీ వుండడం వలన మన దేశంలో ప్రతిచోట కూడా యీ శాసనాలు చేయడం జరిగింది. అయితే, కొంత కాలం యిది అలవాటు అయిపోయింది గనుక, యీ వధ అనేది కొంత మందికి వృత్తిగా బయల్దేరింది. ఈ మోస్తరుగా వధ గనుక నిషేధించినట్లయితే మా వృత్తి పోతుంది అని కొంతమంది కోర్టుకు పోయారు. అది చివరకు సుప్రీం కోర్టువరకు వెళ్ళింది. సుప్రీంకోర్టుకు వెళ్ళిన తరువాత, దీనికి సంబంధించి ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేశారు. ఇది మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత సెంట్రల్ గవర్నమెంటు వేసిన కమిటీ. వత్తిడి హెచ్చుగా వుండడం వలన 194[illegible]లో

యీ కమిటీ నియమించబడినది. 1948 లో ఆ కమిటీ తన అభిప్రాయం చెప్పింది. "The Committee is of the opinion that slaughter of cattle is not desirable in India under any circumstances whatsoever and its prohibition should be enforced by law. The prosperity of India to a very large extent depends on her cattle and the soul of the country can feel satisfied only if cattle slaughter is banned completely and similar steps are taken to improve the cattle which are in a deplorable condition at present Unlicensed and unauthorised slaughter of cattle should be prohibited." అని వారు వ్రాశారు. అప్పుడు సెంట్రల్ గవర్నమెంటు వారు ఏమి చేశారంటే, యిది ప్రతి రాష్ట్రంలోనూ విరివిగా ప్రాపగాండా చేయడంపై ఆధారపడి వుంది. గనుక దీనిని రాష్ట్రాలకు అప్పగిస్తున్నామన్నారు. నేను యిందాక చెప్పినట్లుగా, అప్పుడు అన్ని రాష్ట్రాలలోను యీ శాసనమును చేయడం జరిగింది. నేను యింతకుముందు చదివినట్లుగా, యితర రాష్ట్రాలలోవలెనే, యిక్కడకూడా దీనిపై కొంత యత్నం జరిగింది. తప్పకుండా మనం యిక్కడ కూడా యిటువంటిది చేయడం అవసరమని నా ప్రార్థన.

ఇంతకుముందు సుప్రీంకోర్టువద్దకు యీ కేసు వెళ్ళిందని చెప్పాను. కొంతమంది తమ వృత్తి పోతుందనివెళ్ళినప్పుడు వారేమి చెప్పారంటే మీ వృత్తికి అట్టే నష్టం రాకుండా, మీ ఫండమెంటల్ రైట్స్‌కు అడ్డురాకుండా తీర్పుచెబుతామని తీర్పు చెప్పారు. ఆతీర్పులో వారు యీ మోస్తరుగా వ్రాశారు. ఏకంగా వధ నిషేధం అయితే వారి వృత్తి పోతుంది. దేశంలో క్షీరసంపద సన్నగిల్లి పోతుంది. విషయాలను దృష్టిలో వుంచుకుని, హిందువుల యొక్క మనస్తత్వానికి అనుగుణంగా వుండే మోస్తరుగా, దేశానికి క్షేమకరంగా వారు తమ తీర్పులో ఏమి వ్రాశారంటే "The next question is as to what should be the scope of the ban on the slaughter of animals. One view is that the slaughter of animals of all categories should be regulated by the State and that animals below the specified age or not suffering from some natural deformity should not be allowed to be slaughtered Drastic and stringent regulations have deen imposed by the municipal laws and have been tried but experience shows that they are not sufficient at least to protect the cow It has been found to be extremely difficult to enforce the regulations due to inadequacy of staff of veterinary inspectors and due to little or no check on the veterinary inspectors who succumb to the pressure or inducement of the butchers to pass animals not really useless and aged animals and a large percentage of the animals not fit for slaughter are slaughtered surreptitiously outside the municipal limits For reasons of economy rapacious Gowallahs or callous agriculturists find it uneconomical to maintain a dry cow and even resort to cruel practices and maim the cow in order to get it passed for slaughter" ఈ రిమార్క్స్ అన్నీ వ్రాసిన తరువాత, మరొక పోర్షనులో వారు ఏమి వ్రాశారు? లెక్క వేశారు. లెక్కవేస్తు ఎవరేజ్‌న ఎన్ని సంవత్సరాల వరకు ఆవులు కాని, గేదెలు కాని పాలు ఇస్తాయి? మొత్తంమీద ఇండియా అంతా లెక్కలు చూస్తే 14 సంవత్సరాలవరకు కూడా వాటిని చంపకుండా వుంటే ఆ తర్వాత అవి పాలు ఇచ్చే సమయం

దాటిపోతుంది. తరువాత మీరు కావాలంటే వధ చేసుకుంటే చేసుకోవచ్చు, లేకపోతే ధర్మబుద్ధి వున్నవారు గోశాలలు ఏర్పాటు చేసుకుని పెంచిచే పెంచుకోవచ్చు ఆ విధంగా అయితే యిది కాన్‌స్టిట్యూషనల్‌గా వుందని మేము ఒప్పుకుంటాము అన్నారు అందుచేతనే సుప్రీంకోర్టు యొక్క తీర్పును దృష్టిలో వుంచుకుని యిందులో ఏజ్ లిమిట్ పెట్టడం జరిగింది పదిహేనేళ్లు అని యిందులో వ్రాశాను. అది ఊరికే వ్రాసినది కాదు. No person shall slaughter any cow or buffaloe below the age of 15 years." అని ఇది మాటవరుసకు వ్రాసినది కాదు. సుప్రీంకోర్టు వారు ఎక్స్‌పర్ట్స్ యొక్క అభిప్రాయాలను? యితర విషయాలను గమనించి పదిహేను సంవత్సరాలవరకు అవి క్షీర సంపదను యిస్తాయి అని గమనించారు. ఆ మేరకే నేను యిందులో పొందుపరచడం జరిగింది. అట్లా అయితే ఎవరి ఫండమెంటల్ రైటుకు యిది అడ్డు కాదని మేము ఒప్పుకుంటామని వారు చెప్పారు. దానికి అనుగుణంగానే నేను చేశాను ఇది చాలా చిన్నది. కాని చాలా ముఖ్యమైన శాసనం అన్ని రాష్ట్రాలలోను చేస్తున్నారు. జీవకారుణ్యం, అహింస మొదలైన ఉద్దేశాల తోనేగాక, యీ రోజున మనదేశంలో పాల కొరత, పిల్లలలో వున్న అండర్ న్యూట్రిషన్ యివన్నీ ఆలోచించి ఆమోదించాలని కోరుతున్నాను

ఇది ఎకనామిక్ మేటర్ క్రింద యాక్సెప్టు చేయాలి. ఈనాడు పిల్లలకు పాలు కావాలంటే సరిపోవడం లేదు. పై దేశాలలో పర్ కాపిటా పాలకన్‌సంప్షన్ 28-30 ఔన్సులుంటే మన దేశంలో 7 ఔన్సులు కూడ దొరకడం కష్టంగా వుంది. ఆపశువు-పాలు తక్కువ మందికే ఆహారం ఇది అనుకోండి. పరమాత్ముడు అనేకమైన జంతుజాలాన్ని సృష్టించారు, వాటన్నిటిని వారు యధేచ్ఛగా తెచ్చుకోవచ్చు. 15 ఏండ్లలోపు వున్న ఆవులను వదలివేయాలి. అట్లా వదలడం న్యాయం, ధర్మం అని శాసనం కూడ చేయకపోతే — పవిత్రమైన భారతదేశంలో శాసనం వుంటేనే కాని ఇది ఉదయని వ్యవహారం శాసనంవల్ల ఇతర రాష్ట్రాలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో కూడ శాసనం చేసి ధ్యవ్యత పొందవలసిందని, ఆ శాసనానికి యావన్మంది అనుమతి యివ్వవలసిందని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. పీతయ్య గుప్త (బేగంబజార్) — అధ్యక్షా, ఇప్పుడు విశ్వనాథంగారు తెచ్చిన బిల్లు పాలు అవశ్యకం. కాని ఇంతకుముందే, పిడతల రంగారెడ్డిగారు మంత్రిగా వున్నప్పుడు, సంజీవయ్యగారు కన్సెరవ్డ మంత్రిగా వున్నప్పుడు యీ బిల్లు [illegible]. అప్పుడు యీ సిటీలో ఒక విధమైన ఆలజడి బయలుదేరింది. [illegible] అని ఒక సాధువు ఇక్కడకు వచ్చి 40 రోజుల ఉపవాసం చేశారు. [illegible] — నేను కూడ వారి వెంట వున్నాను. స్టేట్ కాంగ్రెస్ ప్రెసిడెంటు నర్సింగ్‌ప్రసాద్ — అందరూ కూడ వాగ్దానంచేసి తప్పకుండా బిల్లును తెస్తామని చెప్పారు. బిల్లు అసెంబ్లీ ముందుకు వచ్చింది. సెలక్టు కమిటీకి రిఫర్ చేశారు. కొన్ని మీటింగులు జరిగినట్లున్నాయి. కాని ఫలితం యీ 5-6 మాసాల నుంచి తెలియలేదు. గోవు గోమాత. ఆర్థికంగా, సాంఘీకంగా, ధార్మికంగా కూడ ఆవు చాల ప్రాముఖ్యమైనది. ఇప్పుడు వాదగ్గర ఒక ఆవు వుండడం [illegible]ానికి

ఆరు లేగలు వున్నాయి అవి వ్యవసాయంలో దున్నుతున్నాయి ఆర్థికంగా చూసినట్లయితే ఇది ఒక లాభం. మనం అధికోత్పత్తి చేయాలనుకుంటున్నాము భారతదేశం పుణ్యదేశమని, ఆహారకొరత లేకుండా ఇక్కడ పాలు నదులు పారినట్లు వుంటాయని మనం అనుకునేది వుంది అంటే, పశుసంపద బాగా వుండేదన్నమాట. మహాభారత కాలం చూస్తే ఒక్కొక్కరి దగ్గర వేల లక్షల పశువులు వుండేవని తెలుస్తుంది. ఆ కారణంచేత దేశం అప్పుడు సస్యశ్యామలంగా వుండేది. గోహత్య అయినప్పటినుంచి మనదేశం పతనావస్థలోకి వచ్చిందనుకుంటున్నాను ధార్మికంగా చూస్తే, ఒక శిశువు జన్మించిన తరువాత తల్లి చనిపోయినట్లయితే, ఆ శిశువును ఆవు పాలతో — గోమాత పాలతో తల్లిపాలతోవలెనే పెంచవచ్చును. ఆవుపాలు పిల్లలకు మంచి ఆరోగ్యకరమైనవి, ఏ రోగము వుండదని చాలమంది డాక్టర్లుకూడ సర్టిఫై చేశారు. భారతదేశంలో స్వతంత్ర్యం వచ్చినతరువాత ఎన్నో రాష్ట్రాలలో యిటువంటి చట్టం తెచ్చి గోహత్య చేయకుండా ప్రయత్నం చెస్తున్నారు. మనం ముఖ్యంగా ఆహారోత్పత్తిలో ముందుకు పోయేవారం కాబట్టి మనకు పశుసంపద చాల అవసరం. పశుసంపద లేకపోవడంవల్ల యీ నాడు మనం ఎక్కువగా కెమికల్ మెన్యూర్స్‌మీద ఆధారపడవలసి వస్తోంది ఆ కెమికల్ మెన్యూర్ ఎక్కువగా వాడితే కొన్ని సంవత్సరాలకు భూమంతా చెడిపోతుందని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు పెంట మెన్యూర్‌కు సమానమైనది ఏదీకూడ లేదని ఎక్స్‌పర్ట్స్ రుజువు చేస్తున్నారు. ఈ నాడు 150 రు లు యిచ్చినా ఒక్క లారీ పెంటకూడ దొరకడం లేదు. అమెరికా వంటి దేశాలనుంచి పౌడర్ మిల్కు తెప్పించుకొని పిల్లలకు త్రాగించే గతి పట్టింది ప్రభుత్వంవారు సెలక్టు కమిటీ రిపోర్టు తెప్పించి సమగ్రంగా ఆలోచించి ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా చట్టం చేయాలని కోరుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی ( پتھرگٹی) — اسپیکر صاحب - یہ بل ایسے وقت میں پیش ہوا ہے جبکہ ملک میں ہنگامی حالات ہیں- غذائی بحران بھی ہے - کھانے کیلئے اناج نہیں ہے ایسے موقع پر اسطرح کا بل پیش کیا جائے تو میں نہیں سمجھتا کہ مناسب ہوگا - اس سے جذبات وابستہ ہیں لہذا اسوقت میں میں نہیں سمجھتا کہ اس بل کو پیش کیا جانا مناسب ہوگا- مذہبی آزادی کا سوال ہے - ایک فرقہ گائے کا گوشت کھاتا ہے تو میں سمجھتا ہوں کہ پابندی لگانا سیکیولر اسٹیٹ کے منافی ہوگا- بنارس ہندو یونیورسٹی کے تعلق سے بل آیا اسپر ایجیٹیشن کیا گیا تو اس بل کو ملتوی کردیا گیا - کیا اگر مسلمان یہ کہیں اور یہ سوچیں تو حق بجانب نہیں ہونگے کہ اسی ہنگامی حالات کے زمانہ میں مسلم یونیورسٹی علیگڈھ کے تعلق سے بھی مسلمانوں نے کافی طور پر ایجیٹیشن کیا اسکے باوجود اس بل کو پاس کردیا گیا اوراس بل کو رکھدیا گیا تھا میں سمجھتا ہوں کہ ان جذبات و احساسات کا خیال رکھتے ہوئے میں نہیں سمجھتا کہ اسطرح کا اگر بل لایا جائے تو اسکو کیوں ملتوی نہیں کیا گیا - پٹنہ ہائیکورٹ کا فیصلہ بھی ہے اس میں اس بات کو واضح کیا گیا ہے کہ

جب کسی کے مذہبی جذبات کا سوال ہو تو اس قسم کی چیزوں کو نہیں لانا چاہئے - تفصیلی فیصلہ ہے۔ تو میں نہیں سمجھتا کہ ان تمام چیزوں کو پیش نظر رکھتے ہوئے اسطرح کا بل لائیں کہ گائے کشی پر امتناع عائد کردیا جائے تو میں سمجھتا ہوں کہ اس سے جذبات مشتعل ہونگے اور یہ وقت بھی نہیں ہے اس قسم کے بلس کو لانے کا - آپ جانتے ہیں کہ اناج کا کتنا زیادہ نقصان ہورہا ہے اگر گاو کسی کا امتناع عاید کردیا جائے تو اور زیادہ اناج کا نقصان ہوگا اور جبکہ غریبوں کیلئے غذا کی متبادل صورتیں نہیں ہیں اسیر جبکہ غذا کیلئے خود ہمارے یہاں راشننگ ہورہی ہے غذا برابر فراہم نہیں کررہے ہیں - کوپن کے باوجود غذا نہیں مل رہی ہے۔ غذائی اعتبار سے بھی ہمارے سینیر قابل رکن غور کرینگے اور اسکو واپس لینگے اور مجھے امید ہے کہ حالات کے لحاظ سے میں سمجھتا ہوں کہ اسکو ختم کر دیا جائے -

శ్రీ ఎ పర్వేశ్వరరావు. —అధ్యక్షా, ఆవు, దాని అవశ్యకతగురించి చెప్పారు. ఈ సందర్భంలో ఒక అభిప్రాయం స్పష్టంచేయవలసి వస్తోంది. ఆవు, దాని ప్రయోజనం పాలు, manure వ్యవసాయక రంగానికి ఎంతవరకు ఉపయోగపడుతుంది. వీటిపై నాకు ఏకీభావంఉన్నది. హిందూసమాజంలో దానిపవిత్రతగురించికూడా ప్రస్తావనవచ్చింది కనుక అంతవరకు మాత్రమే ఏకీభవించలేక పోతున్నాను. గోప్రదక్షిణంచేస్తే భూప్రదక్షిణంచేసినట్లే అని గోదానం అన్నిదానాలలోను ప్రధాన స్థానం అలంకరిస్తుందని వైతరణీనది దాటాలంటే ఆ గోవుతోక పట్టుకుని దాటితే మంచిలోకాలకు పోతారని ప్రాచీనగ్రంథాలలో వ్రాసివుండవచ్చును, ప్రయోజనకారిఅనే దృష్ట్యా ఆవునకు రక్షణఇవ్వడం మంచిదే. పాతకాలంనుంచి చేస్తున్న వ్యవహారమే. దానిని మరీవిస్తృతంచేస్తే లేనిపోనిచిక్కులు కలగడానికి అవకాశంఉందని విశ్వనాథం గారు అన్నారు. ప్రాచీనగ్రంథాలకు సంబంధించి లేకపోయినా ప్రయోజనదృష్ట్యా అవసరమే. మహాత్మాగాంధీగారు దీనిపై ఒక ప్రత్యేకఉద్యమాన్ని నిర్మించారు, ఆయనను జాతిపితఅని అంటున్నాము. మేక ఆయనదృష్టిని ఆకర్షించింది. ఆయన మేకపాలు త్రాగేవారు. ఖరీదుతక్కువ దానికి విశిష్టమైనస్థానం కల్పించారు. చట్టానికి సంబంధించి cow means మేక అని వ్రాయడానికి వీలుంటుంది. అంతవరకైనా extend చేస్తే చాలాసంతోషంగా ఉంటుందని కనీసం ఆమేరకైనా చేయాలని కోరుతున్నాను. ఆవు ఎంత ప్రయోజనకారో, మేకకూడా అంతే ప్రయోజనకారి. Manure aspect చూచినా, పాల aspect చూచినా జాతిపిత ఇచ్చినస్థానాన్ని చూచినా మేకకూడా కొంతవరకు ప్రాధాన్యత వహిస్తుంది. ఈ చిన్న అమెండుమెంటును సూచిస్తూ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి: —అధ్యక్షా, ఈ డిబేటులో ఒవాసీగారు మాట్లాడకుండా ఉంటే బాగుండేది. ముస్లిములన్నారు, వారికి religious గా

"مذہباً گائے کشی کرنا ضروری ہے"

అనే పద్ధతిలో మాట్లాడారు. దానికి నేను ఆక్షేపణ తెలుపుతున్నాను.

ధర్మప్రకారంగాను, మతప్రకారంగాను ఆవులను వధ చేయాలని ఉందని చెపుతున్నపుడు ఆయన పూర్వీకులు ఖిలాఫత్ నడిచినపుడు ముస్లిములు గోహత్యచేయకూడదనే నిర్ణయానికి వచ్చారు ఆయన ఈ విధంగా ఎట్లామాట్లాడుతున్నారో నాకు అర్థం కాకుండా ఉన్నది. రజాకారుల పీరీడు పోయినా ఇటువంటి మనస్తత్వం ఇంకా ఉండడం సిగ్గుచేటు. రావణాసురుడు చనిపోయినతరువాత ఆయన అవశేషాలు అయోధ్యపట్టణం చేరినట్లు ఇటువంటి అభిప్రాయాలున్న ప్రజలు దేశంలో ఉన్నారంటేనే సిగ్గుచేటు ఇప్పటికైనా వారు అభిప్రాయాలు మార్చుకుంటే బాగుంటుంది. ఈ బిల్లు న్యాయంగా ధర్మంగా కాంగ్రెసు బెంచీలనుంచి రావలసిఉండె, ప్రభుత్వందిక్కునుంచి రావలసిఉండె, ప్రభుత్వంనుంచి రాకపోయినా ప్రభుత్వపక్షం support చేస్తున్నందుకు సంతోషకరం, మనం మహాత్మాగాంధీ వారసులమని అర్హతఉన్నా లేకపోయినా ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరుమీద నడిపించేవారికి మహాత్మగాంధీ సిద్ధాంతాలమీద ఏమైనా అభిమానం ఉన్నదాఅని అడుగుతున్నాను. దుస్తులుధరించినంత మాత్రంచేత, బాహ్యాలంకరణ చేసినంతమాత్రంచేత, ఖద్దరుగుడ్డ కట్టినంత మాత్రంచేత కాంగ్రెసు కాదు, నిజంగా కాంగ్రెసు ఎవరంటే ——

*Mr Chairman* —We are not discussing about the Congress now. Perhaps, it is in your heart.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి:—As a true Gandhian గా తెన్నేటి విశ్వనాథంగారు ప్రతిపాదించిన బిల్లును తు చా. తప్పకుండా ప్రభుత్వం ఒప్పుకోవాలి. ఈ విషయంలో ఎన్నిసార్లుగానో ఇచ్చిన assurances ఉన్నాయి. ఒవాసీగారు చెప్పినట్లు, మత సంబంధమైనవి విచారణచేయాలంటే ఆరుకోట్ల ముస్లిములకు సంబంధించే విచారణ చేయాలా, 40 కోట్ల హిందువులకు సంబంధించి విచారణచేయాలా అని అడుగు తున్నాను. ఆరుకోట్ల ముస్లిములు 40 కోట్ల హిందువుల కోర్కెకు అనుగుణంగా మెలగాలా, అక్కరలేదా అని అడుగుతున్నాను. ఇటువంటి భావాలున్న ఉపన్యాసాలు ఒవాసీగారు చేస్తే వాటిప్రభావం ప్రజలలో పడితే దానికి తీవ్రపరిణామాలు జరిగితే దానికి ఒవాసీగారు వారి జమాతువారే బాధ్యులుఅవుతారని చెబుతూ విరమిస్తున్నాను

శ్రీ కె. వి. నారాయణ రెడ్డి :— ఒవాసీగారి ఉపన్యాసాన్ని తెలుగులో translate చేయించాలని కోరుతున్నాను.

టెంపరరీ చైర్మన్ .— అవసరం లేదు, అందులోని భావం రామగోపాల రెడ్డిగారు చెప్పారు.

*Sri Ramachandra Rao Deshpande*:—On a point of submission Sir I think, the suggestion which is made by the hon Member is not warranted here because whatever Mr Owaisi has said is there and several replies are being given. In the light of that and also in the light of Mr. Ramgopal Reddy's speech, it is not necessary that it should be repeated.

شری سلطان صلاح الدین اویسی — میری تقریر کو آپ اکسپلائیٹ کر رہے ہیں - میں نہیں سمجھتا کہ میری تقریر میں میں نے ایسا کہا ہے ۔

میں نے یہ کہا ہے کہ مسلمانوں کے جذبات اس سے واستہ ہیں اس بل کو اس طرح سے نہیں پیش کرنا چاہئیے - آپ ایک رنگ دیکر کہ فسادات ہونگے تو دمہ دار آپ ہونگے- نظام آباد میں فسادات ہوئے دو کون آپ دمہ دار تھے میں دمہ دار تھا - یہ تمام چیریں جو آپ پیدا کررہے ہیں ایک رنگ دیکر آپ یہ سمجھتے ہیں کہ شاید اسطریقہ سے آپ مرعوب کرنا چاہرہے ہیں تو یہ باس بچکانی باتیں ہیں- میں نہں سمجھتا کہ اس طریمه کا کسی قسم سے .....

*Sri Ramachandra Rao Deshpande* —Just now the hon Member was saying that is all childish actions. All the Hon'ble Members here are responsible Members and they do realise their responsiblities and we are not expected to act childishly Therefore, what I suggest is that the very expression 'childish actions of the Members of the House' should be expunged and they should be withdrawn by the member.

شری سلطان صلاح الدین اویسی — صاحب میں نے یہ کہا ہے کہ اس طریقہ کے جو باتیں ہوئے ہیں بچے ڈر سکتے ہیں دوسروں کو آپ اس طریقہ کی باتوں سے مرعوب نہیں کرسکتے -

శ్రీ కె. వి. నారాయణ రెడ్డి.— ఏ సందర్భంలో childish అన్నారని అడుగుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు.— వారు అన్నమాటలు childish అన్నారు. It is for the Chair to decide about it.

The decision would be whether the used word 'childish' is Parliamentary or unparliamentary

*Sri Ramachandra Rao Deshpande* —It is not the only word 'childish' that is used. It is the actions of the Member in Nizamabad that have been referred to That means that actions of the Members are childish actions. Therefore, I say that we are here as Members who are responsible members and realising our own responsiblity. Also we have got our own duties to discharge. Therefore, we are not expected to act childishly here. Therefore, that expression is not warranted and it must be withdrawn.

*Mr. Chairman* —The point is this. It is true that he used the word 'childish' and in the process he has also wounded your feeling. It is for Mr Owaisi to choose his own words when he expressed his feelings In the process if he has hurted the feeling —the final decision would be whether the word 'childish' is parliamentary or unparliamentary and I would welcome your comment on that. Please enlighten me on that point.

*Sri Tenneti Viswanatham* :—Words are of two kinds Some are directly distinctive and some are indirectly distinctive. Therefore it depends upon the tone with which a word is uttered. Some times the

may utter words which will have a lot of meaning behind it. As he has spoken in Urdu I am not able to judge But he must have said something very strong Otherwise so many people would not react

శ్రీ కె. వి. నారాయణరెడ్డి —Childish అంటే silly అవుతుంది. Silly unparliamentary కదా.

మిస్టర్ చెర్మెన్ — వారు ఆ పదం ఉపయోగించకుండాఉంటే బాగుండేది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం·—Unparliamentary మాత్రమేకాకుండా slight distinction ఉంది- undesirable words కూడా ఉంటాయి.

شری سلطان صلاح الدین اویسی — کیا میں ایسا بولا ہوں - آپ کے جذبات کو اس طرح کی تکلیف ہورہی ہے- میں نے کہا کہ نظام‌آباد کے جو فسادات ہوئے ہیں اسکی ذمہ‌داری کون لینگے - یہ سب اس قسم کی حرکتیں ہیں کہ اس سے بچے ڈرسکتے ہیں - بچکانہ حرکتیں ہیں جو نظام‌آباد میں ہوئیں تو اس سے ممبر کو کیا تعلق - ممبر کے لئے نہیں کہے- اگر ممبر کیلئے کہیں گے تو وہ انکے جذبات کی بات ہے- اگر آپ اسکو بھی بولیںگے ممبر اس سے وابستہ ھی نہیں ہے تو آپ کے جذبات مجروح ہو رہے ہیں تو مجھے بڑا افسوس ہے-

श्री रामचदर राव देशपाड अध्यक्ष महोदय, इस विधयक का मैं हार्दिक समर्थन करता हू। इस सबन्ध में तीन दृष्टिकोन हैं। एक आर्थिक है, दूसरा धार्मिक आॅर तीसरा राजनीतिक दृष्टिकोन। अभी अभी इस विर्धयक पर धार्मिक दृष्टिकोन से चर्चा करने का प्रयत्न किया गया। और यह कहा गया कि असे समय जब कि आपात का प्रसग है अैसा वाद्यग्रहस्त विर्धयक नही आना चाहिये था। मै इससे सहमत नही हू। इस लिये कि यह समझने के लिये कोअी कारण नही है कि इस विधयक से केवल कोअी एक ही जाति या समाज को कष्ट होता ह। यह नही कहा जासकता कि इस बिल से विशषत' केवल मुसलिम लोग ही बचित होजायेंगे। मै यहा इस लिये कहरहा हू कि हमारे पास गोमास खानेवाले केवल मुसलिम ही नही हैं बल्कि अन्य लोग भी है जो इसका उपयोग करते है। इस लिये यह कहना कि किसी की धार्मिक भावनाओ को दुखाने के लिये यह विधयक लाया जारहा है और इसे एक एमरजनसी के समय अैसा बिल नही लाया जाना चाहिये यह कोअी समंजस्यता की बात नही है। गाय को गोमाता जो कहा जाता है उसके सबन्ध में आप धार्मिक भावनाओ को छोडिये लेकिन इसके साथ भारतीय सस्कृति का महत्व है। उपयुक्तता की दृष्टि से यथार्थता की दृष्टि से और आर्थिक दृष्टि से गाय भारतीय संस्कृति में समा गई है। इसका महत्व लोगों को अच्छी तरह से समझाने के लिय इसको धार्मिक रूप दिया गया है। भारत एक कृषि प्रधान देश है। कृषि को प्रगतिशील करने के लिय गाय का महत्व बढाना आवश्यक है। इस दृष्टि से यदि इसको गोमाता कहा गया है तो यह कोअी अनुचित बात नहीं है। इसकी

उपयुक्तता की दृष्टि से और आर्थिक दृष्टि से इसकी रक्षा करना और गोवंश बढाना आवश्यक होजाता है। और साथ ही इसके वध को रोकना भी आवश्यक है। विशेषत ऐसे समय में जब यह कहा गया है कि हमको अन्नधान बढाना है, गोवंश के बिना शायद ही हम यह लक्ष प्राप्त करसके। हमारे पास Agricultural Research Institutes की रिपोर्ट है जिनमें यह कहा गया है ट्रक्टर्स के मुकाबले मे जो खती बैलो कीजाती है यह ज्यादा अच्छी और लाभदायक होगी।

इन तमाम बातो को दृष्टि मे रखते हुअ मै इस बिल का समर्थन करता हू और निवेदन करता हू कि सब लोग इसका समर्थन करे।

శ్రీ పి. వి నరసింహారావు:— అధ్యక్షా ! ఈ బిల్లులో ఉన్నటువంటి విషయాలతో చాలమంది ఏకీభవిస్తారని అనడంలో సందేహంలేదు. కొందరికి అభిప్రాయ భేదంకూడా ఉండడానికి అవకాశం ఉంటుందేమో అనడంలోకూడా సందేహంలేదు దీనిగురించి మన అందరికి తెలుసును గత శాసనసభలో ఒక బిల్లు తీసుకొనిరావడం దానిమీద సెలెక్టు కమిటీకూడా ఎన్నుకోవడం ఆ సెలెక్టు కమిటీముందు ఆ బిల్లు చాల కాలంగా నలుగుతూ ఉండడం చివరకు పర్యవసానం ఏమీ తేలకుండా యిదివరకటి శాసనసభ రద్దుకావడం జరిగింది. పునః యిప్పుడు యీ బిల్లును తీసుకొనిరావడం జరిగింది. ఈ బిల్లులోని విషయానికి సంబంధించినట్టిదే ఒక బిల్లు ప్రభుత్వం తరపున తీసుకురావాలని ఉద్దేశించడం జరిగింది బిల్లుకూడా draft చేయడం జరిగింది. దానిని లా డిపార్టుమెంటువారుకూడా whet చేయడం జరిగింది. దాదాపు పూర్తి కావచ్చు. కాబట్టి ప్రభుత్వం తరపునుంచి యిటువంటిదే బిల్లు ఒకటి రాబోతున్నదని చెప్పేస్థితిలో వున్నాను. I am in a position to say. దానిదృష్ట్యా comprehensiveగా వస్తుంది కాబట్టి యిప్పుడు యీ బిల్లును మనం చర్చించడం అనవసరమేమో అనుకుంటాను. కాబట్టి దానిని గౌరవనీయులైన విశ్వనాథంగారు వాపసుతీసుకుంటే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. The Law Department is almost ready.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అధ్యక్షా ! క్రిందటి పర్యాయం ఒకమారు ఇటువంటి బిల్లు నేను introduce చేయటం, దానిపైన అప్పటి మినిస్టరుగారు మేమే అటువంటిది [illegible] తొందర, తప్పకుండా పెడుతున్నాం అంటే విత్ డ్రా చేశాను. [illegible] ఢిల్లీకి opinion కోసం పంపించామన్నారు, ఢిల్లీనుంచి [illegible] వచ్చిన తరువాత అంతవుండీ ఒప్పుకొన్నారు. చీఫ్ మినిస్టరుగారు ఒప్పు [illegible] బిల్లు అక్కడ ఉంది. నాకు తెలిసిన భోగట్టానుబట్టి సెషను ఆరంభం [illegible] బిల్లు తయారుగా ఉంది, ఈనాటికి యిచ్చిన list of business లో [illegible] ఉద్దేశ్యం మానుకుంటారేమో అనే అనుమానంతో బిల్లు తెచ్చాను. I can assure you that by the next session of the Assembly the Bill will be ready for introduction అని 12-12-64 తేదీన మినిస్టరు బలరామిరెడ్డిగారు వ్రాసిన ఉత్తరం నా దగ్గర ఉంది. చదవమంటే చదవగలను [illegible] దానిని ప్రతిపాదించడంకంటే సంతోషకరమైన విషయం ఏమీ లేదు,

దానికోసం చాతకపక్షిలాగ చూస్తున్నాం. వారు దయచేయకుండా ఉన్నారు. అయి పోయింది అయిపోయింది అనకుండా సెక్రటరీగారికి నోటీసు యిచ్చేస్తున్నాం అన్న మాట చెబితే నేను విత్‌డ్రా చేసుకోవచ్చు. ఆవిషయంగా కాకపోతే యిప్పటికి adjourn చేసేద్దాము. ఎప్పుడైతే నోటీసు యిస్తారో అప్పుడు withdraw చేస్తాను. ఎందుకంటే గవర్నమెంటు బిల్లు, నా బిల్లు సభముందు ఉన్నప్పుడు గవర్నమెంటు బిల్లుకి preference వస్తుంది.

శ్రీ పి. వి. నరసింహారావు:– Immediate గా యిప్పుడు నోటీసు ఇవ్వడం లేదు. బిల్లు దాదాపు రెడీ అయినది. The Law Department also has almost whetted it. Immediate గా చేసే విషయం లేదుగాని తేవాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. దానితో సంతృప్తిచెంది విత్‌డ్రా చేస్తే మంచిది. లేకపోతే public opinionకి పంపిస్తే మంచిది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—వారి పూర్వకంటె కూడా గట్టిగా "I assure you that the Bill will be ready for introduction" అని 12–12–64 తేదీన వ్రాశారు. దాదాపు సంవత్సరం కావస్తున్నది. నోటీసు యివ్వదలచుకున్నాం అని ఆ మాట అంటే సరిపోతుంది.

మిస్టర్ చైర్మన్:—వారు తయారుచేస్తున్నాం అంటున్నారు. తయారైన వెంటనే నోటీసు వస్తుంది. నోటీసులేకుండా ఎలాగూకాదు. దానికి delay అవుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—12–12–64 నుంచి యిప్పటికి దగ్గరదగ్గర 12/65 కి వస్తున్నాం. అందుచేత యిప్పుడు adjourn చేస్తాము.

*Mr. Chairman*:—I do not think there is any scope to adjourn the motion of the Bill at any stage.

*Sri Tenneti Viswanatham.*—He can simply move and pass on to the next item.

*Mr. Chairman.*—So far as I can see it cannot be done.

*Sri Tenneti Viswanatham.*—Let us postpone and pass on to the next item. Let us refer it to public opinion.

*Mr. Chairman.*—What does the Government say?

*Sri Tenneti Viswanatham*:—We are prepared to refer it to public opinion. We can postpone discussion on the Bill and pass on to the next item.

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి):—అధ్యక్షా: తమరన్నట్లు యిది adjourn చేయవచ్చు. వారు withdraw చేసుకోవడానికి కష్టంగా ఉంటే adjourn చేయవచ్చు. లేదంటారా సాధారణంగా మేము ఏదైనా బిల్లు పెడితే అపోజిషన్ వారు ఒక amendment తెస్తుంటారు.—'It may be referred to public opinion' అని.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అది ఎందుచేత అంటున్నారో నాకు తెలియదు. గవర్నమెంటు బిల్లు రెడీగా ఉన్నదంటూ "It may be referred to public opinion'' అంటే self-contradictory అవుతుందేమో ఆలోచించాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఎంత మంచి బిల్లు అని అనుకొనడానికి అవకాశమున్నా, కొంత controversy అనేది వుంది. అందుచేత 'may be adjourned' అని చెప్పండి. లేక public opinion కి refer చేయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—Referring to the public opinion అంటే గవర్నమెంట్ బిల్లు రెడీగా వుందని చెప్పి, మరల అలా అంటే గవర్నమెంటు వెనుక అడుగు వేస్తున్నారనే భావము వస్తుంది అది మంచిది కాదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది కొంచెము sentiments కి సంబంధించి వుంది. So let it go before the public.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—Adjourn చేస్తాము. ప్రభుత్వము తీసుకొని రాగానే ఇది పోతుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.—వారి యిష్టము.

*Sri Ramachandra Rao Despande*:—Sir I move:

"That the discussion on the Cows and She-Buffaloes Slaughter Prohibition Bill, 1965 be adjourned and the next item in the agenda be taken up for consideration".

*Mr. Chairman*: Motion moved.

(Pause).

*Mr. Chairman*:—The question is:

"That the discussion on the Cows and She-Buffaloes Slaughter Prohibitin Bill, 1965 be adjourned and the next item in the agenda be taken up for consideration."

The motion was adropted.

*Mr. Chairman*:—Then when does this come before the Assembly.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మేము మళ్లీ notice ఇచ్చినపుడు వస్తుంది.

THE ANDHRA PRADESH LEGISLATIVE PROCEEDINGS PROTECTION OF PUBLICATION BILL, 1966.

*Sri Vavilala Gopalakrishnayya*.—Sir I beg to move.

That the Andhra Pradesh Legislative Proceedings (Protection of Publication) Bill, 1965 be read a first time.

*Mr. Chairman*:— Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, డెమక్రసీలో పత్రిక చాల ప్రధానమైనది. పత్రికలలో వార్తలు వేస్తున్నపుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌కి కాని పార్లమెంటు ప్రొసీడింగ్స్‌కి కాని సరాసరి పత్రికలలో వేస్తే వారికి protection లేదు. కొన్ని సందర్భాలలో న్యాయముగా వేస్తున్నారు. మనము serious గా తీసుకొనడము లేదు. మనము అసెంబ్లీ చేసిన ఉపన్యాసానికి protection వుంది. శాసనంపేర జరిగిన proceedings కి protection వుంది. కాని ఆ రిపోర్టు నమ్మకముగా accurate గా అదే అచ్చు వేసినప్పటికి ఎవరైన ఎవరిపైన అయినా నేరారోపణలు చేసినవాటిల్లో వున్నట్లయితే వారికి మానభంగము వచ్చిందనో గౌరవమునకు నష్టము వచ్చినదనో దావా వేసుకోడానికి అవకాశము వుంది. ఇంగ్లండులో దానికి చాల బిల్లులు తీసుకొని వచ్చారు. ఈ ఇబ్బంది వున్నదనే అభిప్రాయముతో మన పార్లమెంటు కూడ ఫిరోజ్ గాంధిగారు శాసనసభలకు, పార్లమెంటుకు కలిపి non-official bill ని తీసుకొని వచ్చినపుడు పార్లమెంటు వరకే pass చేస్తే correct అవుతుంది: లెజిస్లేచరుకు సంబంధించి వారే చేసుకోవాలని సెలెక్టు కమిటీ స్టేజీలో మళ్లీ మార్పుచేసి పార్లమెంటువరకు వారు act చేసుకొని, లెజిస్లేచరుకు సంబంధించినంతవరకు వదిలిపెట్టడం జరిగింది. మద్రాసు అసెంబ్లీలో ఇలాంటిది pass చేశారు. మన అసెంబ్లీలో నాలుగవ మాటో, 5 వ మాటో జ్ఞాపకములేదు—move చేస్తున్నాను. First stage లోనే ఎత్తివేశారనుకోండి. తరువాత stage కి వచ్చేటప్పటికి 2, 3 సార్లు వారే ఈ బిల్లును తీసుకొనిరా వస్తున్నా మని అన్నారు. ఇంకొకసారి మనము తీసుకొని రావడము కరెక్టా, పార్లమెంటుకు మనము అంతవరకు అధికారమిస్తే వారు తీసుకొనిరావడము కరెక్టా constitutional and legal position వుంది దాన్ని గురించి మేము ఆలోచిస్తున్నాము అన్నారు. తరువాత consult చేసి త్వరగా తెస్తామని వారు అన్నారు. అప్పుడు నేను withdraw చేశాను— కాని ఇంత వరకు తీసుకొనిరాలేదు. సిద్ధాంత రీత్యా ఇండియా మొత్తము మీద ఒప్పుకొన్నదే. ఆచరణ రీత్యా అమలు జరగడము లేదు. ఇది మన దేశములోనేకాదు, ఇంగ్లండులో వేరే ఒక శాసనముద్వారా protection ఇవ్వడము జరిగింది. అమెరికాలోని అరిజోనా, కాలిఫోర్నియా, జార్జియా, మెనేస్టా, [illegible], న్యూజెర్సీ, న్యూమెక్సికో, న్యూయార్కు, నార్తుడెకోటా, ఓహియో, ఓర్లహామా, టెక్సాస్, సౌత్‌డెకోటా, ఉతా వాషింగ్టన్, విస్కాన్‌సిన్ అన్ని స్టేట్సు ఈ బిల్లును తీసుకొని వచ్చినవి. ఈ Act ఫ్రాన్సు, స్విట్జర్లాండు, ఆస్ట్రేలియా, కెనడాలలో వుంది. ఇండియా గవర్నమెంటు కూడ Act చేసినది. నర్చిలైబు కేసు విషయము వచ్చినపుడు దానిలో ఒక శాసన సభ్యుడు శాసనసభలో ఉపన్యాసము చేసినది అదే పత్రికలలో వేశారు ఆయన అనుకొన్నారు నేను శాసన సభ్యుణ్ణి కనుక ఇక్కడ మాట్లాడి నపుడు అది పత్రికలలో వేస్తే—సాధారణముగా ఎవరూ అభ్యంతరము చెప్పడము లేదు— అభ్యంతరము పెట్టనంతవరకు పత్రికలవారికి స్వేచ్ఛ వుంది. చాల సంతోషము. [illegible] వుండడము న్యాయము అది నిర్వహిస్తున్నారు. ఎవరైనా వచ్చి అభ్యంతరము చెపితే అయ్యా, అసెంబ్లీలో చెప్పారు అప్పటికి అసెంబ్లీకి protection వుంది కాని [illegible] లేదు అన్నట్లయితే డెమక్రసీలో పత్రిక ప్రధాన భాగము అని, డెమక్రసీకి

బాలుగవ అంగముగా తీసుకొంటున్నాము. ఆ స్వతంత్రము విచ్ఛిన్నమైతే మొత్తము అంతా పోతుంది. శాసనసభలో కాని, పార్లమెంటులో కాని చేసిన ప్రసంగాలను ఎంత ఎక్కువగా వేస్తే ప్రజలు అంత అభిరుచితో చదువుతారు పత్రికలు ఎక్కువ ప్రచారమవుతాయి. Public opinion mould అవుతుంది రాజకీయ నిర్ణయము ప్రజలు చేయుడానికి కావలసిన స్థాయి వారికి వస్తుంది అది లేకపోతే నష్టము వస్తుంది. ఒక శాసన సభ్యుడు బీహారు అసెంబ్లీలో మాట్లాడారు ఆ ఉపన్యాసమే తన పత్రికలో వేసుకొంటే ఆయనపైన case తీసుకొని వచ్చారు "అసెంబ్లీ మాట్లాడాను కదా అందువల్ల వేశాను" అన్నారు. "నువ్వు రెండుగా జ్ఞాపకముంచుకో ఒకటి శాసన సభ్యుడివి, 2. పత్రికా సంపాదకుడివి. నువ్వు శాసన సభ్యుడిగా శాసనసభలో మాట్లాడినప్పుడు నీకు పూర్తిగా protection వుంది కాని మళ్లీ పత్రికలలో వేసినప్పుడు ఒకవేళ నువ్వు ఆ పేరుగల వాడవయినప్పటికీ శాసనసభలో నీకు ఇచ్చిన హక్కు మాత్రం దీనికి లేదు" అని అన్నారు. అది హైకోర్టునుంచి సుప్రీమ్ కోర్టుకు వెళ్లినది. సుప్రీమ్ కోర్టు నిర్ణయించినది ఏమంటే శాసనసభవరకు protection వుంది. దానిని ఎవరూ ముట్టుకోలేరు అని దానికి ఇంకొక వైపు తీసుకొని వచ్చారు. ఎప్పుడైతే ఈ మాట చెప్పారో అప్పుడు వారు ఏమి అన్నారంటే—బయట ఎప్పుడైతే తప్పు అయినదో లోపల కూడ తప్పు అని ఇతరు ప్రారంభించారు. శాసన సభలో చెప్పిందానికి కూడ privilege లేదు అన్నారు కాని శాసనసభలో చెప్పిన దానికి privilege వుంది. అందువల్ల ఎవరూ ముట్టుకోడానికి వీలులేదు. శాసనసభ బయట ప్రకటించినది తప్పు అవుతుంది. దానికి protection లేదని చెప్పారు. ఇలాంటి కొన్ని కేసులు జరిగినవి. జరిగిన కేసులు అన్నింటికి మార్పులు తీసుకువచ్చి చివరకు పార్లమెంటులో ఆ అభిప్రాయాన్ని తీసుకొని రావడము జరిగింది. మన privileges question వచ్చినప్పుడు constitution లో అసెంబ్లీకి ఒక privilege ఇచ్చారు అంతకు ముందు వరకు బ్రిటీష్ పార్లమెంటులో ఏ పద్ధతులున్నవో అవి శాసనసభ్యులకు కూడ అను వర్తిస్తాయని. కాని తరువాత వారికి అను వర్తించడంలేదు అందువల్ల మనము శాసనసభలో మాట్లాడిన ఉపన్యాసమంతా కూడ పత్రికలలో ప్రకటించడానికి సర్వాధికారాలు వుంచేసే పత్రికా స్వాతంత్ర్యమువుంటుంది.

In the statement of objects and reasons, I have said like this: "In the interests of furtherance of the cause and growth of healthy democracy and freedom of speech and also good working of the Parliamentary Practice, the Indian Parliament has given protection to the pubication of the reports of its proceedings in the Press by Law. But this Act is not able to give protection to the publication of the reports of the Proceedings of the State Legislatures. As such it is found expedient to provide protection of the publication of the reports of the Proceedings of the Andhra Pradesh Legislature by an enactment. Hence this Bill..." అందువల్ల దీనిలో వున్నది ఏమిటంటే మనకు వున్న దానికి ఇక్కడ శాసనసభలో ఎలా చర్చలన్నీ చేయవచ్చునని వుంది. ఇంకో పాయింట్ కూడా వుంది, ఎవరైనా

ప్రత్యేకంగా ఒకరిని బ్లాక్‌మెయిల్ చేయటానికో లేక అతని యొక్క ప్రైవేట్‌కి భంగం కలుగ చేయటానికో ఎక్కడయినా వేస్తే ఏమౌతుందన్నారు. దానికి ప్రొటెక్షన్ వుంది అతను దురుద్దేశంలో చేసినట్లు ప్రూవ్ అయితే పత్రికా స్వాతంత్ర్యం కాని; ఇతర స్వాతంత్ర్యాలు కాని ఇంకోరిని ప్రత్యేకంగా వ్యక్తిగా వెల్లిపై చేసి అతడ్ని నష్టపరచి అపఖ్యాతి చేయటానికిగా వుండకూడదు. అతను చేసిన పనులు మీద వుండాలి కాని అతన్ని వ్యక్తిగతంగా రాకూడదనేది ప్రధాన సిద్ధాంతం. "No person shall be liable to any proceeding, civil or criminal, in any Court in respect of the publication in a news paper of a substantially true report of any proceedings of either House of the Andhra Pradesh Legislature, unless the publication is proved to have been made with malice" అది కూడా మనం ప్రొటెక్షన్ ఇస్తున్నాము దేనికంటే ఎవరినైనా కావాలనుకొని ఇవాళ అనేక పత్రికలు వస్తున్నాయి, ఏమి పని లేకపోయినా ఊరికే తిట్టటం మొదలుపెడతాయి అవి మనం చదవమనుకోండి, వాటి గురించి ఆలోచించటం పొరపాటే. వాటికి కూడా ప్రొటెక్షన్ ఇస్తామని దురభిప్రాయం పడవలసిన అవసరంలేదు న్యాయమైన శాసనసభా రిపోర్ట్సు ఏవి అవసరం వుంటాయో వాటన్నింటిని మొత్తం కంటెస్టు ఇచ్చి మొత్తంగా వేయాలి. లేకపోతే చిన్న పాయింట్ తీసుకొని అపఖ్యాతి చేయటానికి చిన్న సెంటెన్స్ వేస్తే అవతలివాడు అయ్యా, ప్రొసీడింగ్స్‌ను ట్రస్టు వర్దీగా పబ్లిష్ చేసింది కాదండీ, బోనఫైడీతోటి నన్ను మాత్రమే చేశాడు అంటే అది కోర్టు నిర్ణయించుకోటానికి అధికారం వుంది. అందువల్ల వ్యక్తులను బిలీవ్ చేసే పద్ధతి దానికి మాత్రమే ప్రొటెక్షన్ ఇవ్వటం న్యాయం కాదు; ఇవ్వటలచుకోలేదు, పార్లమెంటులో కూడా ఇవ్వలేదు. ఇతర దేశాలలో కూడా లేదు. వేరు మనవిచేసేది ఏమిటంటే ఈ బిల్లును ప్రభుత్వం సిద్ధాంత రీత్యా ఒప్పుకొన్నది. పార్లమెంటులో అమలు జరిపింది మనం ఉద్దేశించాము. కనుక దీనిని అంగీకరించాలని కోరుతున్నాను. దీనిగురించి ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు మనం ప్రిన్సిపుల్ ఎగ్రీడ్, ధిటైల్స్‌లో కూడా అంత తేడా లేదు. గవర్నమెంటు దీనితో అంగీకరిస్తున్నది అయితే వారు చెప్పేది గవర్నమెంటుకు ఎప్పుడూ ఔట్‌స్టాండింగ్ ప్రామిసెస్ వుంటూ వుంటాయి. ఎప్పుడు అడిగినా సరే మేము ప్రామిస్ చేశాము కదా అంటారు అది ఎప్పుడు ఫుల్‌ఫిల్ అవుతుందో తెలియదు. క్రిందటి శాసనసభలో వచ్చినప్పుడు చెప్పారు. మళ్లీ చెప్పారు, ఇప్పుడు మళ్లీ చేస్తాము అంటారేమో, మేము అడిగినప్పుడల్లా చేస్తాము అంటారు, తరువాత నిద్రపోతారు. దానికి గత్యంతరం ఏమైనా వున్నదా? విశ్వనాథంగారు చెప్పిన పాయింట్ కరెక్టు మీరు చేసిన ప్రామిసెస్ అన్నీ ఎప్పుడు ఫుల్‌ఫిల్ చేసుకుంటారని? ఆ ప్రామిసెస్ ఫుల్‌ఫిల్ చేసుకోటానికి ఈ బిల్లు నష్టం కాదు గవర్నమెంటు తీసుకురావాలంటే. ఈ బిల్లులో మార్పులు తీసుకురావాలంటే ఏమి అభ్యంతరము లేదు. ఇంతకంటె ఎక్కువ మార్పు లేదని నా అభిప్రాయం. సెల్ఫ్ సఫిషియంట్‌గానూ, సెల్ఫ్ ఎక్స్‌ప్లనేటరీగానూ, సెల్ఫ్ ఇంప్లిసిట్‌గానూ బిల్లు వుంది అందులో సందేహం లేదు. బిల్లు క్లియర్‌గా వుందనటంలో అనుమానం లేదు లీగల్ పొజిషన్‌లో ఏవిధంగా డ్రాఫ్టింగ్ వుండాలో అలాగే వుంది కాని దీనిలో పొరపాటు లేదని చెబుతున్నాను. ఎడిషనల్‌గా కాపీ

మెంట్ చేయటానికి కావాలనుకొంటే ఎమెండ్‌మెంట్ క్రింద గవర్నమెంటు తీసుకు రావచ్చు కనుక ఈ బిల్లును ఫస్ట్ స్టేజిలో అంగీకరించాలని శాసన సభ్యులను, ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు . . అధ్యక్షా, బిల్లు వివరాలన్నీ వచ్చాయి కనుక దీనిని గురించి చెప్పవలసిన అవసరం లేదు. ముఖ్యంగా ప్రజాస్వామ్యం, అభిప్రాయ విస్తరణ వివరాలు వగైరాలలో కూడా ఇక్కడ జరిగిన తరువాత ఎక్కడైనా, ఎదైనా ఇబ్బంది వచ్చినప్పుడు ఆ మాటలు తొలగించటం ఇప్పుడు చూస్తున్నాము. సామాన్యంగా ఇక్కడ జరిగిన ఉపన్యాసాలు హుందాతనంగా, చక్కగా, మంచి స్థాయిలో వున్నవన్న సంగతి తమకు తెలిసిందే. అవి యాజ్ ఇట్ ఈజ్‌గా ప్రకటించి వుంటే ఇతరత్రా ప్రస్తుతం వున్న చట్టాల వల్ల ఏ బాధా లేకుండా వుండటం ప్రధానోద్దేశ్యంగా కన్పిస్తున్నది. పార్లమెంటులో ఇటువంటి సౌకర్యాన్ని కలుగచేసినప్పుడు, మనకు ఇబ్బంది లేదు. దానిలో ముఖ్యంగా నాన్ అఫిషియల్ డే నాడు ఇటువంటి చక్కని బిల్లు రావటం ముదావాహం, ఇవాళ లా మినిష్టరుగారు వున్నారు. నాన్ అఫిషియల్ డే లా మినిష్టరుగారి డే గా తయారైనది. ఒకటి రెండు ఎస్యూరెన్స్‌స్ ఇచ్చి సంతోష పెట్టారు. కనుక ఈ బిల్లును స్ట్రెయిట్ అవెగా ఒప్పుకొంటారని, సెంటర్‌తో వున్న లక్షణ ఇక్కడకూడా వుంటుందని ఆశిస్తూ అటువంటి సౌకర్యం కలుగ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి నరసింహారావు :—అధ్యక్షా, ఈ బిల్లుసు గురించి అభిప్రాయభేదం లేదు. కాని ఇదివరలో దీనిని పరిశీలించినప్పుడు కొన్ని విషయాలు తెలిసివచ్చాయి. ఏమంటే శాసనసభలో మనం దీనిని పాస్‌చేస్తే దీని ఉపయోగం సమగ్రంగా వుండదు. అసమగ్రంగా వుంటుంది అని, మనం ఇచ్చే ప్రొటెక్షన్ రెహమాన్ దక్కన్ కో, దక్కన్ క్రానికల్ కో, లేక బెజవాడ నుండి వచ్చే పత్రికలకో వర్తిస్తుంది కాని హిందూ, హిందూస్థాన్ టైమ్స్ అంటే మన స్టేట్ బయట నుండి వచ్చే పత్రికలకు వర్తించదు. ఈ ప్రొటక్షన్ వారికి మనం ఇవ్వలేము కాబట్టి ఇది అసమగ్రంగా వుంటుంది పార్లమెంటులో చేసినట్లయితే యావత్తు భారతదేశానికి ఎసంబ్లి, పార్లమెంటు అనే విచక్షణ లేకుండా అన్ని పత్రికలకు వర్తిస్తుంది కనుక అది చేసే అధికారం మీకు వుందని మేము మళ్లీ వారికి వ్రాయటం జరిగింది. ఇదివరకు ఫిరోజ్ గాంధి తెచ్చిన దానికి వారు తెచ్చిన స్వరూపంలో ఒప్పుకోక పార్లమెంటు వరకు మాత్రమే ఒప్పుకొని ఎసంబ్లీలో వారు ఒప్పుకోలేదు, ఆమోదించలేదు. మీరు చేస్తే బాగుంటుంది, మేము చేయటానికి అభ్యంతరంలేదు కాని మేము చేస్తే అది అసక్రమంగా వుంటుంది. మీరు చేస్తే సమగ్రంగా వుంటుంది కనుక మీరు చేయవలసిందని మేము వారికి వ్రాశాము వారు దానికి ప్రస్తుతం అన్ని స్టేట్స్‌కు సంబంధించినంతవరకు మేము బిల్లు తీసుకురావాలనే ఉద్దేశ్యం వున్నప్పటికీ అది ఇప్పట్లో అయ్యేట్లు లేదు. అనేక స్టేట్ గవర్నమెంట్సు నుండి మాకు ఆమోదం రాలేదు, కనుక వెంటనే తెచ్చే స్థితిలో లేము అని వ్రాశారు. ఆ ప్రత్యుత్తరం వారి నుండి వచ్చిన తరువాత సమగ్రం

అసమగ్రం కాని వున్నంతలో మనమే ఇక్కడ ఒక బిల్లు తేవటం మంచిదని ప్రభుత్వం నిర్ణయం చేయటం జరిగింది బిల్లు తయారవుతుంది. కేవలం దీనిని పుటాఫ్ చేయటానికి చెప్పేమాట కాదు ఈ ప్రిన్సిపల్‌తో ఏకీభవిస్తున్నాము. కాకపోతే మన షెడ్యూల్ ఆఫ్ ది ఎసంబ్లిలో ఆ ప్రోగ్రాం ఎక్కడ ఫిట్టింగ్ చేయగలుగుతామో అది వేరే విషయం కాని వట్టిగా పోస్టుపోన్ చేయాలని గోపాలకృష్ణయ్యగారి బిల్లు ఇక్కడ పాస్ కాకుండా అడ్డు తగలాలని చెప్పేమాట కాదు సమగ్రంగా దీనిలో వున్న విషయాలన్నీ ఆలోచించి వారి బిల్లును దృష్టిలో పెట్టుకొని కాంప్రెహెన్సివ్‌గా తీసుకురావటానికి ప్రయత్నిస్తాము. మేము చేసే మేరకు తప్పకుండా అతి శీఘ్రకాలంలో తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాము ఫయిల్‌లో నోటింగ్ చూస్తే తెలుస్తున్నది. ఇది చేయవద్దనే ఉద్దేశం ఎవరికి లేదు. ముఖ్యమంత్రిగారు దీనిని ఆమోదించి వున్నారు. ఇట్ ఈజ్ ఒన్లీ ది యాక్ట్యువల్ ప్రోసెస్ ఇంట్రడ్యూస్ చేయటంకాని, నోటీసు ఇవ్వటం కాని అది మాత్రం తరువాత వుందని మనవిచేస్తున్నాను. కాబట్టి వారు విత్‌డ్రా చేసుకొంటే మంచిది. లేకపోతే ఇంతకుముందు వున్న బిల్లును ఎట్లా ఎడ్జరన్ చేశారో అలాగే దీనిని కూడా వాయిదా వేసుకొన్నా మంచిది. ప్రభుత్వం ఈ బిల్లును తప్పకుండా తేవాలనే ఉద్దేశంలో వున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు చెప్పిన మాటలు విశ్వశిస్తున్నాను.

Sir I move:

"That discussion on the Andhra Pradesh Legislative Proceedings (Protection of Publication) Bill, 1965 be adjourned and the next item in the agenda be taken up for consideration."

*Mr. Chairman* .—Motion moved.

(*Pause*).

*Mr Chairman*:—The question is:

"That discussion on the Andhra Pradesh Legislative Proceedings (Protection of Publication) Bill, 1965 be adjourned and the next item in the agenda be taken up for consideration."

The motion was adopted.

## THE ANDHRA PRADESH PRESERVATION OF PARKS, PLAY FIELDS, OPEN SPACES AND CHILDREN'S CORNER BILL, 1965,

*Sri Vavilala Gopalakrishnayya*·—Sir; I beg leave to introduce the Andhra Pradesh Preservation of Parks, Play Fields, Open Spaces and Children's Corner Bill, 1965.

*Mr. Chairman*:—Motion moved.

(*Pause*)

*Mr. Chairman*·—The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Preservation of Parks, Play Fields, Open Spaces and Children's Corner Bill, 1965,"

The motion was adopted.

## The Madras Animals and Birds Sacrifices Prohibition (Andhra Pradesh Amendment) Bill, 1965.

*Sri Tenneti Viswanatham* :—Sir, I beg leave to introduce the Madras Animals and Birds Sacrifices Prohibition (Andhra Pradesh Amendment) Bill, 1965.

*Mr Chairman* :—Motion moved

(*Pause*)

*Mr. Chairman* :—The question.

"That leave be granted to introduce the Madras Animals and Birds sacrifices Prohibition (Andhra Pradesh Amendment) Bill 1965

The motion was adopted.

## NON OFFICIAL RESOLUTIONS

### *re* Nationalisation of Private Scheduled Banks

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి:—అధ్యక్షా, బ్యాంకు తనవిధులను సరిగా నిర్వహించ లేదని యీ బిల్లు తేవడమైంది. స్వతంత్ర పార్టీ సిద్ధాంత రూపకంగా చేసిందికాదు అయితే అమెరికా ఇంగ్లాండులలో బ్యాంకులు nationalise కాలేదు. అయినా అక్కడ వుండేటటువంటి బ్యాంకర్లు తమ బాధ్యతను గుర్తించి సక్రమంగా పనిచేస్తున్నారు కనుక సరిపోయింది. ఆ విధంగా మన దేశంలో వారు పని చేయడంలేదు. ఈ విషయాన్ని కొన్ని figures ద్వారా తమముందు వుంచదలచుకున్నాను ఎక్కువగా credit facilities పట్టణ ప్రాంతాలలో ఉన్నవారికి ఎక్కువగా యిస్తున్నారనే విషయం యీ figures ద్వారా మనకు స్పష్టంగా తెలుస్తుంది. పెద్దపెద్ద industrialists కు యీ బ్యాంకులు అప్పులు రూపంలో యిస్తున్నాయి. అంతేగాని బీద ప్రజానీకానికి జీవనాధారం అనుకున్న పంచవర్ష ప్రణాళికలకు ఎంతవరకు వీరు యిస్తున్నారో అన్న విషయం యీ figures ద్వారా మనకు అర్థం అవుతుంది. అందుకే తమకు కొన్ని figures వినిపిస్తాను 1951 వ సంవత్సరంలో బ్యాంకులు agricultural sector కు అడ్వాన్సు చేసింది 13 కోట్ల రూపాయలు. దీనికి వ్యతిరేకంగా industrialists పెద్ద పెద్ద వ్యాపారస్తులకు 579 కోట్ల రూపాయలు యివ్వబడింది. 1962–63 వ సంవత్సరం వచ్చేటప్పటికి agricultural sector కు యిచ్చినది 13 కోట్ల నుంచి 4 కోట్లకు పడిపోయింది. అంటే 1951 లో agricultural sector కు అడ్వాన్సు చేసిన డబ్బు 2.2% ఉండగా 1962–63 వ సం॥ వచ్చేటప్పటికి 0 7% కు పడిపోయింది. నూరు రూపాయలు 30 పైసలకు పడిపోయింది. అందుచేత బ్యాంకులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూలేవు. అందుచేత యీ బ్యాంకులను జాతీయం చేయాలని నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకొకటి ఏమంటే మన agriculture యింత వెనుకబడి ఉండడానికి కారణం అధికంగా ఏ ఏర్పాట్లయితే జరగవలెనో అవి జరగడంలేదు. 1800 కోట్ల రూపాయలు agriculture కు అవసరంకాగా

రిజర్వు బ్యాంకుద్వారా co-operative sector ద్వారా 225 కోట్ల రూపాయలు మాత్రమే దొరుకుతున్నాయి మిగతా డబ్బుకు పెద్ద వడ్డీ వ్యాపారస్తులమీద ఆధార పడవలసి వస్తుంది అందువలన యిప్పుడు మన దేశంలోని economy చూస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 45% యీ agricultural sector నుండే వస్తోంది. అయితే agricultural sector పై ఆధారపడేవారి సంఖ్య 70% of the population. ఈ బ్యాంకులు agricultural sector కు యింత meagre amount యిస్తున్నాయి. అంటే తన బాధ్యతను నిర్వహించలేవన్నమాట వారు గ్రామాలలో బ్యాంకులు పెట్టదలచుకోలేదు గాని పట్టణాలలో వడ్డీ వ్యాపారం చేసేవారికి మాత్రం advance చేస్తున్నారు రైతువారి చేతులలో చిక్కితే రైతుకు విమోచనలేదు. మన agricultural production దెబ్బ తింటుంది. ముఖ్యంగా ప్రభుత్వం సోషలిజం కావాలని అంటున్నది. ఆ సోషలిజం day in and day out కావాలని ప్రభుత్వం అంటోంది. అందుచేత ఆ సోషలిజాన్ని తొందరగా ఆచరణలో పెట్టాలంటె అంతకంటె మార్గం లేదు. రెండవది ఆకాశాన్ని అంటుతున్న ధరలను అరికట్టాలంటే యీ బ్యాంకులను జాతీయం చేయవలసి వుంటుంది. అంతేకాకుండా మన ప్రజలమీద వుండే ఋణ భారాన్ని తగ్గించాలన్నాకూడా యీ banks ను nationalise చేయవలసి వస్తుంది. తమకు తెలుసును అధ్యక్షా, మన దేశంలో పెద్ద మొత్తంలో అనగా నాలుగు వేల కోట్ల రూపాయలవరకు black money చలామణిలో వుందని అనుకుంటున్నారు. అసలు యీ black money ఎప్పుడు ఆరంభం అయిందంటె 1939 నుంచి 45 వరకు రెండవ ప్రపంచ యుద్ధం జరిగిన కాలంలో యిది ఆరంభం అయింది. అప్పటినుంచి యిది బ్యాంకర్లచేత పోషింపబడుతోంది. అందుకే అన్నారు black money is the product of war time అని. మన దేశంలో ఈ black money దాచేవారి సంఖ్య అధికమైంది. దీనికి బ్యాంకులయొక్క అండదండలు ఉన్నాయి. డబ్బురూపంలోనూ, బంగారంవల్ల ధనం దాచుకోవడానికి అవకాశాలను యీ బ్యాంకర్లు కల్పిస్తున్నారు. కేవలం డబ్బుగలవారి శ్రేయస్సు, స్వార్థంకోసమే యీ బ్యాంకులు ఉపయోగ పడుతున్నాయి కాబట్టి వీటిని nationalise చేయాలని కోరుతున్నాము. ఇప్పటికి సుమారు 4 వేల కోట్ల రూపాయలు circulation లో వుంటుంటే యీ [illegible] వున్నదో మనకు తెలియకుండా అనేది మనం ఆలోచనచేయాలి. ఈ బ్యాంకులు సామాన్య మైన రైతులకు అప్పులు ఇవ్వడంలేదు. చిన్న చిన్న బ్యాంకర్లకు వడ్డీలకోసం advances యిస్తున్నారు. ఆ విధంగా ఎక్కువగా లాభాలు సంపాదిస్తున్నారు. ప్రభుత్వానికి యీ విషయము తెలుసును. ప్రభుత్వానికి పైకం కావాలని అనుకొన్నప్పుడు ప్రభుత్వ security లో invest చేయమని యీ బ్యాంకర్లను కోరవలసి వస్తోంది. మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్నోసార్లు మన targets fulfil కావడానికి 6 నుండి 12 గంటల కంటె ఎక్కువ time తీసుకొనడం జరుగలేదు. కాని యీ బ్యాంకులయొక్క attitude వలన ప్రభుత్వం 3 రోజులు, 4 రోజులు వరకు time extend చేసి ప్రభుత్వ securities లో invest చేయమని వీరిని కోరవలసిన అవసరం ఏర్పడుతోంది. ఈ రకంగా గవర్నమెంటును చాలవరకు యీ బ్యాంకులు నిర్లక్ష్యం చేస్తున్నాయి. యీ black money circulation ను అరికట్టాలంటె వకాలంలో

ప్రభుత్వానికి అప్పులు దొరకాలంటే ప్రభుత్వ securities లని, డబ్బురావాలంటే యీ బ్యాంకులను జాతీయంచెయ్యాలి. దీనిమూలంగా ప్రభుత్వానికి సంవత్సరానికి 31 కోట్ల రూపాయలు ఆదాయంవస్తుంది మన జి. సి. కొండయ్యగారు మాట్లాడుతూ జాతీయంచేసిన సంస్థలు ఏవీ సరిగ్గా పనిచేయడంలేదని చెప్పారు. ఉదాహరణకు R.T.C. Corporation సరిగ్గా పనిచేయడంలేదని చెప్పారు. L I C. బాగా పనిచేస్తోంది అనుకోండి. ఈ జాతీయం చేయబడినసంస్థలు కూడా ఆ సంస్థలయొక్క స్థాయినిబట్టి నడుస్తున్నాయి. ఎటిని నడిపించడానికి మంచిస్థాయిలో వున్నవారిని పెట్టితే బాగానడుస్తున్నాయి. గవర్నమెంటు జాతీయంచేసిన సంస్థలు సరిగ్గా నడవడం లేవంటె గవర్నమెంటుకే ఆ అపకీర్తి. గవర్నమెంటు తన inefficiency ను ఒప్పుకో వలసి వస్తుంది. ఈ విషయం మేము మాట్లాడివుండవలసిందిగాని కాంగ్రెసు బెంచీలనుండికాదు. ఈ Nationalisation policy లేకపోవడంవలన బీదవారు కుచేలులు అవుతున్నారు. శ్రీమంతులు కుబేర్లు అవుతున్నారు. దీనిని అరికట్టాలంటే జాతీయంచేయడము చాలాఅవసరము ఉదాహరణకు బ్యాంకు ఆఫీసర్లు ఉన్నారు. వారిఆధ్వర్యంలో బ్యాంకులు చాలా బాగాపనిచేస్తున్నాయి అంతమాత్రంచేత ప్రభుత్వం చేస్తే యీ ఆఫీసర్లు resign చేయరుకదా? కాదుఅంటే management మాత్రం మారుతుంది. ఇప్పుడు చదువులేని ఒక షాహుకారు యీ బ్యాంకులను సరిగ్గా నడిపించగలుగుతున్నాడంటె అది ఆ బ్యాంకులలో పనిచేసే ఆఫీసర్లయొక్క సమర్థత బట్టేగాని వేరొకటికాదు. అలాంటి Officers వుండికూడా యీవిధంగా వాదించారు అంటె విచిత్రంగా కనిపిస్తుంది అందువల్ల ప్రభుత్వశాఖలులాగానే యిక్కడకూడా మంచి ఆఫీసర్లను ప్రోత్సహిస్తే బాగాపనిచేస్తారు. అజమాయిషీకూడా బాగావుండాలి. మనం చేయవలసిన పద్ధతిలోచేయక ఎవరికో అప్పచెప్పినంతమాత్రాన అసమర్థంగా పనిచేయవు. అందుచేత యీ Nationalisation గురించి అసెంబ్లీలో ఒక resolution pass చేసి కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పి ప్రయత్నించాలి. ఆ విధంగా కేంద్రానికి వ్రాయాలి. కాంగ్రెసుపార్టీలోకూడా leftists group లో వున్నవారుకూడా Nationalisation కావాలి అంటున్నారు. బిజుపట్నాయక్, కృష్ణమీనన్, మాలవీయా మొదలగు ముఖ్యులు బాధ్యతగలవారే Nationalise చెయ్యాలని అంటె యిక opposition వారిసంగతి చెప్పనక్కరలేదు. దేశంలో యీవిషయంపై feelings ఏవిధంగావున్నదో మనం assess చేసుకోవలసివస్తుంది. కాంగ్రెసులో 50%; opposition మొత్తమూ- అంటే 75% of the people in the country demand that the Banks should be nationalised. అందుకోసం ప్రభుత్వం దీన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ఇది opposition నుంచి వచ్చిన resolution అనీ, కనుక దాన్ని వ్యతిరేకించి తీరాలనీ, లేక whip ద్వారా దాన్ని vote down చేస్తామంటే అది అంత మంచిపనికాదు. దేశంలో మన Economy పెరగాలి. పెరిగిన జాతీయాదాయం అందరికీ సమానంగా అందుబాటులో వుండాలి. జాతీయాదాయం పెరగలేదని ఎవరూఅనరు. 40 to 42 per cent of the National income has gone up. కాని standard of living of the comman man ఆ 42 శాతానికి పెరిగిందా? 42 % పెరుగలేదుగాని 100 % తగ్గిపోయింది. దీనికి కారణం ఈ middlemen.

వాళ్ల ప్రజలను దోచుకోవడానికి మంచిఅవకాశం దొరికింది. మామూలుగా వుండే రోజులలోనేకాదు, ఈ యుద్ధంరోజులోకూడా, దేశం ప్రమాదంలోవున్న ఈనాడుకూడా ఈ దోపిడీ పెరుగుతున్నది పెద్దపెద్ద వడ్డీలువాళ్లు తీసుకుంటున్నారు. వస్తువులను దాచేసి ధరలు పెంచేస్తున్నారు. వీటన్నిటికీ మూలకారణం ఈ బ్యాంకులే ఈ బ్యాంకుల సంఖ్య కూడా చాలాఎక్కువగా వుంది ఎవరికి యిష్టంఅయితే వాళ్లు ఒక బ్యాంకు పెట్టుకుంటారు. ఆ పెట్టుకున్న బ్యాంకులకు Reserve Bank గుర్తింపుకావాలి 1945 Bank Companies Act ప్రకారం అది గుర్తింపబడాలి. ఇప్పుడు దేశంలో రిజర్వుబ్యాంకు గుర్తింపు పొందని బ్యాంకులుకూడా ఎన్నోవున్నాయి. ఆ విషయం కూడా ప్రభుత్వానికి తెలుసు. మరి వాటిసంగతి ఏమిటి? ఆవిధంగా లైసెన్సులేని, రిజర్వుబ్యాంకు గుర్తింపు లేనటువంటి బ్యాంకులను రిజర్వుబ్యాంకు announce చేయాలి అలాచేస్తే ఆ బ్యాంకులకు వున్న గౌరవం పోతుంది ప్రజలు బొంబాయినుంచి వచ్చే "కామర్సు" అనే పేపరు అటువంటి బ్యాంకులు కొన్ని వున్నాయని వ్రాసింది పేర్లు వ్రాయలేదు. ప్రభుత్వమే అటువంటి బ్యాంకుల్లో చిన్నచిన్న మొత్తాలను దాచుకొనే వాళ్ళకు ఎటువంటి ప్రమాదం లేకుండా చూడాలి. ఆ విషయంలోకూడా ప్రజలకు నమ్మకం కావాలి. ఇప్పుడు బ్యాంకులకు deposits రావడంలేదని అంటున్నారు ఆ మాట నిజమే. సామాన్యప్రజలకు బ్యాంకులమీద నమ్మకాలు పోయినాయి. ఇది గవర్నమెంటు ఇన్‌స్టిట్యూషను, గవర్నమెంటు పూచీ వున్నది అనేనమ్మకం కలిగితే ప్రజలు తమతమ చిన్నమొత్తాలను తీసుకుపోయి బ్యాంకులో డిపాజిట్ చెయగలుగుతారు ఆ డిపాజిట్లను తిరిగి దేశాభివృద్ధికోసరం ప్రభుత్వంద్వారా వినియోగపడే అవకాశం వుంటుంది కనుక ప్రభుత్వం దీనివిషయంలో బాగా ఆలోచించి బ్యాంకులను జాతీయంచేయాలనే ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి Government of India కు పంపించాలని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య·—అధ్యక్షా ! ఈ బ్యాంకులయొక్క ప్రభావం ఎంతవున్నదో మనం మహలనోబిస్ కమిటీ రిపోర్టు చదివినట్లయితే చాలా క్లియర్ (clear) గా అర్థం అవుతుంది. వారు చెప్పింది ఏమిటంటే ఒక అయిదు కుటుంబాలు 850 కోట్ల రూపాయలు పెట్టుబడి కలిగి వ్యాపారంచేసే బ్యాంకులు వున్నాయనీ, అవసరమైతే గవర్నమెంటుకుకూడా పెట్టుబడి పెట్టి గవర్నమెంటు యిబ్బందుల్లో వున్నప్పుడు వెనక్కు లాగి గవర్నమెంటుయొక్క financial policy ని కూడా తలక్రిందులు చేయగలస్థితిలో వారు వున్నారనీ వారు చెప్పారు. Monopoly నుంచి Indian Finance ను బయట పెట్టడమా లేదా అనే ప్రశ్న వస్తున్నది Socialist economy లో banking system అంతా ప్రభుత్వపరంగానే వుంటుంది. లాభాలు వచ్చే ఆస్తులన్నీకూడా ప్రభుత్వం చేతుల్లోనే వుంటాయి. Socialist Countries లో ప్రజలు ప్రభుత్వం చేతుల్లో వున్న బ్యాంకుల్లోనే డబ్బు దాచుకుంటారు. ఆ డబ్బును గవర్నమెంటు ఇతర పనులకు ఉపయోగించుకోడానికి వీలౌతుంది. బ్యాంకులు జాతీయం కానటువంటి దేశాలలో బ్యాంకుల్లో డబ్బు వేసినట్లయితే ఆ డబ్బును ఆ బ్యాంకువాళ్లు తమ యిష్టంవచ్చిన వాటిల్లో పెట్టుబడి పెట్టుకుంటారు. మన దేశంలో ఈ సంవత్సరం అంటే 1965 సెప్టెంబరు రెండవ తేదీనాటికి వున్నటువంటి

financial position చూస్తే, నోట్ల సర్క్యులేషను 2,562 కోట్లు వున్నది బ్యాంకుల డిపాజిట్లు చూస్తే 200 లేక 300 కోట్లకు మించిలేదు కాని వాళ్ల చేతుల్లో 2,787 కోట్ల రూపాయలు దేశంలోయొక్క డబ్బు తిరుగుతోంది. బీదవాళ్లుగాని, భాగ్యవంతులుగాని సంపాదించుకుని, దాచిపెట్టుకున్న డబ్బు అంతాకూడా బ్యాంకులకు పోతుంది. దానితో పోలిస్తే వాళ్ల capital 10 శాతంకంటే తక్కువగానే వుంది. Hold మాత్రం 2,700 కోట్ల రూపాయలకు పైన వుంది. మన Planning కు డబ్బు కావాలన్నప్పుడు షెడ్యూలు బ్యాంకులు గనుక వెనక్కుతీస్తే తట్టుకోలేని స్థితిలో వున్నాం. రిజర్వు బ్యాంకు Act ప్రకారం ఈ బ్యాంకులు కొంత డబ్బు రిజర్వు బ్యాంకులో డిపాజిటు చేయాలి. అలా డిపాజిటుచేసిన డబ్బు ఎంత అనిచూస్తే 200 కోట్లకన్నా ఎక్కువ Share Capital లేకుండా వుండి, 2,587 కోట్ల రూపాయల డిపాజిట్లు సంపాదించుకున్న ఈ షెడ్యూలు బ్యాంకులు రిజర్వు బ్యాంకులో డిపాజిటు చేసింది మాత్రం 157 కోట్లు. 157 కోట్లు రిజర్వు బ్యాంకులో పెడితే 2,600 కోట్లు యింకా వాళ్ల చేతుల్లో వుంది దాన్ని వాళ్లు వాళ్ల యిష్టంగా ఉపయోగించుకోవచ్చు ఆ డబ్బును వాళ్లు ఎవరికైనా యిచ్చుకోవచ్చు, ఎవరినైనా తలక్రిందులు చేయవచ్చు, లేకపోతే ఆ డబ్బు పోయిందనవచ్చు. కొందరు అనవచ్చు-వాళ్లది ప్రయివేటు ప్రాపర్టీ కదా ?, మనం ఎందుకు ముట్టుకుంటాం అని ప్రయివేటు ప్రాపర్టిని ముట్టుకోమనడం లేదు కాని India యొక్క finance ను తలక్రిందులు చేయడానికి వాళ్ల చేతుల్లో వున్న అధికారాన్ని మాత్రం తొలగించమంటున్నాం. India లో వున్న finance ను వాళ్లు తమ చేతుల్లో పెట్టుకుని, మనకు యిబ్బంది వచ్చినప్పుడు బిగదీసి వాళ్ల యిష్టంవచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఇంతవరకూ మనం షెడ్యూలు బ్యాంకుల గురించి మాట్లాడుకున్నాం కాని యింకోరకం బ్యాంకులు కూడా వున్నాయి. అవి Foreign Banks. ఫారిన్ బ్యాంకుల్లో వుండే డిపాజిట్లు మనకు చెప్పరు. వాటి ఆఫీసులన్నీ ఇంగ్లాడులో వుంటాయి. అంతే కాకుండా వాళ్ల బ్యాంకులగురించి మనం ఏమీ అడుగకూడదని ఒక understanding కూడా వుంది అడిగితే 340 కోట్ల రూపాయలు డిపాజిట్లు వున్నాయని-వారు చెప్పారు. వాళ్లకు రిజర్వు బ్యాంకులోవున్న డిపాజిట్లు 15 కోట్ల రూపాయలు ఫారిన్ బ్యాంకుల్లో వున్న 340 కోట్లు free hand money లోనూ రిజర్వు బ్యాంకు చెప్పినట్లు 14 కోట్ల రూపాయలు మాత్రమే వాళ్ల దగ్గర వుండాలి. ఆ 340 కోట్ల రూపాయిలు ఆ బ్యాంకులయొక్క share capital కాదు అది ప్రజలు దాచుకున్న డబ్బు. కనుక Indian finance ను వాళ్ల యిష్టంవచ్చినట్లు లాగడానికి వీలౌతుంది. లోన్సు కావాలని ప్రభుత్వం ప్రకటిస్తే బ్యాంకులు ఏమి చెబుతున్నాయంటే- మేము యిచ్చే లోన్సుకు, గవర్నమెంటు యిచ్చే లోన్సుకూ. మేము తెచ్చుకునే లోన్సుకు 3, 4% తేడా వుంటోంది; ఆ తేడా గనుక మాకు యిచ్చినట్లయితే మేము యిస్తాము. అని అంటున్నాయి. ప్రభుత్వానికి డబ్బు సంపాదించడం చేతకాక, Planning వల్ల వచ్చిన డబ్బు క్రింది జనంలో లేకపోవడంవల్ల, కాల్డార్ చెప్పినట్లుగా 500 కోట్ల రూపాయలు untaxed గా వెళ్లిపోవడంవల్ల- untaxed గా డబ్బు ఎప్పుడైతే వెళ్లిపోతోందో అప్పుడు భారం అంతా క్రింది ప్రజానీకంమీద పడుతుంది.

వాళ్లు ఈ బాధలు పడుతూకూడా గవర్నమెంటు నిర్బంధం చేయడంవల్ల గవర్నమెంటుకు లోను యివ్వడానికిగాను దాన్ని తీసుకొని గవర్నమెంటుకు డబ్బు యిస్తున్నారు ఇప్పుడు ఈ పద్ధతిని రిజర్వుబ్యాంకు యెత్తివేసింది అందుకు నేను దాన్ని చాలా అభినందిస్తున్నాను. అలా ఎత్తివేయడంవల్ల జనం ఒక విధంగా బ్రతికిపోయారు. ఇంకోవిధంగా నష్టపడ్డారనుకోండి ఈ బ్యాంకులు వచ్చిన డబ్బును తీసుకుని అంతా యిచ్చేశాం అనేవారు అసలు రిజర్వుబ్యాంకుగాని. గవర్నమెంటుగాని అడుగుతున్నది Planning లో వచ్చిన డబ్బు ఎక్కడైతే accumulate అయిందో ఆ డబ్బును replough చేసి, దాన్ని మళ్లీ Planning లో ఉపయోగపరచాలని అనుకుంటూంటే, లేని వాడి దగ్గరనుంచి వచ్చినది absorb చేసుకొని, ఆ నడుమలో వడ్డీలుకూడా మ్రింగి మొత్తంఅంతా యిచ్చేశాం అంటున్నారు దానివల్ల రిజర్వుబ్యాంకు అకౌంట్లు తల క్రిందులయ్యే పరిస్థితులు వచ్చాయి మన Co-operative Banks 12% మాత్రమే rural credit కు help చేస్తున్నాయి. ఆ rural credit ఎవరికి యిస్తున్నారు అనేది వేరే సంగతి 12% లో 8% అప్పు పెద్దవాళ్ళకు వస్తున్నది. 4 % మాత్రమే క్రిందివాళ్ళకు వస్తున్నది. అది అట్లా వుండగా ఈ schedule banks ఈ rural credit కు ఎంత ఉపయోగపడుతున్నాయి అంటే 5% కంటే ఉపయోగపడడం లేదు ఎందువల్ల వారు వ్యవహారం అంతా కూడా Industries Department మీద ఉపయోగపరుస్తున్నాం అంటున్నారు నేను ఒకఅందుకు అంగీకరిస్తున్నాను. ఎందువల్లనంటే capital formation ఏదేశంలోనైనా రావాలన్నట్లయితే మనం capital economy లో వున్నాం గనుక capital formation కు సంబంధించినంతవరకు కొంత accumulation మీద పెట్టడానికి industries కు banks సహాయం చేయాలి. ఈ banks ఎవరివి ? ఒక్కొక్క bank లో అతను, అతని తమ్ముడు, అతని కూతురు, భార్య share holder క్రింద వుంటారు. యింకో bank వుంటోంది ఆ bank కు managing agents ఈ bank. యింకో private company వుంటుంది దానికి management ఎవరు అంటే యింకో company మొత్తంగా చూసినట్లయితే 12 families యింకా నిగ్గుతీస్తే 4 families మీద మొత్తం banking అంతా నడుస్తున్నది. ఒక్కొక్కరికి ఎన్ని shares వున్నాయి? Private company తెలియదు Public company చెప్పడానికి వీలులేదు ఎందువల్ల అంటే private company కి immunity ఉంది Public company అయినట్లయితే అందరూ బయటపడతారు. కనుక మొత్తంగా కలిపి యీ economy ఎక్కడ అయితే నడుపుతున్నారో దేశంలో ఉన్నటువంటి డబ్బు లాభం వచ్చినటువంటి డబ్బు black money కి పోతున్నటువంటిది వీటిద్వారా జరుగుతున్నది. అందువల్ల inflation కు వారు సహాయపడినటువంటివారు అవుతున్నారు. ఆర్థిక విధానాన్ని upset చేయడానికి వీరు తయారవుతున్నారు. బ్యాంకులు ఉన్నవారు విదేశాలలో ఉన్నవారికి వీరికి లావాదేవీలు ఉన్నాయి గనుక విదేశాలకు వెళ్ళి foreign exchange ఎగగొట్టివేస్తున్నారు. ఉదాహరణకు చెప్తున్నాను యీ రోజున ఉన్నటువంటి exchange rules ప్రకారంగా యిక్కడ ticket కొనుక్కోవాలి. Ticket కొనుక్కోడానికి మా దగ్గర డబ్బులు లేవు.

ఎందుకంటే foreign exchange మనకు యివ్వడంలేదు. ఏమి చేస్తారు ? ఇతని bank లో వ్యాపారం అక్కడ ఉన్నట్లయితే వాళ్లు వ్రాస్తారు 'his charges are born by us' అని. కాని మన exchange లో పోలేదు అనుకుంటున్నాం వాళ్ళ డబ్బులోంచి అక్కడ వస్తువులు కొన్నవాటిల్లో deferred payment అక్కడ పెట్టేసి వస్తువులు యిక్కడకు తీసుకువచ్చి జమవ్రాసి దాన్ని దేశంలోకి పంపించేటప్పటికల్లా ఎక్కువ ధరకు పంపించివేస్తున్నారు అతని ఖర్చు అంతా దాంట్లో వస్తుంది. అంటే foreign exchange ముట్టుకోకుండానే మన finance అతను absorb చేసుకునేటటువంటి స్థితి వస్తున్నది అందువల్ల ఇండియాలో ఉన్నటువంటి industries colloborate అవుతున్నాయి మనం అనుకుంటాము యింత డబ్బు ఎక్కడనుంచి తెచ్చారని. అమెరికన్ colloboratio అంటున్నారు, జర్మన్ collo.o at o అంటున్నారు అంటే ఏమిటి ? వాళ్ళకు అక్కడ accounts coloboration ఇచ్చి తరువాత మనవస్తువుల ధరలు పెంచేసేటటువంటి పరిస్థితిని తీసుకువస్తున్నారు. వీటి అన్నింటికి మూల కారణం ఎవరు అంటే control లేకుండా ఉన్నటువంటి, తమ యిష్టంవచ్చినట్లు నడపడానికి వీలున్నటువంటి bank ఇంకో చిన్నసంగతి చెప్పాలి తిరువాన్కూరు బ్యాంకు తమకు తెలుసు 1935-38 సంవత్సరంలో తిరువాన్కూరులో ఒక బ్యాంకు ఉండేది అది ఏమి అయింది ? డబ్బు బిగదీసి దివాలాదీశారు దివాలా తీసేటప్పటికి ఎన్ని fam lies పోయాయండి ? మద్రాసులోను, తిరువాన్కూరులో జనము మాడబ్బు యిమ్మని పడ్డారు మాదగ్గర డబ్బు లేదు ఏమి చేస్తారండి అన్నారు. ఈలోగా states ఇండియాలో కలిసిపోయినాయి దీనిసంగతి ఆలోచిస్తామని గవర్న మెంటు అఫ్ ఇండియావారు finance తీసుకున్నారు. కాని దాన్ని గవర్నమెంటు తీసుకున్నటువంటి ఇతర బ్యాంకులలో కలుపలేదు కలుపకుండా దివాళాతీసినవారికి రూపాయికి 5 దమ్మిడీలు, అణా, బేడా ఇచ్చారు. ఈ families ఏమైనాయో విచారించారా ? తరువాత మనకు Banking Agents అని అగుపడుతుంటారు. అది limited companies కావు మరి వారు banking ఎట్లా నడుపుతున్నారు ? వారికి over draft యిచ్చేస్తారు సామాన్యుడికి over draft ఇవ్వరు. ఈవేళ over draft ఎంత ఉంది అంటే-2 కోట్లు, 5 కోట్లు, 25 కోట్లుకూడా ఉంది Over draft అంటే అతనిదగ్గర డబ్బు అక్కర్లేదు. అతని ఆస్తిగురించి ఆలోచించరు. Private management లో ఎప్పుడు అయితే ఉంటుందో ఆ private management Managing Directo కూర్చుని ఎవడికైనా over-draft చేయవచ్చును. ఎందువల్ల అంటే అతని డబ్బు కాదు ఎవరి డబ్బో యిస్తున్నాడు Managing authority కాబట్టి అధికారం వచ్చినది అతని బ్యాంకులో జనసామాన్యం వేసినటువంటి deposits నుంచి ఇస్తున్నారు కాబట్టి ఇచ్చిన deposits కు హామీ ఏమిటి ? పెద్ద బ్యాంకు అని చెప్పి deposits వేస్తున్నాం. ఇట్లాంటి బ్యాంకులు అనేకమైనటువంటివి జరిగినాయి. ఉదాహరణకు మావైపున అరబత్‌నాటు కంపెనీ అని అంటారు. హార బత్‌నాటు అనేవారు. transformation of Government జరుగుతుండగా ఈస్ట్ ఇండియా కంపెనీనుంచి వచ్చి సర్కారులో వ్యాపారం చేశారు. పెద్ద company అని అందరూ deposits చేశారు. ఒకరోజున తెల్లవారేప్పటచక్క మాత్రం మిగిలింది.

ఏమీ లేదన్నారు. అప్పటినుంచి మనదేశంలో హారబత్‌నాటు అనే సామెత వచ్చింది. దీనికి guarantee ఉన్నటువంటి ప్రభుత్వము, ప్రభుత్వానికి guarantee ఉన్నటువంటి Reserve Bank, Reserve Bank కు control ఉన్నటువంటి banks, వాటి control క్రింద ఉన్న money, ఆ moneyని control చేసేటటువంటి management లేదు. Money ఒకరిది management ఒకరిది. అందువల్ల ఈ పరిస్థితులలో మనం డబ్బు లేదని ఆలోచిస్తున్నాం. Planning కు డబ్బు లేకపోయి నప్పటికి Insurance అన్ని ఎవరు వ్రాసుకున్నారో తెలియదుగాని నిజంగా అభినందించాలి ఈనాడు మొత్తం ఇండియా అంతా కూడా అభినందించవలసింది దేశముఖ్ గారిని. ఎవరికీ ఏమీ తెలియదు అంతా ఆలోచిస్తున్నాం ఏమి జరుగుతుందని తెల్లవారేసరికల్లా orders వచ్చాయి Orders వచ్చినప్పుడు పంజాబులో ఒక Insurance company డబ్బు మొత్తం కూడా దాటవేద్దామని అనుకునేటప్పటికల్లా ఆయనకు ఎట్లా తెలిసిందో తెలియదు అది వెంటనే ఆపేటప్పటికల్లా వాళ్ళు అంతా మా private property పోతున్నది అంటున్నారు అక్కడ private property అన్నదానిమీద రెండు మాటలు చెపుతాను Private property అంటే వాళ్ళ capital మనం తీసుకుంటున్నామా లేదా అనేది question. నన్ను అడిగితే తీసుకోవచ్చు. వాళ్ల capital కు compensation యివ్వవచ్చు అతని property కి నష్టంలేదు. అయితే దాంట్లో వచ్చిన ప్రజల డబ్బు గురించి. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న Reserve Bank control సంగతి తరువాత ఆలోచిద్దాం. Banks ను nationalise చేస్తే Indian financial position కు చాలా సహాయపడుతుంది. అందులో దేశంలో ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితులలో మరింత ఉపయోగపడడానికి వీలుపడుతుంది. ఈవేళ గవర్నమెంటు ఆర్థికవిధానంతో ఈ finance వాళ్ల చేతుల్లోకి పోతే యీ అత్యవసర పరిస్థితిని మరింత ఉపయోగించుకొని ఎక్కువ డబ్బు దాచడానికి deposits ను దుర్వినియోగం చేస్తారు. ఇది వెంటనే nationalise చేసినట్లయితే మన finances ను కొంత healthy గాను యింతకన్నా భద్రంగాను వడపడానికి వీలు అవుతుంది. భారతదేశపు ఆర్థికవిధానాన్ని సుస్థిరంచేసుకోగలుగుతాం. కనుక nationalise చేయమని కోరుతూ ఇంతటితో సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, ఈ రోజున చాలా ముఖ్యమైనటువంటి విషయాన్ని చర్చిస్తున్నాం. ముఖ్యంగా nationalisation of Banks గురించి ఒక తీర్మానం pass చేయాల్సిన అవసరం వుందని అనుకుంటున్నాను. అయితే దీన్ని, ఏ పరిస్థితులలో మనం చర్చిస్తున్నామో నేను ముఖ్యంగా కాంగ్రెసు సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. పాకిస్తాన్ యుద్ధం వచ్చిన తరువాత దేశంయొక్క ఆర్థిక విధానంతో కొంచెం ఒడుదుడుకులు యేర్పడ్డాయి విదేశాలనుంచి వచ్చేటటువంటి సహాయం లభ్యంకాకుండా పోతున్నది అనేటటువంటి ఆందోళన అనేక మూలలనుంచి ముఖ్యంగా గవర్నమెంటు sources నుంచి వ్యక్తం అవుతున్నది. అలాంటప్పుడు మన స్వతంత్ర resources ను build up చేసుకోవలసిన అవసరం వుంది. ఈ స్వంత resources ను build up చేసుకోవడానికి ఏవి అటంకంగా వున్నాయి అనేటటువంటి

విషయాన్ని మనం జాగ్రత్తగా పరిశీలన చేయవలసిన అవసరంవుంది అందువల్ల ఈ రోజున foreign exchange విషయంలోగాని, స్వంత resources విషయంలోగాని మనం ప్రత్యేకంగా build up చేసుకోవాలన్నట్లయితే మొట్టమొదట ఈ బ్యాంకుల వైఖరి ఎలా వుండాలి? మనధోరణి ఎలా వుండాలి అనేదానిపై ఆధారపడి వుంటుందని అనుకుంటున్నాను. దీన్ని ఆలోచించినప్పుడు ఈ నాడు వున్నటువంటి ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. అంతేగాని మన సభ్యులు ఇది ఏదో slogan క్రింద తీసుకువచ్చారు అని తేలికరకంగా చూడటం మంచిదికాదని నా అభిప్రాయం. ఎందువల్లనంటే ఈ నాడు వున్నటువంటి పరిస్థితులను సాకల్యంగా ఆలోచించినట్లయితే అలాంటి అభిప్రాయాలకు రావలసినటువంటి అవసరం మాత్రం వుండదు. ఈ రోజున ఆహార పదార్థాల విషయంలోకూడా చూస్తున్నాం. బ్యాంకుల దగ్గరనుంచి private పెట్టుబడిదారులు అప్పు తీసుకువచ్చి ఆహార వ్యాపారం చేస్తూ యింత తీవ్రమైనటువంటి పరిస్థితులను తీసుకొచ్చి పెడుతున్నారు మనకు వచ్చినటువంటి reports ప్రకారం చూసినట్లయితే ఈ రోజు హైదరాబాదులో బస్తా 120 రూపాయలు అమ్ముతున్నట్లు చూస్తున్నాం. ప్రభుత్వ control rate 45 రూపాయలు fix చేసినప్పటికి 67 రూపాయలు advance యిచ్చి కొనేటటువంటి పరిస్థితులు కూడా వున్నాయి. అలాంటప్పుడు వీటిఅన్నింటినికూడా ప్రభుత్వమే కొనాలని చెపితే మా దగ్గర డబ్బు లేదని మొన్న శ్రీ సుబ్బారెడ్డిగారు చెప్పారు కాని బ్యాంకుల దగ్గర నుంచి తీసుకుని ప్రభుత్వమే direct గా కొనేటట్లు బ్యాంకులు మన చేతులలో వుండేటట్లయితే శ్రీ సుబ్బారెడ్డిగారు అలాంటి సమాధానాలు చెప్పేందుకు అస్కారం లేకుండా పోతుంది. అందువల్ల ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈనాడు వున్నటువంటి బ్యాంకులను జాతీయం చేయడం ఎంత అవసరమో మనం గుర్తించవచ్చును అంతేగాకుండా రేపే అనుకుంటాను Sales Tax Bill చర్చించబోతున్నాం 5 కోట్లు అదనంగా మనమీద పన్నులు వేయబోతున్నారు. దానితో తృప్తిపడతారని అంతటితో ఆగుతారని అనుకోడానికి ఎక్కడా లేదు. యిదే కాకుండా కేంద్రం కూడా కొత్త పన్నులను తలపెట్టిందనే విషయాన్నికూడా మరచిపోకూడదు. వీటి అన్నింటికి కారణం ఏమిటి. మన planning ను జయప్రదం చేసుకోడానికి మన financial resources ను mobilise చేసుకోవాలి అనే దానితో ప్రారంభించి resources ఎక్కడ వున్నాయో అనేటటువంటిదాన్ని ముట్టుకోకుండా మామూలు ప్రజల నెత్తిమీద చేయి పెట్టడం తప్ప మరి ఏమీకాదు అసలు ఈ బ్యాంకులను జాతీయంచేసే దృక్పథమే అటు కేంద్రానికిగాని, యిటు రాష్ట్రానికిగాని వున్నట్లయితే ఈ రకంగా మామూలు ప్రజానీకంమీద 5 కోట్లు, 6 కోట్లు పన్నులు ప్రవేశపెట్టి అసలు అధ్వాన్నంగా వున్న పరిస్థితులను ఇంకా మరింత విషమింప చేసేటటువంటి పరిస్థితిని తీసుకోవలసినటువంటి అవసరమే వుండదు. ఈనాడు మనయొక్క plan ను దృష్టిలో పెట్టుకున్న plan జయప్రదం చేయాలనుకున్నప్పటికి ఈ plan ద్వారా వచ్చినటువంటి భారాలు ప్రజానీకంమీద పడకుండా వున్నటువంటి resources అన్నిటిని కూడా mobilise చేయాలనుకున్నట్లయితే మనం తప్పకుండా బ్యాంకులను జాతీయం చేయాల్సిన అవసరం

వుంది లేకపోయినట్లయితే రేపే యే బ్రహ్మానందరెడ్డిగారో, రామచంద్రారెడ్డిగారో, చెన్నారెడ్డిగారో ఎవరో ఒకరు డబ్బు లేకపోతే ఎట్లా యే project ఆపేయమంటారు లేకపోతే N G G O లకు జీతాలు పెంచడం మానమంటారా అనే ప్రశ్న వేస్తూనే వుంటారు. అందువల్ల అసలు దీనికి resources ఏమిటి? Plan resources ఎక్కడ వున్నాయి? ఎక్కడనుంచి డబ్బు తీసుకురావాలి అనేటటువంటి విషయం మనం తీక్ష్ణంగా పరిశీలన చేయవలసిన అవసరం వుంది యిప్పటివరకు చూసుకున్నట్లయితే బ్యాంకులనుగురించి ఒక రకమైనటువంటి దృక్పధం ప్రభుత్వానికి లేదనే చెప్పాలి. మంత్రులు శ్రీకృష్ణగారు మాట్లాడినప్పుడు యే రకంగా భారత కాంగ్రెసుకూడా 1947-48 సంవత్సరంనుంచికూడా దీన్ని జాతీయం చేయాలనేటటువంటి దృక్పధాన్ని ఎందువల్ల ప్రకటించారోకూడా చెపుతూ వచ్చారు అప్పుడు కొంతమంది అడిగారు మాకు పార్టీవిధానం లేదా మమ్మల్నిగురించి ఎందుకు చెప్పుకోరని, మీరుకూడా చెప్పారు గనుక ఆ పరిస్థితులలో ఏ విధంగా ఏ కారణాలవల్ల ప్రోత్సహించడంవల్ల ఎందుకు జాతీయం చేయాల్సివచ్చిందో చెప్పారు. పరిశ్రమలను అభివృద్ధి చేయాలన్నప్పుడు తప్పకుండా ఈ బ్యాంకులను జాతీయం చేయాల్సినటువంటి అవసరం వుంది ఈ రోజున వ్యాపారం అంతా కొద్దిమంది చేతులలో పెట్టుకుని మన దేశాన్ని పీల్చి పిప్పిచేసి యింత అధ్వాన్నమైన పరిస్థితులను తీసుకువచ్చి పెట్టారు అనేటటువంటివి చూస్తున్నాం. అంతేగాదు వ్యవసాయం చూసుకొన్నట్లయితే చాలా అధ్వాన్నంగా వుంది. ఈ బ్యాంకులద్వారా వ్యవసాయానికి యేమాత్రం లాభం గలగడం లేదంటే ఆశ్చర్యం లేదు ఇంతేగాకుండా యిక్కడ వున్నటువంటి State Bank of India, State Bank of Hyderabad banks తప్ప మిగిలిన private schedule బ్యాంకులు అన్నికూడా పెద్దపెద్ద పట్టణాలలో వాళ్ళ offices కేంద్రీకరించుకుని 5 వేలు. 10 వేలు population వున్నటువంటి గ్రామాలకు వెళ్ళి అక్కడనుంచి resources అన్నీ mobilise చేయడానికి యేరకమైనటువంటి కర్తవ్యం తీసుకున్నారు అంటే తీసుకోలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. మొత్తం facts అన్నీ mobilise చేసినట్లయితే మనకు బోధపడుతుంది అందువల్ల ఈరకమైనటువంటి పరిస్థితులు మనకు వున్నప్పుడు ఈ బ్యాంకులగురించి మనం సాకల్యంగా ఆలోచించవలసిన అవసరంవుంది వీటిని పరిష్కారం చేయాలన్నట్లయితే యిదివరకు banking విధానం యేరకంగా వుంది. ఈ బ్యాంకులలో పెట్టుబడులు ఎంతెంత వున్నాయి. అసలు మన resources ఈనాడు బ్యాంకుల అన్నిటిని mobilise చేయగలిగాయా అనేటటువంటి సమస్యను గురించి మనం ఆలోచించవలసిన అవసరం మాత్రం వున్నది. పెట్టుబడిదారులు వాళ్ళ దృక్పధంనుంచి వ్రాసిన పుస్తకాల్లో resources mobilise చేశామని చెప్పారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఈనాటివరకు బ్యాంకులు అభివృద్ధి చెందాయి. ఆనాటికంటే కూడా 5, 6 రేట్లు ఎక్కువగా deposits ప్రజల దగ్గర నుంచి సేకరించడం జరిగింది అయితే ఈ రోజున వున్నటువంటి national income తో పోల్చి చూసినట్లయితే substanding గా చేయలేదని మాత్రం చెప్పవలసి వుంది. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి, planning అమలు జరుపుతున్నప్పటి నుంచి బ్యాంకుల పరిస్థితి

పెరుగలేదని అంకెలు చెపుతున్నప్పటికి, ఈనాడు వున్నటువంటి national income, వున్నటువంటి investments, private capital ఏ రకంగా చేస్తోంది. అవన్నీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు బ్యాంకింగ్‌కు పూర్తిగా mobilise చేయలేదు. పూర్తిగా విఫలం అయిందన్న విషయం మనకు తప్పకుండా బోధపడుతుంది. దానికి అనుగుణ్యంగానే బ్యాంకులకు సంబంధించినటువంటి కొన్ని కొన్ని అంకెలు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అధ్యక్షా : 1950 aggregate deposits మొత్తం చూసుకున్నట్లయితే 1950-51 లో 881 కోట్లు వున్నాయి. 63-64 లో 2,285 కోట్లు వున్నాయి. 64-65 వచ్చేటప్పటికి 2811 కోట్లకు పెరిగింది. అదేవిధంగా బ్యాంకు credits చూసుకున్నట్లయితే 1950-51 సంవత్సరంలో 524 కోట్లు 1963-64 లో 1811 కోట్లు వుంటే 1964-65 వచ్చేటప్పటికల్లా 2023 కోట్లకు పెరిగింది. దీంట్లో ఆలోచించవలసిన విషయం ఏమిటి అంటే in proportion to the national income, 1962-63 figures చూసినట్లయితే రూ. 15,400 కోట్లు మనకు వున్నది. దానితో పోల్చి చూసినట్లయితే 1964-65 లో రూ. 2811 కోట్లు bank deposits మనకు వచ్చింది. అసలు proportion గా పెరిగిందా లేదా అనేది దృష్టిలో పెట్టుకున్నప్పుడు, national income ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు sufficient గా పెరగలేదనేది స్పష్టంగా బోధపడుతుంది దీంట్లో వున్న figures చూసినట్లయితే యే యే సంవత్సరం ఎంతెంత పెరిగిందో ఎట్లా పెరిగిందో అనేటువంటిది బోధ పడుతుంది. 1951 సంవత్సరంలో రూ 881 కోట్లు deposits రూ. 542 కోట్ల credit వుంది. 55 వ సంవత్సరం వచ్చేటప్పటికి రూ. 925 కోట్ల deposits రూ. 593 కోట్లు credit. Percentage చూసుకున్నట్లయితే 60.8% 1956 వచ్చేటప్పటికి 1052 deposits, 774 credit, percentage 70.8 1960 సంవత్సరం వచ్చేటప్పటికి రూ. 1807 కోట్లు deposits, రూ. 1130 కోట్లు credit, 62.5% 1961 వచ్చేటప్పటికి రూ. 1834 కోట్లు deposits, రూ. 1277 కోట్ల credit 69.7% 1962 వచ్చేటప్పటికి రూ. 2038 కోట్లు deposits, 1421 కోట్లు credit' 69.7% 1963 వచ్చేటప్పటికి రూ. 2252 కోట్లు deposits రూ. 1580 కోట్లు credit 70.2% 1964 లో రూ 2523 కోట్లు deposits రూ. 1811 కోట్లు credit 71.8% 1965 వచ్చేటప్పటికి రూ. 2811 కోట్లు deposits రూ. 2023 కోట్లు credit 71.4%. ఉదిలో ఏమి కన్పిస్తోంది అంటే యివన్నీ కూడా ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. చీటిలో to the proportion between deposits and credits చూస్తే deposits లోంచి credits ఎట్లా తీసుకుంటున్నారు అంటే ప్రతి సంవత్సరం పెరుగుతూనే వున్నది అనే విషయం మనకు స్పష్టంగా బోధపడుతుంది 1955 లో 60.8% వుంటే 65 వచ్చేటప్పటికి 71.96% పెరిగింది. అంటే deposits కంటే credit ఎక్కువగా తీసుకోవడం జరిగింది. అప్పుడు deposits పూర్తిగా సేకరించలేక పోయినప్పటికి credits ఎక్కువగా తీసుకుంటున్నారు అనేటువంటి విషయం మనకు స్పష్టంగా బోధపడుతుంది. తరువాత అధ్యక్షా. ఇప్పుడు ఈ bank బాగా అభివృద్ధి చెందాలంటే, వారియొక్క offices, వారియొక్క business ఏ రకంగా చేస్తున్నారు, అనేటటువంటిది కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. అందుకోసం, దాంట్లో ఆఫీసర్లు

పూర్వం, కేవలం మొట్టమొదట్లో చూచినట్లయితే పెద్దపెద్ద పట్టణాలలోనే ఈ offices ఉండేవి. తరువాత 1955 నుండి కూడా తీవ్రంగా Reserve Bank లో ఉన్నటువంటి Regulations వల్ల అయితేనేమి, ఇతరకారణాలవల్ల నైతేనేమి offices సంఖ్య పెరుగుతూవచ్చింది ఈనాడు population for Bank, in thousands చూచుకొన్న, number of offices చూచుకొన్న, Scheduled Banks, public రంగంలో ఉన్నటువంటివి, వాటిలో offices సంఖ్య చూచుకొన్నప్పటికీ, కూడా మనకు ప్రత్యేకంగా ఒక వ్యత్యాసం మాత్రం కన్పడుతుంది. ఇప్పుడు public sector లో ఉన్నటువంటి offices లేదా State Bank of India గాని, State Bank of Hyderabad గాని, ఈ offices villages లో కూడా ఉన్నాయి ముఖ్యంగా State Bank of Hyderabad offices చూస్తే తెలంగాణా areas లో చాలా ఎక్కువ villages లో వున్నాయి. అంతేకాదు, మిగిలిన Scheduled Banks private రంగంలో ఉన్నటువంటి Scheduled Banks యొక్క offices మనకు మాత్రం ఆ రకంగా అగుపడవు, offices సంఖ్య కూడ పెరిగింది, ఈ పెరిగింది కూడా ఎక్కువగా [illegible], తేలికగా డబ్బు సంపాదించేటటువంటి మార్గమే ఈ Scheduled Banks ఆలోచిస్తున్నాయి గాని దీనినంతా కూడా గ్రామాలలోకి తీసుకుపోయి ఎక్కువ deposits సంపాదించాలి అనేటటువంటి దృష్టి ఇప్పుడు ఉన్నటువంటి Scheduled Banks లో ఎక్కడ కూడా కన్పడడం లేదు అనేది మనకు స్పష్టంగా కనబడుతున్నది. అందువల్ల, number of offices, population per Bank, in thousands, అది కూడా నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

No of offices of the

| Year | Scheduled Banks | non-Scheduld Banks | Population per Bank in Thousands |
|---|---|---|---|
| 1960 లో | 4412 | 885 | 80.4 |
| 1961 .. | 4388 | 725 | 81.1 |
| 1962 .. | 4606 | 654 | 81.0 |
| 1963 .. | 5002 | 571 | 9.4 |
| 1964 .. | 5478 | 472 | 77 2 |

1960 population దృష్టిలో పెట్టుకొని చూచుకొన్నప్పటికినీ, కొంత దిగజారుతున్నప్పటికీకూడా, 77 వేల చిల్లరకు ఒక్కొక్క ఆఫీసు చొప్పున ఉన్నది. సాధారణంగా పదివేల population ఉండేటటువంటిచోట తప్పకుండా ఒక office ఉండాలనేటటువంటిది ఉన్నప్పటికీ, ఇన్ని సంవత్సరాలుగా, ఈ Scheduled Banks, అదిఅమలు జరపలేదు. దానిని అమలు జరపడానికి Reserve Bank కూడా [illegible] అయేటటువంటి కృషిచేయలేదు అనేటటువంటిది అగుపడుతున్నది, అధ్యక్షా, [illegible]లోనే ఇంకొక విషయంకూడా మీ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. ఈ Scheduled Banks ఉన్నప్పటికీకూడా, వీటితో ఒకరకమైన monopoly [illegible]

పోతున్నది అంటె Non Scheduled Banks అంటె 25 కోట్లకు బాగా తక్కువగా ఉండేటటువంటి. అయిదుకోట్లు deposits ఉన్నటువంటివి చూచినట్లయితే, Non-Scheduled Banks యొక్క సంఖ్య రోజురోజుకు దిగజారిపోతున్నది మరి అ ఆఫీసెస్‌ను locate చేయడంలోకూడా, మనకు అది reflect అవుతున్నదన్నమాట. అందువల్ల ఈ రకంగా Banks లో ఉంటున్నప్పటికీకూడా ఈ monopoly ఒకటి విపరీతంగా పెరిగిపోతున్నది అనేదికూడా మనము చూస్తున్నాము ఈ monopoly పెరిగేటట్లయితే అది చాలా దుష్ఫలితాలకు దారి తీస్తుందని చెప్పవలసిన పనిలేదు. దాన్నిగురించి రూజువెల్టు ఒక తడవ చెప్పుతూ "The liberty of democracy is not safe if the people tolerate the growth of power to a point it becomes stronger than the democratic states. Democratic State కంటె కూడా బలంగా ఈ Scheduled Banks ఒకరకంగా తయారు అవుతున్నాయి అంటె దాంట్లో ఆశ్చర్యం ఏమీ లేదు. ఈరోజు public రంగములో ఉండేటటువంటి State Banks ను, ఉన్నటువంటి Scheduled Banks ను, వాటిలో ఉండేటటువంటి deposits, credits వీటిని Compare చేసినట్లయితే, public rector లో ఉండేటటువంటి State Banks కంటె, ఈ Scheduled Banks లో private sector లో ఉండేటటువంటి Scheduled Banks ఎంత ఎక్కువగా ఇది చేస్తున్నాయి. అనే టటువంటి విషయం మనకు కన్పడుతున్నదన్న మాట వీటిలోకూడా, ఈ Scheduled Bank లో కూడా, కొద్దిమంది చేతులలోనే ఎక్కువ deposits, ఎక్కువ directorship ఏ రకంగా పోతున్నదోకూడా మనకు ఏమైనా బోధపడుతుంది. 1950 మొదలుకొని 1963 వరకు, నేటివరకు గనుక చూచినట్లయితే, ఈ tendency యే ఎక్కువగా మనకు కన్పడుతూ ఉంటుంది. దీంట్లో ముఖ్యంగా అయిదు Scheduled Banks చాలా ఎక్కువ మొత్తాలను పేకరించినాయి; ఎక్కువగా ఉపయోగించు కొంటున్నాయి. మొత్తము ఈ five Scheduled Banks కూడా పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలక్రింద monopolies క్రింద తయారు అవుతూ ఉండేటటువంటివి, అనే విషయం ఎక్కువ మందికి, అందులో పత్రికలు చూసేటటువంటి వారందరికీకూడా తెలిసినటువంటి విషయము. (1) Bank of India, (2) Central Bank of India, ఈ రెండు కూడా తాతామఫ్తలాల్ గ్రూప్‌కు సంబంధించినటువంటివి. తరువాత (3) Punjab National Bank దాల్మియాజైన్ group కు సంబంధించింది. (4) Bank of Baroda అనేది వాల్చంద్ హీరాచంద్‌కు సంబంధించినటువంటిది. (5) United Commercial Bank బిర్లా గ్రూప్‌కు సంబంధించినటువంటిది. ఈ రకంగా ఈ Five Banks మాత్రం మొత్తంమీద ఎక్కువ deposits ఎక్కువ credit ను వీటిని దృష్టిలో పెట్టుకొని పరిశ్రమలకు ఇచ్చేటటువంటి విషయంలో ఎక్కువగా వీరికి సంబంధించిన వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతున్నది. దానితో పాటు ఈ అయిదు బ్యాంకులలో ఉన్నటువంటి పెట్టుబడులుగాని, deposits గాని, అప్పులుగాని ఎట్లా పెరిగినాయో, అదే సందర్భంలో Resere Bank ఆధీనంలో ఉన్నటువంటి State Bank of India లో ఏరకంగా పెరిగిందో మీ దృష్టికి తీసుకొస్తు వస్తున్నాను. ఎందువల్లనంటె, ఒక ప్రక్కన, public sector లో ఒక Bank

ఉంటూ ఉన్నప్పుడు దానిలో ఉన్న అభివృద్ధికి, దీనిలో ఉన్న అభివృద్ధికి ఇంత వ్యత్యాసము ఉంటూ ఉంటె, దీనికి కారణం ఏమిటి అని ప్రభుత్వము ఆలోచించవలసిన అవసరం మాత్రం ఉన్నది ఎందువల్ల ఈరోజున దీంట్లో State Bank ఉండి ఎక్కువ దాంట్లో Centr s కూడా పెట్టుకొని, గ్రామాలలోకూడాపోతూ సరిగా చేయలేక పోతున్నది అంటె ఈ Reserve Bank of India administration లో ఉన్నటువంటి defect. కళ్లకు కట్టినట్లుగా మనకు కన్పడుతున్నాయి. అందువల్ల, వీటన్నింటిని మొత్తం మీద జాతీయంచేస్తేగాని ఈ Scheduled B nks మీద పూర్తి control మనకురాదు అనేటటువంటి విషయాన్ని స్పష్టం చేయడానికే మీకు ఇది చెప్పుతున్నాను. 1950లో State Bank of India లో Cap tal and reserves 11 9 Big fivesలో అంటే ఇందాకాచెప్పిన five Ba ks ను Big Fives అంటారు, వాటిలో 18.4 తరువాత percentage 15 5 Big five లో 28 9, Deposit amount 231, Big five 296 Percentage 27 9 and 35 7 Advances 94, Big five 122. Percentage 25 and 32 6. No. of Offices 882, Big five 689. Percentage 8.9 and 16.1. Total cost of Banks మొత్తంమీదచూస్తే, capital and reserve in 1950 is 77 Crores, Deposits amount 828, Loans and advances 374 No of Offices 4281. 1963 కి వచ్చేటప్పటికి State Bank of India కు 14 9 i e from 11.9 it has increased only upto 14 9, where as in this Big five, the increase is from 8 4 upto 31 2 ఒకేతడవ ఎంతపెద్ద మొత్తములో వచ్చిందో ఆలోచించండి. అదేవిధంగా percentage చూస్తే, State Bank of India విషయంలో 1950 లో 15.5 percent ఉంటె, total లో, 63 వచ్చేటప్పటికి it is only 17 percent. Where as in the case of Big five, from 23.9 it has gone up to 30.4. దీంట్లోకూడా ఎంతపెరిగిందో కనపడుతుంది. అదేవిధంగా deposits amount లో దీంట్లో 231 ఉంటె, State Bank లో 564 వరకు వెళ్లింది కాని Big five లో 296 నుంచి 856 వరకు పెరిగింది. In 1950, the percentage deposits amount లో దీనికి 27 9 ఉంటె, 1963 వచ్చేటప్పటికి the percentage is reduced to 20 7 where as in the case of Big five అది 40.5 కు పెరిగింది. అంటె State Bank లో ఉన్నటువంటి deposits యొక్క percentage మొత్తము మీద చూస్తే తగ్గుతున్నది. - ఈ Big five లో మాత్రం మిగిలినవాటికంటె పెరుగుతున్నది అనేటటువంటిది మనకు కన్పడుతున్నది. తరువాత loans and advances చూచినట్లయితే, State Bank of India లో 94 అప్పుడుఉన్నది 1963 వచ్చేటప్పటికి 271 కు పెరిగింది Percentage అప్పుడు 25 percent ఉంటె, ఇప్పుడు it is only 19 2, where as in Big five, అప్పుడు 122 ఉంటె, ఇప్పుడు 508 కు పెరిగింది. Percentage is 32.6 in 1950 and now it is 36. అందువల్ల ఈ percentage విషయంలోకూడా మనకు వ్యత్యాసం కనపడుతున్నది అయితే Offices విషయంలో చూచుకొంటె, you find State Bank లో చాలా percentage పెరిగింది అనేటటువంటి విషయం మనకు కన్పడుతున్నది. దానినిబట్టి స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా డిపాజిట్సు attract చేయడంలోగాని, loans advance చేయడంలోగాని, credits యివ్వడంలోగాని, వీటన్నింటిలోను Big Five దానికంటె చాల ముందుకు

పోతున్నవనేది స్పష్టంగా బోధపడుతుంది. మిగిలిన 12 బ్యాంకులు- with a paid up Capital of 17 97 crores, they are controlling 969 crores. దాదాపు 18 కోట్ల మూలధనంతో 969 కోట్ల రూపాయలమీద పెత్తనాన్ని చెలాయిస్తున్నాయి advances యివ్వడంలో, క్రెడిట్సు విషయంలో the net profit of these 12 top-Banks in 1961 is 7 35- 17 97 కోట్లమీద 1961 లో 7.35 లాభాలు పొంద గలిగారు. 45% సంపాదించారు ఈ పెద్దపెద్ద బ్యాంకులు అన్నీ ఎక్కువగా ఎట్లా లాభాలు పొందాలిఅనే దృక్పథంనుంచి వ్యవహారాలు నడుపుతున్నవిగాని దేశంలో ఉన్న రిసోర్సెస్‌ను ఎట్లా మోబిలైజ్ చేయాలనే యాంగిల్‌నుంచి చేస్తున్నట్లు కనబడుట లేదు. మొత్తం షెడ్యూల్డు బ్యాంక్సు యగ్రిగేట్ కేపిటల్ 1963-64 లో 2285 కోట్లు ఉంటే, జాయింట్ స్టాక్ కంపెనీస్, ప్రయివేటు కన్సెరన్స్- వాటిల్లో ఉండేవి 775 కోట్లనుంచి 2,296 కోట్లవరకు పెరిగింది. మొత్తం షెడ్యూల్డు బ్యాంక్సులో- ఈ జాయింట్ స్టాక్ కంపెనీస్‌లో ఎక్కువ పెరిగిపోయింది. వీరు 2,296 కోట్లు మోబిలైజ్ చేశారంటే State Bank of India- అవన్నీ ఏమిచేస్తున్న వనే ప్రశ్న ఉద్భవిస్తుంది. అందువల్ల ప్రయివేటు కేపిటల్ ఏవిధంగా మోబిలైజ్ చేస్తున్నారో, ఏవిధంగా జాయింట్ స్టాక్ కంపెనీస్ పెట్టి సంపాదించగలుగుతున్నారో. అనేవిషయాన్ని కూడ తీవ్రంగా పరిశీలన చేయాలి వి అయ్యంగార్- importance of banking మీద కొన్ని రిమార్క్సు ఆనాడు గవర్నరుగా ఉన్నప్పుడు పాస్‌చేశారు "One of the striking features of Indian banking is the concentration of power which, in some cases, is enormous in relation to the capital employed from time to time. We have come across cases in which a family or group has full controlling interest in the Bank Banks పూర్తిగా ఒక గ్రూపుయొక్క, ఒక ఫామిలీయొక్క affair అయినది. Concentration of Capital, Power వారిచేతుల్లోకి పోతోంది అనేది వారు వ్యక్తంచేశారు' నేను ఉదహరించిన facts అన్నింటినీ చూస్తే అది ఖచ్చితంగా బోధపడుతుంది; ఈ సందర్భంలో Reserve Bank పాత్ర ఏమిటి? రిజర్వుబ్యాంకుకు ఈ షెడ్యూల్డు బ్యాంక్సుకు కంట్రోలుచేసే అధికారం ఉన్నదిగదా? మరి ఎందువల్ల కంట్రోలు చేయలేకపోయింది? అనేదానికి ఒకటి కనబడుతోంది ఈ ప్లానింగ్ పీరియడ్‌లో చూచినప్పటికీ కూడ, గత 15 సంవత్సరాలలో షెడ్యూల్డు బ్యాంకు డిపాజిట్సు 546 కోట్లనుంచి 22,800 కోట్లవరకు పెరిగాయి. అయితే బ్యాంకింగ్ హేబిట్స్ కూడ దృష్టిలో పెట్టుకోవాలి ఇప్పుడు కొంత మంది Economists, ఈ అంకెలు యనలైజ్ చేసిన తరువాత వచ్చిన కంక్లూషన్- ఈ బాంకిలో హేబిట్సులో ఒక విషయం వ్యక్తంఅవుతోంది. కొద్ది కొద్ది సంపాదనఉన్నప్పుడు బ్యాంక్సులో వేస్తున్నారు కాని, సంపాదనపెరిగి ఆస్తులు బాగాపెరిగిన తరువాత బ్యాంక్సులో వేయడంలేదు. దానికి ఎక్కడ పెట్టుబడిగా పెట్టితే- ఎక్కువలాభాలు సంపాదిస్తాము అనేది ఆధారం చేసుకొని ఆ రకంగా వేస్తున్నారనేది వ్యక్తం అయినది. గ్రామాల్లో పెద్ద పెద్ద భూస్వాములుకూడ పెట్టుబడి పెట్టి వడ్డీ వ్యాపారంచేసి భూస్వాములుగా తయారుఅయినారు. వారు ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారు అనేది- ఆలోచించాలి కొంతమంది కంట్రాక్టుపనులు తీసుకుంటారు, ఒక లక్షరూపాయల కంట్రాక్టుపని

తీసుకొని, ఏ నాగార్జునసాగర్ ప్రాజెక్టులాంటి చోటనో తీసుకొని ఒక లక్షకు రెండు లక్షలు సంపాదించి జేబులోవేసుకు పోతున్నారు ఎట్లా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో చేస్తున్నారుగాని, ఆడబ్బు బ్యాంకుల్లోకి తీసుకురావడంలేదు అంతేకాదు ప్రైవేటు కంపెనీలు చూస్తే-ఈ రోజు ఇన్ని జాయింట్ స్టాక్ కంపెనీస్ ఉన్నప్పటికీ 769 కోట్లు 1950-51లో ఉంటే 1964లో 2200 కోట్ల పై చిలుకు పెరిగి అన్ని షెడ్యూల్డు బ్యాంకుల్లో కూడ డిపాజిట్లు ఉన్నవో అంతకంటె ఎక్కువ మొత్తాన్ని సంపాదించారు. బాగా డబ్బు ఉన్నవారు, కోటీశ్వరులు, జాయింట్ స్టాక్ కంపెనీస్‌లో పెట్టి చేయడం, స్పెక్యులేటివ్‌గా చేయడం చేస్తున్నారేగాని, ఆ డబ్బుతెచ్చి బ్యాంకుల్లో డిపాజిట్ చేయడంలేదు. దానిమీద కంట్రోలుకూడ లేకుండపోతుంది, స్పెక్యులేషన్ మీద ఏమాత్రం కంట్రోలు లేకుండాపోతోంది. ఈరోజు దేశంలోఉన్న రిసోర్సెస్ షెడ్యూలు బ్యాంకులు మోబిలైజ్‌చేయలేక పోయినాయి. అందువల్ల ఆడబ్బు స్పెక్యులేషన్‌లోను [illegible] సంపాదించడానికి, డైవర్ట్ అవుతోందనే విషయం చూస్తున్నాము, మన ప్లానింగ్ జయప్రదం కావడానికి దానిలో పారిశ్రామికాభివృద్ధి జరగాలని నిర్ణయిస్తే షెడ్యూల్డు బ్యాంకులుదానికి తోడ్పడటంలేదని అనేక రిపోర్టుల వల్ల బోధపడుతోంది ఒక్క టెక్స్టైల్సు ఇంజనీరింగ్ వాటిల్లోచూస్తే—25% of the credit that was given to the industries is being taken and utilised by these industries. కొత్త పరిశ్రమల అభివృద్ధికి పోతున్నది కాదు. ఇప్పుడు ఈ రిజర్వు బ్యాంకు పాత్రచూస్తే ఏమాత్ర పూర్తిగా తన బాధ్యత సక్రమంగా నిర్వర్తించినట్లు కనబడుటలేదు 1960లో new branches open చేయడం గురించి ఒక రెగ్యులేషన్ రిజర్వు బ్యాంకు తెచ్చింది. దాని ప్రకారం టౌన్సులో ఒక బ్యాంకు పెట్టాలంటే రూరల్ ఏరియాస్‌లో రెండు బ్యాంకులు పెట్టాలని ఉన్నది. షెడ్యూల్డు బ్యాంకులకు డైరక్షన్ ఇచ్చింది. కాని ఎవరూ అది అమలుజరపలేదు. State Bank of India తప్ప షెడ్యూల్డు బ్యాంకులు అమలుజరపలేదు. రిజర్వు బ్యాంకు వారిమీద చర్య తీసుకోలేదు. తరువాత 25 % of the value of each import-Bill should be deposited in the Reserve Bank అని ఉంటే అది అమలుజరపలేదు. చాలా మందికి కన్సెషన్ ఇచ్చారు అంత మందికి కన్సెషన్ ఇవ్వబడిన తరువాత అది అమలుజరుగదని దాన్ని withdraw చేశారు. Clean advances విషయంలో ఎంతో కంట్రోలు పెట్టుతున్నా exemptions సంఖ్య ఎక్కువైనది. గవర్నమెంటులో individuals పలుకుబడిని తమ స్వార్థానికి ఉపయోగించుకొంటున్నారు. ఆ విధంగా Reserve Bank లో Clean advances విషయంలోకూడ ఎక్కువమంది exemptions పొందడంవల్ల విఫలంఅయినది అందువల్ల అదిచివరకు withdraw చేసినట్లు తెలుస్తుంది. ఈ మధ్య 400 కోట్ల రూపాయిలు స్లేక్ సీజన్‌లో రిజర్వుబ్యాంక్ మొబలైజ్ చేయమని అడిగితే, అదికూడ అమలుజరగలేదు. చిట్టచివరకు అది ఫెయిల్ అయినట్లు రిపోర్టు చేయటం జరిగింది. క్లీన్ ఎడ్వాన్సెస్ విషయంలో—ఆహారపదార్థాలు కొనటానికి బ్యాంక్ డబ్బు ఇవ్వటానికి వీల్లేనపుడు యీ క్లీన్ ఎడ్వాన్సెస్ పేరిట 300 కోట్ల రూపాయిలు పై చిలుకు తీసుకొన్నట్లు ఒక రిపోర్టు ప్రకారం తెలుస్తున్నది. రిజర్వు

బ్యాంక్ తన కర్తవ్యాన్ని పూర్తిగా నెరవేర్పలేదన్న విషయం స్పష్టంగా బోధపడు తున్నది. కేవలం ప్రయివేట్ కేపిటల్‌ను, ప్రయివేట్ సెక్టార్‌ను ప్రోత్సహించేవారు ఎక్కువమంది రిజర్వుబ్యాంక్ డైరక్టర్సుగా ఉన్నారు అందువల్ల ఇవేవీ అమలు జరగటంలేదు. ఎంతసేపటికీ— వారి పెట్టుబడులు, వారి వ్యాపారము అభివృద్ధి చేసుకొనటానికే వారి పదవులను ఉపయోగించుకొంటున్నారు. ఈ బ్యాంకులు ఏదో తేలిగ్గా లాభాలు సంపాదించుకోవటానికి ఉపయోగపడ్డాయిగాని, దేశంలో ఉన్నటువంటి పెట్టుబడిని కేపిటల్‌ను మొబలైజ్‌చేసి కేపిటల్ ఫారమ్‌చేసి దానిని అభివృద్ధి చేయటానికి ఇపుడున్న బ్యాంక్స్ ఏవీ ఉపయోగపడలేదు. ఇపుడు రిజర్వుబ్యాంకులో ఉన్న మెకానిజం ఇందుకు ఉపయోగపడటానికి ఎక్కడా ఆస్కారం అగుపడటంలేదు. ఈ రిజర్వుబ్యాంక్‌లో ఉన్న మెకానిజమ్‌తో ఇపుడు ఉన్న నేషనల్ ఆబ్‌జక్ట్స్, ప్లానులో మనం నెరవేర్చుకోవాలనుకొన్న లక్ష్యాలు ఆచరణలో పెట్టటానికి అవకాశంలేకుండా పోయిందన్నది ఖచ్చితంగా మనం చూస్తున్నాము. రిజర్వుబ్యాంక్ ఇపుడు గ్రామాలలో పెట్టుబడులు ఎంత ఉన్నవి, వీటిని ఎట్లా మొబలైజ్ చేయాలి అన్నది ఆలోచించిందా అంటే లేదు ? అందుకు రిజర్వుబ్యాంకు తగిన స్కీములు వేసుకొన్నట్లు కనపడటం లేదు రిజర్వుబ్యాంకు తన కర్తవ్యము నిర్వర్తించటంలో పూర్తిగా విఫలం అయినది. ఇపుడు నెషనలైజ్ చేసినటువంటి సెక్టార్స్ విఫలం అయినప్పటికీ అపోజిషన్‌లో ఉన్న మేము ఏవిధంగా అయితే ఏమీచేయలేకుండా ఉన్నామో, అదేవిధంగా రిజర్వుబ్యాంక్ కూడ—మిగతా బ్యాంక్స్ అన్నీ తన కంట్రోలుక్రింద ఉన్నప్పటికీ—విఫలమయినదని, తన కర్తవ్యము నెరవేర్చటంలేదని మనకు స్పష్టంగా తెలుస్తున్నది. ఈ బ్యాంకులను నేషనలైజ్‌చేస్తే, వాటికి ఇదేగతి పడుతుందని అనుకోటానికి అవకాశం లేదు. అసలు ఇవన్నీ నేషనలైజ్‌చేస్తేగాని, ఒక పద్ధతికి, ఒక గాడికిరాదని స్పష్టం అవుతుంది. షెడ్యూల్‌బ్యాంక్స్‌లో ఫారెన్‌బ్యాంక్స్ కొన్ని ఉన్నవి వాటిపెరుగుదలకూడ ఎక్కువగా కనబడుతున్నది. 51–52 సంవత్సరములో యీఫారెన్ బ్యాంక్స్‌లో ఉన్నటువంటి ఎగ్రిగేట్ డిపాజిట్స్ 162 కోట్లు. 55–56కు 184 కోట్ల రూపాయలకు పెరిగింది. 59–60 కు 229 కోట్ల రూపాయిలకు పెరిగింది. 64–65 లో 308 కోట్ల రూపాయిలకు యీ ఫారెన్‌బ్యాంక్స్‌లోఉన్న డిపాజిట్స్ పెరిగాయి. వీటిలోఉన్న ఎసెట్స్ చూసినట్లయితే, అదే ప్రపోర్షన్‌లో పెరుగుతూవచ్చాయి. 1962లో 413 కోట్లు ఉన్నది, 63లో 457 కోట్లు, 64 వచ్చేటప్పటికి 464 కోట్ల రూపాయిల వరకు యీ ఎసెట్స్ పెరిగాయి. కాబట్టి ఆ ఫారెన్‌బ్యాంక్స్ నేషనలైజ్‌చేస్తే, వాటిలోవున్న ఎసెట్స్ 464 కోట్ల రూపాయిలు విలువదలిగినవి మనకు వస్తాయన్నది ఖచ్చితంగా బోధపడుతున్నది. ఫారెన్‌బ్యాంక్స్ ఊరికే వడ్డీ వ్యాపారం చేయటమే గాదు, విదేశవ్యాపారం విషయంలో ఇవి జోక్యం కలిగించుకొంటున్నవి. వారు మన దేశంనుండి ఎంతెంత డబ్బు కొల్లగొట్టుకుపోతున్నారో చూడవలసి ఉన్నది అది చూస్తే, వెంటనే ఫారాన్‌బ్యాంక్స్ అయినా జాతీయం చేయవలసిన అవసరాన్ని మనం గుర్తిస్తాము 58–59లో సంవత్సరంలో 36 2 కోట్లు ఇతర దేశాలకు లాభాలుగా తీసుకుపోవటం జరిగింది. 60–61లో ఆ మొత్తం 61 కోట్లకు పెరిగింది. ఫారెన్ బ్యాంక్స్‌లో. వచ్చే లాభాలద్వారా 98 కోట్ల రూ. 63–64 లో తీసుకువెళ్లారు. విదే[illegible]

బ్యాంకులు మనదేశంనుండి ఏవిధంగా విపరీతంగా లాభాలు కొల్లగొట్టుకొనిపోతున్నాయో దీనినిబట్టి స్పష్టంగా బోధపడుతుంది. ఇపుడు ఉన్నటువంటి ప్రయివేట్ కంపనీలు ఏరకంగా ఎక్కువ రిసోర్సెస్ మొబలైజ్ చేస్తాయని చూసుకోటానికి యీ మధ్య రిజర్వుబ్యాంక్ సర్వే అనేది ఒకటివచ్చింది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్—వాటన్నింటినిచూసి ఒక బ్రోషర్‌లాంటిది తయారుచేసి ఒక ఆర్టికల్ వ్రాసింది అందులో 1926 కంపనీలు సబ్‌స్టాన్షియల్ ఇంక్రీజ్ ఇన్ ది ఎమౌంట్ ఆఫ్ డిపాజిట్స్ ఎట్రాక్టెడ్ బై దెమ్ ఇచ్చింది. ఈ 1926 కంపినీలలో 62వ సంవత్సరంలో 135 కోట్ల రూపాయిలు ఉంటే, 63 కు 153 కోట్ల రూపాయిలు అయినది. 64 లో 169 కోట్లు అయినది. దీనినిబట్టి ప్రయివేట్ కంపెనీలు డిపాజిట్స్ విపరీతంగా ఎట్రాక్ట్ చేయగలుగుతున్నట్లు చూస్తున్నాము. ప్రయివేట్ కంపినీలు యీ విధంగా ఇంతంత మొత్తాలు ఇంత ఎక్కువగా ప్రతి సంవత్సరం ఎట్రాక్ట్ చేస్తున్నప్పుడు—పబ్లిక్‌సెక్టార్‌లో ఉన్నటువంటి బ్యాంక్స్—స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా దాని ఆధీనంలో ఉన్న బ్యాంక్స్ అంత చేయలేక పోతున్నాయంటే—అది [illegible] అవసరం ఉన్నది. ఇప్పుడు ఉన్నటువంటి 2008 కోట్ల రూపాయిలలో పరిశ్రమలకు ఎంత ఇస్తున్నారు? ఎగ్రికల్చర్‌కు ఎంత ఇస్తున్నారు? వ్యాపారానికి ఎంత ఇస్తున్నారన్నదిచూస్తే చాలా తీవ్రమైన విషయాలు మన దృష్టికి వస్తాయి. 1951లో ఇండస్ట్రీస్‌కు ఇచ్చిన మొత్తం 196 కోట్ల రూపాయిలు, పర్సంటేజి 33.5. 1956 కు 278 కోట్ల రూపాయిలు పర్సంటేజి 36.1. 1961 లో 687 కోట్ల రూపాయిలు పర్సంటేజ్ 52.7. 64 లో 1104 కోట్ల రూపాయిలు పర్సంటేజి 59.2. ప్రతి సంవత్సరం పరిశ్రమలలో ఎక్కువ పర్సంటేజ్ ఇన్‌వెస్ట్ చేయటం జరుగుతున్నది. దీనిలో కాటన్‌టెక్స్టయిల్స్‌కు, ఇంజనీరింగ్‌కు ఎంత పర్సంటేజ్ ఖర్చుపెట్టారో చూడండి. 64 లో టెక్స్టయిల్స్‌కు 225 కోట్ల [illegible] క్రెడిట్ ఇవ్వటం జరిగింది. పర్సంటేజ్ 12.1. ఇంజనీరింగ్‌కు ఇచ్చింది 239 కోట్ల రూపాయిలు 12.9 పర్సెంట్. ఈ విధంగా ఇండస్ట్రీకి ఇచ్చిన మొత్తంలో 25 పర్సెంట్ యీ ఇంజనీరింగ్ మరియు టెక్స్టయిల్స్‌కు ఇవ్వటం జరిగింది. ఎవరికైతే ఎక్కువ పలుకుబడి ఉన్నదో, వారే యీ ఇండస్ట్రీస్‌కు తీసుకోగలుగుతున్నారు అన్నది మనకు బోధపడుతున్నది. ప్లానులో ఏ ఏ ఇండస్ట్రీస్‌కు ప్రయారిటీ ఇచ్చి అభివృద్ధిచేయాలని అన్నారో, దాని ప్రకారం వాటికి అప్పులు, క్రెడిట్, ఎడ్వాన్సెస్ ఇచ్చేటటువంటి దాంట్లోకూడ ఏమీ ఆచరణలో జరగటంలేదనే విషయం దీనిప్రకారం మనకు బోధపడుతున్నది.

*Mr. Chairman* :—The hon. Member may continue on the next non-official day.

## BUSINESS OF THE HOUSE

*Mr. Chairman* :—I am to announce to the House that amendments to the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill 1965 will be received upto 9 a. m. tomorrow, Saturday, the 27th November 1965.

The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 27th November 1965.